RNI.No. APTEL/2014/57702

Estd.: 2000

www.voodayam.com /voodayam /Voodayam




# వుదయం

Simultaneously published from Guntur, Hyderabad, Adilabad, Khammam, Karimnagar & Warangal




సంపుటి : 11 ‖ సంచిక : 66 ‖ గుంటూరు ‖ సోమవారం, మే 07, 2024 ‖ VOODAYAM Telugu Daily ‖ వెల : రూ. 1.00 ‖ పేజీలు : 12

# కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రిజర్వేషన్లు పెంచుతాం

- ♦ కులగణన..ఆర్థిక సర్వే జరిపిస్తాం
- ♦ ఈ ఎన్నికలు రాజ్యాంగ రక్షకులకు..వ్యతిరేకులకు మధ్య సమరం
- ♦ మహిళలను ఆర్థికంగా బలోపేతం చేస్తాం
- ♦ అదిలాబాద్ పార్లమెంటు ఎన్నికల ప్రచార సభలో రాహుల్‌గాంధీ



హైదరాబాద్,మే 05(వుదయం ప్రతినిధి): కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో అధికారంలో వస్తే 50శాతం రిజర్వేషన్ల పరిమితి ఎత్తివేసి, రిజర్వేషన్లు పెంచుతామని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ హామీ ఇచ్చారు. ఆదివారం అదిలాబాద్ పార్లమెంటు అభ్యర్థి ఆత్రం సుగుణ ఎన్నికల ప్రచార సభలో రాహుల్‌గాంధీ ప్రసంగించారు. బీజేపీ మరోసారి అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని మార్చాలని చూస్తుందని, ఈ పార్లమెంటు ఎన్నికలో రాజ్యాంగం రక్షకులుగా ఉన్న కాంగ్రెస్ ఇండియా కూటమికి, రాజ్యాంగం వ్యతిరేకులుగా ఉన్న బీజేపీ ఎన్డీఏ కూటమికి మధ్య సాగుతున్న సమరమన్నారు. ఇండియా కూటమి దేశంలో ప్రజాస్వామ్యాన్ని కాపాడే సమూహమని పేర్కొన్నారు.ప్రధాని నరేంద్ర మోదీ రిజర్వేషన్లకు వ్యతిరేకమని, ఆయన ఏనాడు కూడా రిజర్వేషన్ల పరిమితిని తొలగిస్తామని చెప్పలేదని ప్రజలు గమనించాలన్నారు. రిజర్వేషన్లను తొలగించడానికే మోదీ ప్రభుత్వం దేశంలోని ప్రభుత్వ రంగ సంస్థలన్నింటిని ఒక్కొక్కటిగా ప్రైవేటీకరణ చేస్తుందన్నారు. ప్రైవేటీకరణ అంటేనే రిజర్వేషన్లు తొలగించడమేనని రాహుల్ స్పష్టం చేశారు. పేదల హక్కులను తొలగించి ధనికులకు మేలు చేయడమే బీజేపీ లక్ష్యమన్నారు. కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే మహిళలకు ఆర్థికంగా సహాయం చేస్తామన్నారు. ఉపాధి హామీ పథకం కింద రోజుకు 400ఇస్తామన్నారు. ప్రతి గ్రాడ్యుయేట్‌కు ఉద్యోగ కల్పిస్తామన్నారు.కులగణన..ఆర్థిక సర్వే జరిపిస్తాంభారత్ జోడో యాత్ర సందర్భంగా తాను దేశ వ్యాప్తంగా 4వేల కిలోమీటర్ల పాదయాత్ర చేశానని, కోట్లాది మంది ప్రజలు నా వెంట నడిచారని రాహుల్‌గాంధీ గుర్తు చేశారు. వారి ఆకాంక్షలకు అనుగుణంగా కులగణన, ఆర్థిక సర్వే జరిపిస్తామన్నారు. ఏ వర్గం వద్ద ఎంత సంపద ఉందో తెలుసుకుంటామన్నారు. తెలంగాణలో ఉన్న ప్రజాప్రభుత్వం మాదిరిగానే కేంద్రంలోనూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడబోతుందన్నారు.

తెలంగాణలో విద్వేష బీజేపీని, బీఆరెస్‌ను ఓడించి ప్రజాపాలన స్థాపించినట్లుగానే కేంద్రంలో విద్వేష బీజేపీని ఓడించి ప్రేమ దుకాణాలను తెరుస్తామన్నారు. కాంగ్రెస్ తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తుందని, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని కల్పిస్తున్నామన్నారు. భూమిపై మొదటి హక్కులు కలిగివుండే వ్యక్తులు ఆదివాసీలని, వారికి తాము అన్ని హక్కులు కల్పిస్తామన్నారు. అదిలాబాద్‌లో ఆత్రం సుగుణను భారీ మెజార్టీతో గెలిపించి పార్లమెంటుకు పంపించాలని కోరారు.



# పద్మశ్రీ మొగిలయ్యకు కేటీఆర్ భరోసా

హైదరాబాద్ : జానపద కళాకారుడు, పద్మశ్రీ కిన్నెర మొగిలయ్యకు తాను అండగా ఉంటానని బీఆరెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హామీ ఇచ్చారు. తాజాగా మొగిలయ్య ఆర్థిక ఇబ్బందుల నేపథ్యంలో కూలి పనులు చేస్తున్న వీడియో వైరల్ కావడంతో ఆ విషయంపై ట్విటర్ వేదికగా కేటీఆర్ స్పందించి తాను మొగిలయ్యకు అండగా ఉంటానని తెలిపారు. ఆదివారం కేటీఆర్ స్వయంగా మొగిలయ్యను కలిసి ఆయన సమ్యలు తెలుసుకుని, తాను అవసరమైన సహాయం చేస్తానని భరోసా నిచ్చారు.ఈ సందర్భంగా మొగిలయ్య మాట్లాడుతూ తనకు స్థలం ఇప్పించాలని, తాను కోట్లు, లక్షలు కూడా చూడలేదని, మొదటి నుంచి ఎన్నో కష్టాలు పడుతు బతుకువెళ్లదీస్తున్నాని తెలిపారు. కేసీఆర్ పుణ్యమా అని నాకు గుర్తింపు వచ్చిందని, స్థలం ఒక్కటి ఇప్పిస్తే ఇక ఏమీ అడగనన్నారు. స్పందించిన కేటీఆర్ తప్పకుండా స్థలం ఇప్పిస్తానని హామీ ఇచ్చారు. మొగిలయ్య గొప్ప కళాకారుడని, ఆయన తెలంగాణ రాష్ట్రానికే గర్వకారణమని కొనియాడారు.

కేటీఆర్ వెంట ఎమ్మెల్యేలు మల్లారెడ్డి, వివేకానంద్, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, మల్కాజ్‌గిరి బీఆరెస్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి ఉన్నారు.

# 12 గంటల పాటు కాల్పులు

ఇజ్రాయెల్ హమాస్ మధ్య కాల్పుల విరమణ చర్చల్లో పురోగతి కనిపించినట్టు వార్తలు వచ్చిన వేళ కీలక పరిణామం చోటు చేసుకుంది. టెల్ అవీవ్ బలగాలు జరిపిన కాల్పుల్లో హమాస్ వెస్ట్ బ్యాంక్ కమాండర్ హతమయ్యాడు. మొత్తం నలుగురు మృతి చెందగా, వారిలో తమ వెస్ట్‌బ్యాంక్ కమాండర్ ఆలా శ్రేతేహ్ (45) ఉన్నట్టు హమాస్ ధ్రువీకరించింది. అతడు 20022016 మధ్య కాలంలో ఇజ్రాయెల్ లో జైలు శిక్ష అనుభవించాడు. వెస్ట్ బ్యాంక్ లోని తుల్కరేమ్ ప్రాంతంలో తమ దళాలు , ఉగ్రవాదుల మధ్య 12 గంటల పాటు ఎదురు కాల్పులు జరిగాయని, ఈ క్రమం లోనే నలుగురు మరణించారని ఐడీఎఫ్ వెల్లడించింది.

# పంజాబ్ పై చెన్నై ఘన విజయం

హైదరాబాద్,మే 05(వుదయం ప్రతినిధి): 2024లో భాగంగా ధర్మశాల వేదికగా జరిగిన మ్యాచ్‌లో పంజాబ్ కింగ్స్ పై చెన్నై ఘన విజయం సాధించింది. లో స్కోరు ఛేజింగ్ లో పంజాబ్ బోల్తా పడింది. 168 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన పంజాబ్ 20 ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి 139 పరుగులు మాత్రమే చేసింది. పంజాబ్ బ్యాట్స్ మెన్లు దారుణంగా విఫలమయ్యారు. దీంతో పంజాబ్ 28 పరుగుల తేడాతో ఓడిపోయింది.

చెన్నై బౌలర్లలో జడేజా మూడు వికెట్లు పడగొట్టాడు.తుషార్ దేశ్ పాండే, సిమర్జీత్ సింగ్ లు చెరో రెండు వికెట్లు తీయగా.. సాంట్నర్, శార్దుల్ ఠాకూర్ లు ఒక్కో వికెట్ తీశాడు.అంతకుముందు టాస్ ఓడి బ్యాటింగ్?కు దిగిన చెన్నై 20 ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి 167 పరుగులు మాత్రమే చేసింది. రుతురాజ్ గైక్వాడ్(32), డారిల్ మిచెల్(30), రవీంద్ర జడేజా(43)లు మాత్రమే రాణించారు. పంజాబ్ బౌలర్లలో రాహుల్ చాహర్, హర్షల్ పటేల్ లు చెరో రెండు వికెట్లు తీశారు. అర్షదీప్ సింగ్ రెండు వికెట్లు, శామ్ కరన్ ఒక వికెట్ తీశారు.


**Format C-1**

(For candidate to publish in Newspapers, TV)

Declaration about criminal cases

(As per the judgment dated 25 September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs.Union of India & Anr.)

Name and address of candidate: NARASIMHA REDDY DYAPA, S/o. Venkat Reddy Dyapa, resident Of H.No.17-1-382/33, Government Press Colony, Champapet, Hyderabad-500079, T.S.

Name of political party: TELANGANA REPUBLICAN PARTY

Name of Election: THE HOUSE OF THE PEOPLE (HOP)-2024 - LOK SABHA

Name of Constituency: 10-CHEVELLA PRLIAMENTARY (LOK SABHA)

I NARASIMHA REDDY DYAPA, a candidate for the above mentioned election; declare for public information the following details about my criminal antecedents:

| Sl. No | (A) Pending criminal cases | | |
|---|---|---|---|
| | Name of Court | Case No. and status of case | Section(s) of Acts concerned and brief description of offence(s) |
| 1 | JCJ-CUM-V Add. Jr. Civil Judge &MM Courts, R.R. Dist. | CC NO: 528/2020. Examination | 420, r/w.34, of IPC. In property agreement of sale being witness |
| | (B) Details about cases of conviction for criminal offence | | |
| | Name of Court &dates(s) of order(s) | description of offence(s) &punishment imposed | Maximum Punishment Imposed |
| | NIL | NIL | NIL |

**Format C-1**

(For candidate to publish in Newspapers, TV)

Declaration about criminal cases

(As per the judgment dated 25 September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name and address of candidate: Yadishwar Nakka, S/o. Sailu Nakka, resident Of H.No.2-134, Thanedarpallly Village, Marriguda Mandal, Nalgonda District, Telangana State-508245.

Name of political party: TELANGANA REPUBLICAN PARTY

Name of Election: TELANGANA STATE LEGISLATIVE ASSEMBLY

Name of Constituency: 71-SECUNDERABAD CANTONMENT (SC)

I YADISHWAR NAKKA, a candidate for the above mentioned election; declare for public information the following details about my criminal antecedents:

| Sl. No | (A) Pending criminal cases | | |
|---|---|---|---|
| | Name of Court | Case No. and status of case | Section(s) of Acts concerned and brief description of offence(s) |
| | II-Addl. Junior Civil Judge, Devarakonda. Nalgonda Dist. T.S. | CC NO.1388/2021 Examination | 34, 427, 447, 506 IPC. Criminal trespass and causing the damage of private property |
| | II-Addl.Junior Civil Judge, Devarakonda. Nalgonda Dist. T.S. | CC.NO.321/2022 Summons | 34, 469, 504 IPC. For the purpose of harming reputation |
| 3 | II-Addl.Junior Civil Judge, Devarakonda, Nalgonda Dist. T.S. | CC.NO.151/2024 Summons | 324,504,506, r/w 34 IPC. Voluntarily causing hurt by dangerous weapons or means |
| Sl. No | (B) Details about cases of conviction for criminal offences | | |
| | Name of Court &dates(s) of order(s) | description of offence(s) &punishment imposed | Maximum Punishment Imposed |
| | NIL | NIL | NIL |

(For candidate to publish in Newspapers, TV)

Declaration about criminal cases

(As per the judgment dated 25 September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name and address of candidate: Yadishwar Nakka, S/o. Sailu Nakka, resident Of H.No.2-134, Thanedarpallly Village, Marriguda Mandal, Nalgonda District, Telangana State-508245.

Name of political party: TELANGANA REPUBLICAN PARTY

Name of Election: THE HOUSE OF THE PEOPLE (HOP)-2024 - LOK SABHA

Name of Constituency: 7-MALKAJGIRI PARLIAMENTARY (LOK SABHA)

I YADISHWAR NAKKA, a candidate for the above mentioned election; declare for public information the following details about my criminal antecedents:

| Sl. No | (A) Pending criminal cases | | |
|---|---|---|---|
| | Name of Court | Case No. and status of case | Section(s) of Acts concerned and brief description of offence(s) |
| | II-Addl. Junior Civil Judge, Devarakonda. Nalgonda Dist. T.S. | CC NO.1388/2021 Examination | 34, 427, 447, 506 IPC. Criminal trespass and causing the damage of private property |
| | II-Addl.Junior Civil Judge, Devarakonda. Nalgonda Dist. T.S. | CC.NO.321/2022 Summons | 34, 469, 504 IPC. For the purpose of harming reputation |
| 3 | II-Addl.Junior Civil Judge, Devarakonda, Nalgonda Dist. T.S. | CC.NO.151/2024 Summons | 324,504,506, r/w 34 IPC. Voluntarily causing hurt by dangerous weapons or means |
| Sl. No | (B) Details about cases of conviction for criminal offences | | |
| | Name of Court &dates(s) of order(s) | description of offence(s) &punishment imposed | Maximum Punishment Imposed |
| | NIL | NIL | NIL |

**Format C-2**

(For political party to publish in website, Newspapers, TV)

Declaration about criminal antecedents of candidates set up by the party

(As per the judgment dated 25 September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name of political party: TELANGANA REPUBLICAN PARTY

Name of Election: THE HOUSE OF THE PEOPLE (HOP)-2024 - LOK SABHA.

Name of State/UT: TELANGANA

| 1 | 2 | 3 | 4 | | 5 | | |
|---|---|---|---|---|---|---|---|
| Sl. No | Name of constituency | Name of candidate | (A) Pending criminal cases | | (B) Details about cases of conviction for criminal offences | | |
| | | | Name of Court Case No. and status of case | Section(s) of Acts concerned and brief description of offence(s) | Name of Court &dates(s) of order(s) | description of offence(s) &punishment imposed | Maximum Punishment imposed |
| 1 | 10-CHEVELLA PRLIAMENTARY (LOK SABHA) | NARASIMHA REDDY DYAPA | JCJ-CUM-V Add. Jr. Civil Judge &MM Courts, R.R. Dist. CC NO: 528/2020. Examination | 420, r/w.34, of IPC. In property agreement of sale being witness | NIL | NIL | NIL |

**Format C-2**

(For political party to publish in website, Newspapers, TV)

Declaration about criminal antecedents of candidates set up by the party

(As per the judgment dated 25 September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name of political party: TELANGANA REPUBLICAN PARTY

Name of Election: TELANGANA STATE LEGISLATIVE ASSEMBLY

Name of State/UT: TELANGANA

| 1 | 2 | 3 | 4 | | 5 | | |
|---|---|---|---|---|---|---|---|
| Sl. No | Name of constituency | Name of candidate | (A) Pending criminal cases | | (B) Details about cases of conviction for criminal offences | | |
| | 71-SECUNDERABAD CANTONMENT (SC | Yadishwar Nakka | Name of Court Case No. and status of case | Section(s) of Acts concerned and brief description of offence(s) | Name of Court &dates(s) of order(s) | description of offence(s) &punishment imposed | Maximum Punishment imposed |
| 1 | | | II-Addl. Junior Civil Judge, Devarakonda. Nalgonda Dist. T.S. CC.NO.1388/2021 Examination | 34,427,447,506 IPC. Criminal trespass and causing the damage of private property | NIL | NIL | NIL |
| 2 | | | II-Addl. Junior Civil Judge, Devarakonda, Nalgonda, T.S. CC.NO.321/2022 Summons | 34,469,504 IPC. For the purpose of harming reputation | NIL | NIL | NIL |
| 3 | | | II- Addl. Junior Civil Judge, Devarakonda, Nalgonda, T.S. CC.NO.151/2024 Summons | 324,504,506, r/w 34 IPC. Voluntarily causing hurt by dangerous weapons or means | NIL | NIL | NIL |

**Format C-2**

(For political party to publish in website, Newspapers, TV)

Declaration about criminal antecedents of candidates set up by the party

(As per the judgment dated 25 September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name of political party: TELANGANA REPUBLICAN PARTY

Name of Election: THE HOUSE OF THE PEOPLE (HOP)-2024 - LOK SABHA

Name of State/UT: TELANGANA

| 1 | 2 | 3 | 4 | | 5 | | |
|---|---|---|---|---|---|---|---|
| Sl. No | Name of constituency | Name of candidate | (A) Pending criminal cases | | (B) Details about cases of conviction for criminal offences | | |
| | 7-MALKAJGIRI PARLIAMENTARY (LOK SABHA) | Yadishwar Nakka | Name of Court Case No. and status of case | Section(s) of Acts concerned and brief description of offence(s) | Name of Court &dates(s) of order(s) | description of offence(s) &punishment imposed | Maximum Punishment imposed |
| 1 | | | II-Addl. Junior Civil Judge, Devarakonda. Nalgonda Dist. T.S. CC.NO.1388/2021 Examination | 34,427,447,506 IPC. Criminal trespass and causing the damage of private property | NIL | NIL | NIL |
| 2 | | | II-Addl. Junior Civil Judge, Devarakonda, Nalgonda, T.S. CC.NO.321/2022 Summons | 34,469,504 IPC. For the purpose of harming reputation | NIL | NIL | NIL |
| 3 | | | II- Addl. Junior Civil Judge, Devarakonda, Nalgonda, T.S. CC.NO.151/2024 Summons | 324,504,506, r/w 34 IPC. Voluntarily causing hurt by dangerous weapons or means | NIL | NIL | NIL |

# సంపాదకీయం

## పదిలం.. పెళ్లి పుస్తకం!

వేదమంత్రోచ్చారణల మధ్య, పెద్దల ఆశీర్వాదాలతో జరిగే వివాహ వేడుక వెనుక ఎన్నోధర్మసూక్ష్మాలు ఇమిడి ఉంటాయి. మాంగల్యం తంతునానేనా మమజీవన హేతునా అంటూ వధువు మెడలో వరుడు కట్టే మంగళసూత్రానికీ ఒక పవిత్రత ఉంది. పాణిగ్రహణం, కన్యాదానం, సప్తపది వంటి వివిధ ఘట్టాలకు మన వివాహ వ్యవస్థ ఎన్నో పరమార్థాలు చెబుతుంది. ఏడడుగుల బంధం ఏడేడు జన్మల బంధంగా మారాలన్న ఉద్దేశంతో నిర్వహించే వివాహ క్రతువును ఎంతో పవిత్రమైనదిగా భావిస్తారు. ఆమాటకొస్తే ప్రతి మతంలోనూ వివాహానికి ప్రాముఖ్యత ఉంటుంది. దైవసన్నిధిలో వధూవరులను ఒకటిగా చేసి, వారిద్దరూ కలకాలం సుఖ సంతోషాలతో సంసార జీవనం కొనసాగించాలంటూ పెద్దలందరూ మనసారా ఆకాంక్షించడం కద్దు. అయితే మారుతున్న కాలంతోపాటే వివాహ వ్యవస్థలోనూ అనేక మార్పులు వచ్చాయి.

పెళ్లి వెనకాల ఉన్న పరమార్థం తెరమరుగై, ఆర్భాటానికి చిహ్నంగా, అట్టహాసానికి ప్రతీకగా వివాహం ఒక తంతుగా మారుతోంది. భార్యాభర్తలు కలిసిమెలిసి సంసార జీవనం కొనసాగించాలనీ, ఒకరినొకరు అర్థం చేసుకుంటూ, ఒకరి కష్టాల్లో మరొకరు తోడుగా నిలుస్తూ ఆదర్శవంతమైన దాంపత్య జీవనం గడపాలని హితవు చెప్పేవారు తక్కువైపోయారు. ఫలితంగా నూరేళ్లు కలసి కాపురం చేయవలసిన జంటల మధ్య సఖ్యత కరవై, పట్టుమని పదినెలలైనా గడవకముందే విడాకుల కోసం కోర్టులకు ఎక్కుతున్న దాఖలాలు ఎన్నో కనిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఓ వరకట్నం వేధింపుల కేసులో తాజాగా సుప్రీం కోర్టు చేసిన వ్యాఖ్యలు ఎన్నదగినవి, తూచ తప్పకుండా ఆచరించదగినవి. భర్త వేధింపులు భరించలేకపోతున్నానని, విడాకులు మంజూరు చేయాలని కోరుతూ కోర్టుకు ఎక్కిన పంజాబ్‌కు చెందిన ఓ మహిళకు చిన్నపాటి దాంపత్య సమస్యల కారణంగా అలిగి విడాకులు తీసుకోవడం వల్ల నష్టపోయేది తమ పిల్లలేనన్న వాస్తవాన్ని గుర్తెరిగి మసలుకోవాలని, పరస్పర గౌరవం, సహనం, సర్దుబాట్లతో వివాహ బంధం పునాదులను పటిష్టం చేసుకోవాలని సర్వోన్నత న్యాయస్థానం హితవు చెప్పింది. పనిలోపనిగా, ఓ గృహిణి ఫిర్యాదు చేయగానే గృహ హింస చట్టం కింద యాంత్రికంగా కేసు కట్టడం తగదంటూ పోలీసులకూ చీవాట్లు పెట్టింది. అంతేకాదు, త్వరలో అమలులోకి వచ్చే భారతీయ న్యాయ సంహితలోని 85, 86 సెక్షన్ల దుర్వినియోగాన్ని అరికట్టేందుకు వాటిని సంస్కరించవలసిన ఆవశ్యకతను ప్రభుత్వానికి విడమరచి చెప్పింది. ఈ రెండు సెక్షన్లూ ప్రస్తుతం అమలులో ఉన్న ఐపిసిలోని 498ఎ సెక్షన్‌ను పోలి ఉన్నవేనని స్పష్టం చేసిన సుప్రీం ద్విసభ్య ధర్మాసనం, గృహహింస చట్టాన్ని ఆసరా చేసుకుని తప్పుడు కేసులు పెడుతున్నవారి ఆటలు కట్టించేందుకు వీటిలో మార్పులు చేర్పులూ చేయాలని సూచించింది. నాణేనికి బొమ్మా బొరుసూ ఉన్నట్లే సమాజంలో మంచీ చెడూ రెండూ ఒకదానిపక్కనే ఒకటి ఉంటాయి. మహిళలకు రక్షణ కల్పించే ఉద్దేశంతో తీసుకువచ్చిన గృహహింస చట్టమూ ఇటువంటిదే. ఈ చట్టంలోని లొసుగులను ఆసరా చేసుకుని భర్తలపైనా, అత్తమామలపైనా కేసులు బనాయిస్తున్న మహిళామణులు లేకపోలేదు.

తాజాగా సుప్రీం కోర్టు కొట్టివేసిన కేసు కూడా ఈ బాపతుదే. ఓ మహిళ వచ్చి ఫిర్యాదు చేయగానే, ముందూ వెనకా చూడకుండా భర్తపైనా, వీలైతే ఆమె అత్తామామలపైనా కేసు పెట్టి, కోర్టుకు ఈడుస్తున్న పోలీసులు కేసులోని నిజానిజాలు తెలుసుకునేందుకు ప్రయత్నించడం లేదు. తనపై నమోదైన క్రిమినల్ కేసును కొట్టివేయాలంటూ సదరు మహిళ భర్త కోరితే పంజాబ్ హర్యానా కోర్టు ససేమిరా అనడంతోనే ఆ అమాయకుడు సుప్రీం కోర్టు గడప తొక్కవలసి వచ్చింది. దీనిని బట్టి చూస్తే, కోర్టులు సైతం ఇలాంటి కేసులను నిశితంగా పరిశీలించవలసిన ఆవశ్యకత కనబడుతోంది.

సదరు మహిళ చేసిన ఆరోపణలు సాదాసీదాగా ఉన్నాయని, భర్త క్రూరత్వాన్ని నిరూపించే ఆధారాలను ఒక్కటి కూడా చూపించలేకపోయిందంటూ సుప్రీం కోర్టు చేసిన వ్యాఖ్యలు కింది కోర్టుకు కనువిప్పు కావాలి. అన్నింటికీమించి, సుప్రీం కోర్టు తీర్పు%ా% జులై 1 నుంచి అమలులోకి రాబోతున్న భారతీయ న్యాయ సంహిత, భారతీయ నాగరిక్ సురక్షా సంహిత, భారతీయ సాక్ష్య చట్టాల ప్రామాణికతను ప్రశ్నిస్తోంది. మహిళలపై నేరాలకు అడ్డుకట్ట వేసేందుకు న్యాయ సంహితలో ప్రత్యేక దృష్టి సారించినట్లు కేంద్ర హోం మంత్రి పలు సందర్భాల్లో చెప్పినా, లోటుపాట్లు ఉన్నాయనడానికి తాజా సుప్రీం కోర్టు వ్యాఖ్యలు నిదర్శనం. కొత్త సీసాలో పాత సారా అన్నట్లు ఐపిసి చట్టాల పేర్లు మార్చి, చిన్నాచితకా మార్పులు చేసి హడావిడిగా అమలు చేసి జబ్బలు చరచుకోవడం వల్ల ఆశించిన ప్రయోజనాలు నెరవేరవు. చట్టాల్లోని లొసుగులను పరిహరించి, పటిష్టంగా అమలు పరిచినప్పుడే ప్రజలకు శ్రీరామరక్ష

# ప్రజారోగ్య సమస్యగా ఉబ్బస వ్యాధి



డా: బుర్ర మధుసూదన్ రెడ్డి

ప్రపంచ ఆరోగ్య సంస్థ సౌజన్యంతో 'గ్లోబల్ ఇనిషియేటివ్ ఫర్ అస్తమా' నిర్వహించే 'ప్రపంచ ఉబ్బస దినాన్ని (వరల్డ్ అస్తమా డే)' మే మాసంలోని తొలి మంగళవారం, అనగా 03 మే 2021 రోజున ప్రపంచ దేశాలు (1998 నుంచి) ప్రతి ఏటా క్రమం తప్పకుండా నిర్వహిస్తున్నాయి. ఐరాస గణాంకాల ప్రకారం ప్రపంచవ్యాప్తంగా 339 మిలియన్ల జనులు అస్తమా సమస్యతో బాధ పడుతున్నారని, 2016లో దాదాపు 4.18 లక్షల (రోజుకు 1,150) మరణాలు నమోదైనాయని తేలింది. అస్తమా వ్యాధికి పూర్తి చికిత్స లేని కారణంగా, దానిని నియంత్రించడానికి, అస్తమా అటాక్‌లను తప్పించేందుకు వైద్య చికిత్సలు దోహదపడుతున్నాయి. ప్రపంచ ఉబ్బస దినం–2024 నినాదంగా 'అస్తమా విద్యతో ఎదిరించే శక్తి (అస్తమా ఎడ్యుకేషన్ ఎంపవర్స్)' అనబడే అంశాన్ని తీసుకొని ప్రచారం చేయడం జరుగుతుంది. అస్తమా పట్ల ప్రజల్లో పలు అపోహలు, అనుమానాలు, మూఢ నమ్మకాలు ఉన్నాయి. అస్తమా ఒక చిన్న పిల్లల అంటువ్యాధి అని, వ్యాయామాలు అసలే చేయకూడదని, అధిక మోతాదులో స్టీరాయిడ్స్ వాడితే తగ్గుతుందని నేటికీ ప్రజలు అపోహ పడడం విచారకరం.

**అస్తమా పట్ల కనీస అవగాహన:**

వాస్తవానికి అస్తమా ఏ వయస్సులోనైనా రావచ్చని, అంటువ్యాధి కాదని, వైద్యంతో నియంత్రించ వచ్చని, తక్కువ మోతాదులో స్టీరాయిడ్స్ పీల్చడం ద్వారా నియంత్రణలోకి వస్తుందన్న విషయం అందరం తెలుసుకోవాలి. అస్తమా వ్యాధి పట్ల ప్రజల్లో కనీస అవగాహన కల్పించుటకు, రోగులు తీసుకోవలసిన జాగ్రత్తలు వివరించడానికి, వ్యాధి రాకుండా ముందు జాగ్రత్తలు తెలియచేయటానికి ప్రపంచ ఉబ్బస దినం వేదికను వినియోగిస్తారు. అస్తమా వ్యాధి తీవ్రతను పెంచే అలెర్జీ కారకాలుగా గాలి, రసాయన మరియు వాతావరణ కాలుష్యాలు మన ఊపిరితిత్తులను ప్రభావితం చేస్తాయి. ఊపిరితిత్తుల నాళాలు సన్నబడడంతో శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది ఏర్పడడంతో పాటుగా శారీరక మరియు భావోద్వేగ ఒత్తిడి/బాధకు కారణం అవుతాయి. అస్తమా వ్యాధి లక్షణాలుగా ఊపిరాడని స్థితి, దగ్గు, ఛాతి నొప్పి, గురక లాంటి అనారోగ్య లక్షణాలు కనిపిస్తాయి.

**అస్తమా వ్యాధ్ధికి కారణాలు/తీసుకోవలసిన జాగ్రత్తలు:**

జన్యుపరమైన లేదా/మరియు గాలి (ధూళి కణాల) కాలుష్య కారణాలతో అస్తమా జనిస్తుంది. దుమ్ము, ధూళి, పెంపుడు జంతువులు, పుప్పొడి రేణువులు, అచ్చులనబడే (మౌల్డ్స్) సూక్ష్మజీవులు ఉన్న గాలిని పీల్చడం వల్ల అస్తమా పెరుగుతుంది. పొగ త్రాగడం, కలుషిత గాలి పీల్చడం, అతి వ్యాయామం, వైరస్‌లు సోకడం, తీవ్ర భావోద్వేగాలకు గురికావడం వంటి కారణాలతో అస్తమా తీవ్రత పెరుగుతుంది. అస్తమా నియంత్రణ కోసం క్రమం తప్పకుండా వైద్య సలహాలు తీసుకోవడం, అస్తమా ఇన్హేలర్ వెంట ఉంచుకోవడం, వైద్యుల సూచన మేరకు పరిమిత శారీరక వ్యాయామం చేయడం, పొగ త్రాగే దురలవాటును మానేయడం, దుమ్ము/ధూళి/పుప్పొడిరేణువులు కలిగిన గాలికి దూరంగా ఉండడం లాంటి జాగ్రత్తలు తప్పక తీసుకోవాలి.

పూర్తి చికిత్స అందుబాటులో లేని ఉబ్బసం వ్యాధి రాకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవడం, నిర్ధారించబడిన తరువాత తగు జాగ్రత్తలతో కూడిన జీవనశైలిని మార్చుకోవడం, అపోహలకు దూరంగా ఉంటూ అస్తమాను నియంత్రించుకోవడం లాంటి అంశాలలో అవగాహన పెంచుకొని, అస్తమాకు దూరంగా, ఆరోగ్యానికి దగ్గరగా ఉండే ప్రయత్నం చేద్దాం.

# జంతువుల హక్కులను పరిరక్షించాలి

మానవులకు పెంపుడు జంతువులు ఎన్నో ప్రయోజనాలు చేకూరుస్తున్నాయి. కొద్దిపాటి ప్రేమాభిమానాలకు, సంరక్షణకే పెంపుడు జంతువులు ప్రేమను, విశ్వాసాన్నీ కలిగి ఉంటాయి. పెంచే వారినే సర్వస్వంగా భావిస్తాయి. అవి మానసిక ఉల్లాసాన్ని, ఉత్సాహాన్ని కలుగజేస్తు, కుటుంబంలో సభ్యులుగా మారి చేదోడువాదోడుగా నిలుస్తున్నాయి. ఒక రకంగా వ్యాయామాన్ని, ఆరోగ్యాన్నీ ప్రసాదిస్తున్నాయి. భారత రాజ్యాంగపు 21వ అధికరణం వ్యక్తిగత స్వేచ్ఛ, జీవన హక్కులను ధృవపరుస్తున్నది. భారత పౌరులకు జంతువులను పెంచి పోషించే హక్కును ఈ అధికరణం దృవపరుస్తున్నది. జంతువులపట్ల జాలి, పరితాపములను చూపాలని భారత రాజ్యాంగం 51 ఎ అధికరణం పౌరుల ప్రాథమిక బాధ్యతలను నిర్వచిస్తున్నది. కుక్క, పిల్లి, చేపలు, పక్షులు – ఏవైనా మనం పెంచే మూగజీవాలను ప్రేమగా చూసుకోవాలి. వాటికి అధికంగా స్వేచ్ఛ కల్పించాలి. విశాలమయిన తిరుగాడే సౌకర్యాన్ని కలిగించాలి. పెంపకంలో జాగ్రత్తలు తీసుకుని, వాటిని సంతోషంగా ఉంచుతూ మచ్చిక చేసుకోవాలి. పెంపుడు జంతువుల నివాస, తిరుగాడే స్థలాలను, ఉపయోగించే వస్తువులను శుభ్రపరచాలి. వాటిని కూడా పరిశుభ్రంగా ఉంచుకోవాలి. జంతువులకు ముందు జాగ్రత్తగా టీకామందులు వేయించడం, నిర్లక్ష్యం వహించక, క్రమం తప్పకుండా వాటిని పశు వైద్యుడి దగ్గరికి తీసుకెళ్ళడం విధిగా చేయాలి. జంతువుల పట్ల ప్రేమ, ముద్దు మురిపాలు పరిమితులు దాటరాదు. కానీ వాటితో మూతులు, ముక్కులు నాకించుకోవడం, అస్తమానం అంటిపెట్టుకుని ఉండడం మంచిది కాదు. కొన్నిచోట్ల పెంపుడు జంతువుల పట్ల ఎలా మసలు కోవాలనే



అంశంపై ప్రత్యేకంగా అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఇదిలా ఉంటే...మాంసం కోసం, వినోదం కోసం కొందరు అనేక రకాలుగా జంతువులకు కష్ట నష్టాలు కలిగిస్తున్నారు. తమ వృత్తులకు, అవసరాలకు జంతు వులను ఉపయోగించు కుంటూ వాటిని హింసిస్తున్నారు. ఆవు, మేక, గేదె మొదలైన జంతువులు ఎక్కువ పాలు ఇవ్వడం కోసం, అలాగే కొన్నింటిని పోటీల్లో గెలుపు కోసం రసాయనాల ఇంజెక్షన్లు ఇస్తూ వానిని హింసిస్తున్నారు. జంతు సంక్షేమానికి సంబంధించి 1960లో పార్లమెంటులో చట్టం రూపొందింది. ఈ చట్టం ప్రకారం జంతువులను ఉద్దేశ్యపూర్వకంగా గానీ, నిర్లక్ష్యంగా గానీ బంధించినా, ఇబ్బంది కలిగించినా శిక్షార్హులు అవుతారు. 1960 డిసెంబర్ 26 నుంచి ఈ చట్టం అమలులో ఉంది. భారత పార్లమెంటు రూపొందించిన జంతువుల పట్ల క్రూరత్వం నివారణ చట్టం సెక్షన్ 11 (1) నుండి (ఓ), ప్రకారం జంతువులను వేటాడటం, స్వాధీనం లేదా పట్టుకోవడం, ఏ జంతువునైనా అవయవమును తొలగించడం లేదా చంపడంవంటి అనేక ఇతర క్రూర చర్యలకు బాధ్యులైన వారిని చట్టం ద్వారా శిక్షిసారు. జంతు రవాణాలో అనవసర హింసకు పాల్పడే వారికి, జంతువులను కిక్కిరిసినట్టుగా వాహనాల్లో నింపేవారికి, జంతువుల కాళ్ళు కట్టేసి వాహనాలపై తీసుకువెళ్ళే వారికి రూ 100 లేదా మూడు నెలల కారాగార శిక్ష లేదా రెండు శిక్షలూ కలిపి విధించవచ్చు. భారత శిక్షా స్మృతి సెక్షను 428 మరియు 429 కింద జంతువులను భయపెట్టడం గాయ పరచడం చట్టవిరుద్ధం. జంతువులను లేదా జంతు సంరక్షకులను భయ కంపితులను చేయడాన్ని 1860 భారత శిక్షాస్మృతి సెక్షన్ 503 ప్రకారం తెలిసి లేదా స్పృహతో చేస్తున్న నేరంగా పరిగణిస్తారు. ఇటువంటి వారిని ఎటువంటి వారంటు లేకుండా అదుపులోకి తీసుకోవచ్చు. జంతుసంపదను పరిరక్షించడం, వాటిని వృద్ధి చేయడంతోపాటు జంతువుల హక్కులను కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత. మానవ మనుగడకు అనివార్యమైన పలు ప్రాయోజితాలైన జంతు సంపదను పరిరక్షించడం, వృద్ధిచేయడం, మానవీయ కోణంలో చూడడం, తగిన స్వేచ్ఛ కల్పించడం అందరి బాధ్యత. జంతువులపట్ల మరింత మానవీయంగా ప్రవర్తించడం, ఈ స్ఫూర్తిని భావితరాలకు తెలియ జేయడం అవసరం, అనివార్యం.



రామ కిష్టయ్య సంగన భట్ల...

# ఆత్మరక్షణలో పడిన కాంగ్రెస్!

వయస్సు, అనారోగ్యం రీత్యా ప్రత్యక్ష ఎన్నికలకు దూరం గా ఉండాలని నిర్ణయించుకున్న కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ రెండు నెలల క్రితం రాజస్థాన్ నుండి రాజ్యసభకు ఎన్నిక కావడం ద్వారా రాయ్‌బరేలీ నుండి పోటీ చేయబోవడం లేదనే సంకేతం ఇచ్చారు. గత ఎన్నికల్లో ఓటమి తర్వాత అమేథీ వైపు చూడని రాహుల్ గాంధీ అప్పుడు గెలుపొందిన కేరళలోని వాయనాడ్ పైననే దృష్టి కేంద్రీకరిస్తూ ఉండడంతో గాంధీ కుటుంబానికి దశాబ్దాలుగా కంచుకోటలుగా పేరొందిన ఈ రెండు నియోజకవర్గాలను వదిలి వేస్తున్నారా? అనే అభిప్రాయం కలిగింది.

మధ్యలో ప్రియాంక గాంధీ తల్లి నియోజకవర్గం నుండి పోటీ చేస్తారని సంకేతాలు వెలువడినా స్పష్టత లేకుండా పోయింది. చివరి వరకు ఈ విషయం తేల్చకుండా గతంలో మూడు సార్లు గెల్చిన అమేథీ నుండి కాకుండా రాయ్‌బరేలీ నుండి పోటీ చేయాలనీ చివరి క్షణంలో నిర్ణయించుకొని నామినేషన్ వేయడం ఒక విధంగా సొంత పార్టీలోనే గందరగోళ పరిస్థితి ఏర్పడింది. ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నట్లు అమేథీ నుండి పోటీ చేసేందుకు భయపడ్డారా? అనే ప్రశ్న తలెత్తుతుంది. 2014లో ఓటమి చెందినా నియోజకవర్గాన్ని వదలకుండా అంటిపెట్టుకొని ఉండటం ద్వారా కొంత సానుభూతి పొందడంతో కేంద్ర మంత్రి స్మృతి ఇరానీ 2019లో రాహుల్ గాంధీపై గెలుపొందగలిగారు. అదే విధంగా రాహుల్ సైతం ఓటమి అనంతరం నియోజకవర్గాన్ని వదలకుండా ఉంటె ఇప్పుడు పరిస్థితి మరో విధంగా ఉండెడిది. దేశంలోనే అత్యధికంగా 80 లోక్‌సభ సీట్లు గల ఉత్తర ప్రదేశ్‌లో రాజకీయంగా పట్టు ఏర్పర్చుకోకుండా జాతీయ రాజకీయాలను శాసింపలేమని భావించే ప్రధాని నరేంద్ర మోడీ వారణాసి నుండి లోక్‌సభకు ఎన్నికవుతున్నారు. అదే విధంగా జాతీయ స్థాయిలో బిజెపిని ఎదిరించగలిగే సామర్థ్యం గల ఏకైక పార్టీగా పేరొందిన కాంగ్రెస్ ఉత్తర ప్రదేశ్‌ను వదిలి వేయడంతోనే ఇప్పుడు రాజకీయంగా ఉనికి కోల్పోయే పరిస్థితి ఏర్పడింది. అందుకనే కాంగ్రెస్‌కు చెందిన పలువురు సీనియర్ నాయకులు ఉత్తరప్రదేశ్‌లో పోటీ చేయకుండా వదిలివేయవద్దని చెప్పడంతోనే రాహు ల్ చివరకు పోటీకి ఒప్పుకున్నట్లు తెలుస్తున్నది. అయితే, అమేథీలోనే పోటీ చేసి గెలుపొందాలని మల్లికార్జున్ ఖర్గే వంటి సీనియర్ నేతలు సూచించినా రాహుల్ పెడచెవిన పెట్టారు. పలు అంతర్గత సర్వేలలో స్మృతి ఇరానీ స్థానిక ప్రజలలో కొంత వ్యతిరేకత ఎదుర్కొంటున్నారు. రాహుల్ గెలుపొందే అవకాశాలు మెండుగా ఉన్నాయని చెప్పినా పోటీకి వెనుకాడడం ఓ విధంగా కాంగ్రెస్‌ను ఆత్మరక్షణలో పడవేసింది. అందులకే అమేథీలో ఓడిపోయి వయనాడ్ వెళ్లిన రాహుల్ గాంధీ ఇప్పుడు అక్కడ కూడా ఓడిపోతాడనే భయంతోనే రాయ్‌బరేలీ నుంచి పోటీ చేస్తున్నారని ప్రధాని నరేంద్ర మోడీ ఎద్దేవా చేయగలిగారు. వాస్తవానికి రాయ్‌బరేలీలో బిజెపికి బలమైన అభ్యర్థి లేరు. ఉమా భారతి నుండి అనేక మంది పేర్లతో సర్వేలు జరిపించినా ఎవ్వరికీ గెలిచే అవకాశాలు లేవని వెల్లడైంది. వరుణ్ గాంధీ అయితే గెలిచే అవకాశాలు ఉన్నాయని సర్వేలు వెల్లడించడంతో ఆయనను పోటీ చేయించాలని జెపి నడ్డా, అమిత్ షా వంటివారు ఎంతగా ప్రయత్నించినా సాధ్యం కాలేదు.

కాంగ్రెస్ పార్టీలోని పెద్దలతో పాటు సమాజ్‌వాది పార్టీ అధినేత అఖిలేష్ యాదవ్ కూడా గాంధీ కుటుంబం నుండి ఎవ్వరో ఒకరు పోటీచేయాలని పట్టుబట్టడంతో పోటీ చేస్తున్నారు. అయితే ఇప్పుడు రెండు చోట్ల నుండి గెలుపొందితే ఏ సీటుకు రాజీనామా చేస్తారనే ప్రశ్న తలెత్తుతున్నది. ఏదేమైనా తన సీటు విషయంలో రాహుల్ గాంధీ నిర్ణయం తీసుకోవడంలో జాప్యం చేయడం కాంగ్రెస్ పార్టీలో పలు కీలక అంశాలలో ఆయన అస్థిర ధోరణిని వెల్లడి చేస్తున్నది. లోక్‌సభకు మొదటి రెండు విడతల జరిగిన ఎన్నికల తీరు ప్రధాన మంత్రి నరేంద్ర మోడీలో కొంత అందోళన కలిగిస్తున్నట్లు ఆయన ప్రసంగాల ధోరణి వెల్లడి చేస్తున్నది. 50 సీట్లలోపే గెల్చుకొని, తిరిగి ప్రతిపక్ష హోదా కూడా పొందలేదని అంటూ కాంగ్రెస్ పార్టీ పెద్ద పోటీ కాదన్నట్లు మాట్లాడుతున్న ఆయన నిత్యం ఆ పార్టీపై తన హోదా మరచిపోయి అనుచిత విమర్శలు చేస్తుండటం ఆయనలో పెరుగుతున్న అసహనాన్ని వెల్లడి చేస్తున్నది.

ముఖ్యంగా గత ఎన్నికల్లో కాంగ్రెస్ చెప్పుకోదగిన సీట్లు గెల్చుకోలేకపోయిన రాజస్థాన్, హర్యానా, మహారాష్ట్ర, కర్నాటక వంటి రాష్ట్రాల్లో బిజెపి పెద్ద ఎత్తున సీట్లు కోల్పోయే పరిస్థితి కనిపించడం ప్రధానిలో అసహనాన్ని రెట్టింపు చేస్తున్నట్లు అర్థంఅవుతున్నది. అందుకనే కాంగ్రెస్ గెలుపొందితే ముస్లింలకు హిందువుల ఆస్తులను పంచివేస్తోందని, రాహుల్ గాంధీ ప్రధాని కావాలని పాకిస్తాన్‌లో నాయకులు కోరుకొంటున్నారని అంటూ ఓ ప్రధానిగా తన హోదా మరచి విమర్శలు చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీని, ఆ పార్టీ నేతృత్వంలోని కూటమిని ప్రజలు మొదటి రెండు విడతల పోలింగ్‌లో తిరస్కరించారని చెబుతున్న ప్రధాని నిత్యం 'కాంగ్రెస్ గెలిస్తే..' అంటూ ప్రసంగాలు చేయాల్సిన అవసరం ఏమిటి? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఇదే సమయంలో బిజెపి 400 స్థానాలు గెలవాలని ఎందుకు కోరుకొంటున్నదనే ప్రశ్న ఆ పార్టీని ఆత్మరక్షణలో పడవేస్తుంది. పలువురు బిజెపి మంత్రులు, ఎంపిలు తమకు 400 సీట్లు వస్తే రాజ్యాంగాన్ని మార్చివేస్తామని ప్రకటనలు చేస్తే బిజెపి కేంద్ర నాయకులు ఎవ్వరూ ఖండించలేదు. కానీ ఇప్పుడు 400 సీట్లు వస్తే రాజ్యాంగం మార్పు పేరుతో ఎస్‌సి, ఎస్‌టి, ఒబిసి రిజర్వేషన్లను రద్దు చేస్తారని ప్రతిపక్షాలు ప్రచారం ప్రారంభిస్తే బిజెపి ఖంగారు పడుతున్నది. స్వయంగా ఆర్‌ఎస్‌ఎస్ అధినేత డా. మోహన్ భగవత్ రంగంలోకి దిగి తామెప్పుడూ రిజర్వేషన్లకు వ్యతిరేకం కాదని స్పష్టం చేయాల్సి వచ్చింది. పరోక్షంగా రాజ్యాంగం మార్పు అంశం ప్రతిపక్షాలకు బలమైన ఆయుధం సమకూర్చినట్లు అయింది. వాస్తవాలు ఏవైనా ఎన్నికల సమయంలో విధానాల గురించిన చర్చలు జరగడం లేదు. ఎన్నికల ప్రణాళికలు గాలిలో కలిసిపోతున్నాయి. దేశప్రజలు నేడు ఎదుర్కొంటున్న ద్రవ్యోల్బణం, నిరుద్యోగం, రైతాంగ సంక్షోభం, పెరుగుతున్న ఆర్థిక వ్యత్యాసాలు వంటి సమస్యలగురించి కనీసం ప్రస్తావించే సాహసం పదేళ్ళపాటు అధికారం లో ఉన్న ప్రభుత్వం చేయలేకపోతున్నది. పరస్పరం ప్రజలలో ఉద్రిక్తలు రెచ్చగొట్టే ప్రయత్నాల ద్వారా పబ్బం గడుపుకునే ప్రయత్నం చేస్తున్నారు.

మరోవంక, మొదటి రెండు దశలలో ఓటింగ్ శాతం 2019 ఎన్నికల నాటికన్నా దాదాపు 5% తక్కువగా ఉండటం కలవరం కలిగిస్తోంది. ఓటర్లలో, ముఖ్యంగా అధికార పార్టీకి మద్దతుదారులతో నెలకొన్న నిర్లిప్తతే అందుకు కారణంగా పరిశీలకులు భావిస్తున్నారు. అయి తే, కాంగ్రెస్‌కు మద్దతు ఇస్తున్నవారు ఎట్లాగూ గెలిచే అవకాశం లేదని పోలింగ్‌కు రావడం లేదని, బిజెపి మద్దతు దారులు మాత్రం పెద్ద ఎత్తున ఓటింగ్‌లో పాల్గొంటున్నారని అమిత్ షా చెప్పారు. అదే నిజమైతే ప్రధాని, ఇతర నాయకులు కాంగ్రెస్ లక్ష్యంగా దాడులు దిగే అవకాశం వచ్చెడిది కాదు. మూడో దశ పోలింగ్‌కు ముందు బిజెపి అభ్యర్థులకు ప్రధాని మోడీ రాసిన బహిరంగ లేఖలో కాంగ్రెస్ తిరోగమన రాజకీయాలను ఎండగట్టాలని పిలుపిచ్చారు. పరోక్షంగా కాంగ్రెస్‌కు ప్రాణం పోస్తున్నారా? తమ వైఫల్యాలు కాంగ్రెస్‌కు ఎక్కడ ప్రాణం పోస్తాయో అని ఆందోళన చెందుతున్నారా? అనే అనుమానాలు కలుగుతున్నాయి. మరోవంక, 75 ఏళ్లలో ఎన్నడూ కనీవినీ ఎరుగని రీతిలో ఎన్నికల ప్రచారం కోసం రాజకీయ పక్షాలు ఖర్చు చేస్తున్నాయి.

మితిమీరిన ఎన్నికల వ్యయం మన ప్రజాస్వామ్యం ఉనికి సవాల్‌గా మార్చే విధంగా కనిపిస్తున్నది. 2019 ఎన్నికలలో రూ. 60,000 కోట్లు ఖర్చు చేస్తే, ఈ పర్యాయం అందుకు రెట్టింపుకన్నా ఎక్కువుగా రూ. 1.35 లక్షల కోట్లు ఖర్చు చేసే అవకాశం ఉందని సెంటర్ ఫర్ మీడియా స్టడీస్ (సిఎంఎస్) ఛైర్మన్ ఎన్ భాస్కరరావు పేర్కొన్నారు. 35 ఏళ్లుగా ఎన్నికల వ్యయాన్ని మదింపు చేస్తున్న ఆయన ఈమొత్తాన్ని రాజకీయ పార్టీలు, సంస్థలు, అభ్యర్థులు, ప్రభుత్వం, ఎన్నికల కమిషన్‌తో సహా ఎన్నికలకు సంబంధించిన అన్ని ఖర్చులను ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా కలిగి ఉంటుందని తెలిపారు. అయితే, ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో బిజెపి వరుసగా మూడోసారి అధికారంలోకి రావడం కోసం ప్రచారం కోసం చేస్తున్న వ్యయంలో అందరికన్నా చాలా అత్యధికంగా చేయడం కనిపిస్తున్నది.

అసోసియేషన్ ఫర్ డెమొక్రాటిక్ రిఫార్మ్ (ఎడిఆర్) ఇటీవల జరిపిన పరిశీలన భారత దేశంలో రాజకీయ నిధులలో 'గణనీయమైన పారదర్శకత లోపాన్ని' వెల్లడిస్తుంది. 2004–05 నుండి 2022–23 వరకు, దేశంలోని ఆరు ప్రధాన రాజకీయ పార్టీలకు సుమారు 60 శాతం విరాళాలు, మొత్తం రూ. 19,083 కోట్లు, ఎలక్టోరల్ బాండ్ల నిధులతో సహా తెలియని మూలాల నుండి వచ్చినట్లు వెల్లడైంది. అంటే మన ఎన్నికల వ్యవస్థపై పెరుగుతున్న నల్లధనం, ఆర్థిక నేరస్థుల ప్రభావం ఆందోళన కలిగిస్తున్నది. గతంలో ఏనాడూ లేని విధంగా ఈ ఎన్నికలలో దాదాపు అన్ని రాజకీయ పార్టీలు ఒక విధంగా 'అక్రమ సంపాదనాపరులు'ను నిలబెట్టేందుకు పోటీపడ్డాయి. బిజెపి వందకు పైగా సీట్లలో పార్టీ పట్ల అంకిత భావం కలిగిన నేతలను తొలగించి,

అనుమానాస్పద మార్గాల ద్వారా సంపన్నులైన వారిని అభ్యర్థులుగా నిలబెట్టింది. మోడీ మంత్రివర్గంలో అందరి కన్నా నిజాయితీపరులుగా పేరున్న జనరల్ వికె సింగ్, అశ్విని చౌబే వంటి వారికి ఈసారి సీట్లు ఇవ్వకుండా, వారి స్థానంలో వ్యాపారులకు సీట్లు ఇవ్వడం వారిద్దరూ అవినీతి మార్గాల ద్వారా డబ్బు సంపాదించకపోవడమే కారణం. బిజెపి అభ్యర్థులలో నాల్గవ వంతు మంది ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన తర్వాత పార్టీలోకి వచ్చి చేరినవారు. వారిలో అత్యధికులు ఆర్థికపరమైన ఆరోపణలను అంతకు ముందు వరకు బిజెపి నేతల నుండి ఎదుర్కొంటున్నవారే. అందుకనే బిజెపికి 'వాషింగ్ మెషిన్' అనే పేరును ప్రతిపక్షాలు ఇచ్చాయి. బిజెపి కనుసన్నలలో వ్యవహరించకపోతే హేమంత్ సొరేన్, అరవింద్ కేజ్రీవాల్, కవిత వంటి వారి మాదిరిగా జైలుకు వెళ్లాల్సి వస్తుందనే పరిస్థితి నెలకొంది. అయితే ఈ విషయంలో ప్రతిపక్షాలు, వివిధ రాష్ట్రాల్లో అధికారంలో ఉన్న ప్రాంతీయపక్షాలు సైతం అవినీతిపరుల కొమ్ముకాయడంలో వెనుకబడిలేదు. పార్టీలు ఏవైనా మన రాజకీయాలను అవినీతిపరులు, ఆర్థిక నేరాలకు పాల్పడేవారు శాసించే పరిస్థితులు నెలకొనడం నేడు మన ప్రజాస్వామ్యం ఎదుర్కొంటున్న అతిపెద్ద ప్రమాదం.

# ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేరాలంటే.

**రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేయడమే లక్ష్యం.**

**మూడు గ్రామాలలో ఎంపీ అభ్యర్థి గెలుపు కోసం ప్రచారం.**

**బ్లాక్ అధ్యక్షుడు ఎడ్ల, మండల పార్టీ అధ్యక్షుడు శాఖమూరి.**





ఖానాపురం ,మే 05(వుదయం ప్రతినిధి): కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేరాలంటే రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేయడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎడ్ల జగన్మోహన్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శాఖమూరి హరిబాబు మండల ప్రజలకు పార్టీ నాయకులకు కార్యకర్తలకు తెలిపారు. మహబూబాబాద్ పార్లమెంటు ఎంపీ అభ్యర్థి మాజీ కేంద్రమంత్రి పోరిక బలరాంనాయక్ గెలుపే లక్ష్యంగా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశానుసారంతో మండలంలోని కొత్తూరు, రంగాపురం, రాగంపేట గ్రామాల్లోని కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి గెలుపు కోసం పార్టీ నాయకులతో కలిసి ఇంటింటా విస్తృతంగా ప్రచారం నిర్వహించినట్లు వారు తెలుపుతూ, బిజెపి ప్రభుత్వం 10 సంవత్సరాల కాలంలో దేశాన్ని తను అనుకునే వారికి దోచిపెడుతున్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీని గద్దె దించి పేద బడుగు బలహీన వర్గాల కోసం పనిచేసే కాంగ్రెస్ పార్టీ ప్రధాని అభ్యర్థి రాహుల్ గాంధీని అధికారంలోకి తీసుకురావాలన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో నియోజకవర్గ ఎమ్మెల్యేను ఏ విధంగా గెలిపించుకున్నామో అదే విధంగా కలిసికట్టుగా పార్టీ కోసం పనిచేసి మహబూబాబాద్ పార్లమెంటు అభ్యర్థి చేతి గుర్తుపై ఓటువేసి అత్యంత మెజారిటీతో గెలిపించాలని ప్రజలకు నాయకులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు వేములపల్లి వెంకటప్రసాదరావు, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఎలగందుల రాజు, కిసాన్ సెల్ మండల ఉపాధ్యక్షుడు పల్నాటి శ్రీనివాస్, గ్రామపార్టీ అధ్యక్షులు జాటోత్ నర్సింహనాయక్, పిండి కుమార్, కావటి రమేష్, నాయకులు బొబ్బ విద్యాసాగర్ రావు, కోరే రాములు, వల్లే రవి, రాజ్ కుమార్, సంపత్, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మి బాయి పార్థివదేహాన్ని సందర్శించి పూల మాలవేసి నివాళులు అర్పించిన బయ్యారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు.

-బలరాం నాయక్ కు ప్రముఖుల ఓదార్పు.



బయ్యారం,మే 05(వుదయం ప్రతినిధి): మహబూబాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అబ్యర్థి బలరాం నాయక్ మాతృమూర్తి లక్ష్మి బాయి స్వర్గస్థులవగా హన్మకొండలో వారి స్వగృహంలో పార్థివదేహాన్ని సందర్శించి పూల మాలవేసి నివాళులు అర్పించి వారి మృతి పట్ల ప్రగాఢ సానుభూతి తెలిపి వారిని పరామర్శించిన బయ్యారం మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు. ఈ కార్యక్రమంలో బయ్యారం సొసైటీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి,బయ్యారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కంబాల ముసలయ్య,బయ్యారం మాజీ ఎంపీపీ మాజీ టీపీసీసీ ఆర్గనైజింగ్ సెక్రెటరీ గుగులోత్ కిషన్ నాయక్, జిల్లా కార్యదర్శి ములకూరి వీరారెడ్డి,జిల్లా ఎస్టి సెల్ ఉపాధ్యక్షుడు బానోత్ రాము నాయక్, బయ్యారం మండల ప్రధానకార్యాదర్శి గట్ల గణేష్, బయ్యారం పట్టణ అధ్యక్షులు నాయిని శ్రీనివాస్ రెడ్డి, పగడాల శ్రీనివాస్ భూక్య రవి నాయక్, గంగవత్ రవి నాయక్, పృథ్వి,చల్ల గోవర్ధన్.తాడబోయిన ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ గూటికి వైరా జెడ్పీటీసీ, ఎంపీపీ



వైరా మే 05 (వుదయం ప్రతినిధి):బీఆర్ఎస్ పార్టీకి వైరా మండలంలో కోలుకోలేని దెబ్బ తగిలింది. జెడ్పీటీసీ నంబూరి కనకదుర్గ, ఎంపీపీ వేల్పుల పావని బీఆర్ఎస్ ను వీడారు. ఆదివారం గొల్లపూడి గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ ఖమ్మం లోక్ సభ ఎంపీ అభ్యర్థి రామ సహాయం రఘురాం రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ లో చేరారు. ఇంకా కౌన్సిలర్ డాక్టర్ కోటయ్య, మాజీ సర్పంచ్ మేడూరి రామారావుతో పాటు వంద కుటుంబాల వారికి పార్టీ కండువాలు కప్పి.. రఘురాంరెడ్డి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పార్టీలో చేరిన వారందరికీ అండగా ఉంటామన్నారు. ఈ ఎన్నికల్లో తనను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ సీనియర్ నాయకులు మద్దినేని స్వర్ణకుమారి, నాయకులు బొర్రా రాజశేఖర్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నర్సిరెడ్డి, ధార్నా రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ మల్లు రవి గారి గెలుపు కొరకై

**జు లింగాల టౌన్ లో**

**డోర్ టు డోర్ ప్రచారంలో**



లింగాల ,మే 05(వుదయం ప్రతినిధి): కాంగ్రెస్ పార్టీ టౌన్ ప్రెసిడెంట్ పూజారి వెంకటయ్య గారుకాంగ్రెస్ పార్టీ మండల మహిళా అధ్యక్షురాలు శ్రీమతి చిత్తూరు ఇంద్రమ్మ, మనుపాపటి విజయమ్మ, కావేటి తరుణ్,ఆవుల హన్మంతు, ముక్తార్, వెంకటయ్య గౌడ్, పాల్గొన్నారు.

## సినీ హీరో విక్టరీ వెంకటేష్ పర్యాటన షెడ్యూల్ ఖరారు



ఖమ్మం మే 05( వుదయం ప్రతినిధి:ఖమ్మం లో హీరో వెంకటేశ్ పర్యటన రూట్ మ్యాప్ ఖమ్మంలో హీరో వెంకటేశ్ క్యాంపెయిన్ షెడ్యూల్ ఖరారైంది. కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రఘురాం రెడ్డికి మద్దతుగా ఆయన ప్రచారం చేయనున్నారు. ఎల్లుండి సాయంత్రం 5గంటలకు మయూరి సెంటర్, పాత బస్టాండ్, జెడ్పీ సెంటర్ మీదుగా ఇల్లందు క్రాస్ రోడ్ వరకు జరిగే రోడ్ షోలో పాల్గొంటారు. రాత్రి 8గంటలకు కొత్తగూడెంలో జరిగే ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొంటారు.

## జిల్లా అభివృద్దే నా ధ్యేయం: నామా



ఖమ్మం మే 05 (వుదయం ప్రతినిధి):కారు గుర్తుకు ఓటేసి తనకు మద్దతు ఇవ్వాలని ఖమ్మం పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్ధి నామ నాగేశ్వరరావు కోరారు. ఆదివారం ఉదయం ఖమ్మం రాపర్తి నగర్ బిసి కాలనీ గ్రౌండ్ నందు మార్నింగ్ వాక్ లో భాగంగా పలువురు వాకర్స్ ను కలసి ఓట్లు అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. రాజకీయాలకు అతీతంగా పని చేశానని, ఖమ్మం ప్రజల సంక్షేమం, జిల్లా అభివృద్దే నా ధ్యేయం అన్నారు ఆయన వెంట కార్పొరేటర్ దోరేపల్లి శ్వేత, నాయకులు ఉన్నారు.

# పోపా ఆధ్వర్యంలో ఉచిత స్పోకెన్ ఇంగ్లీష్ తరగతులు ప్రారంభం

**పోపా ప్రధాన కార్యదర్శి కనుకుంట్ల పున్నం చందర్**



రాజన్న సిరిసిల్ల జిల్లా 05మే (వుదయం ప్రతినిధి )పద్మశాలి ఆఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (పోపా)రాజన్న సిరిసిల్ల ఆధ్వర్యంలో ఈరోజు ఉచిత స్పోకెన్ ఇంగ్లీష్ తరగతులను కుసుమ రామయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రారంభించడం జరిగింది.

ఈ సందర్భంగా పోపా ప్రధాన కార్యదర్శి కనుకుంట్ల పున్న%శీ% చందర్ మాట్లాడుతు అన్ని సామాజిక వర్గాలకు చెందిన విద్యార్థిని విద్యార్థులకు నెల రోజుల శిక్షణ కోసం ఉచితంగా స్పోకెన్ ఇంగ్లీష్ తరగతులను పోపా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినట్లు వివరించినారు. 8వ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు విద్యార్థులకు స్పోకెన్ ఇంగ్లీషు బోధిస్తున్నట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా మొత్తం 125 మంది విద్యార్థులు తమ పేర్లను నమోదు చేసుకున్నట్లు వివరించినారు. 10 మంది ఇంగ్లీష్ విషయ నిపుణులచే కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఇంగ్లీష్ బాషా పట్ల విద్యార్థుల్లో ఉన్న వ్యాకులత తొలగించడం కోసం ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

పోపా సభ్యులు గాజుల ప్రతాప్ స్పోకెన్ ఇంగ్లీష్ తరగతులను ప్రారంభించి మాట్లాడారు. పోపా అత్యుత్తమ ఉపాధ్యాయులచే విద్య భోధన చేస్తున్నదని తెలిపారు. ఏటువంటి విషయాన్నైనా నేరుగా అడిగి తమ సందేహాలను తీర్చుకోవచ్చని విద్యార్థులకు సూచించారు. మండల విద్యాధికారి దూస రఘుపతి మాట్లాడుతూ ఇంగ్లీష్ భాషా నైపుణ్యాలను పెంపొందించుకోవడం కోసం ఈ అవకాశాన్ని విద్యార్థులు ఉపయోగించుకోవాలని కోరారు.

ఈ కార్యక్రమంలో కుసుమ రామయ్య ఉన్నత పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు మోతిలాల్, పోపా సభ్యులు గాజుల ప్రతాప్, దూస రఘుపతి, మచ్చ ఆనందం వాసాల హరి ప్రసాద్, బైరి రవీందర్, కొక్కుల శ్రీనివాస్, నాగుల శ్రీనివాస్, ఆంకారపు జ్ఞానోభ,ఆడేపు వేణు, శ్రీపతి భూమేష్,ఇంగ్లీష్ విషయ నిపుణులు బూర శ్రీనివాస్, గెంట్యాల భూమేశ్ , చేరాల తిరుపతి, లకుడం సదానందం, జయరాం, చేరాల ప్రభాకర్, యం. వెంకటేశం, యం. మహేష్, దత్తు, ధ్యావనపెల్లి పరమేశ్వర్, ఉషకోయల మనోహర్, గుండెల్లి రవీందర్, కనుకుంట్ల మధు, గడ్డం సత్యం, ఎలాగొండ ఆంజనేయులు, బండారి శ్రీనివాస్, బూర శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# నర్సంపేట జన సభను విజయవంతం చేయండి.

**గరికపాటి మోహన్ రావు.**



నర్సంపేట ,మే 05(వుదయం ప్రతినిధి): భారతీయ జనతా పార్టీ నర్సంపేటలో నేడు జరగబోయే నర్సంపేట జనసభను విజయవంతం చేయవలసిందిగా మాజీ రాజ్యసభ సభ్యులందరికీ మోహన్ రావు ప్రజలకు పిలుపునిచ్చారు. ఈనాటి సభకు ముఖ్యఅతిథిగా ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రివర్యులు పుష్కర్ సింగ్ దామి విచ్చేయుచున్నారు. కావున ఈ కార్యక్రమాన్ని బిజెపి నాయకులకు కార్యకర్తలకు నర్సంపేట ప్రజానీకానికి విజయవంతం చేయాలని మాజీ రాజ్యసభ సభ్యులు గరికపాటి మోహన్ రావు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 75 సంవత్సరాల చరిత్రలో ఈ ఎలక్షన్లుకు ఒక ప్రత్యేకత ఉంది యావత్ ప్రపంచం మొత్తం భారతదేశం వైపు చూస్తుంది భారతదేశానికి నరేంద్ర మోడీ అవసరం ఎంతో ఉంది భారతదేశంలోనే కాదు ప్రపంచ దేశాలలో భారతదేశం నాయకుని యొక్క పెద్దన్న పాత్ర ఎంతగానో అవసరం ఉంది ముఖ్యంగా చదువుకున్న యువతి యువకులు విద్యావేత్తలు శాస్త్రవేత్తలు నరేంద్ర మోడీ వైపు చూస్తున్నరు. దేశానికి నరేంద్ర మోడీ లాంటి నాయకత్వం అవసరమని చూస్తున్నారు. రాబోయే ఐదు సంవత్సరాలలో ప్రపంచంలోనే భారతదేశాన్ని మొదటి మూడు వరుసలో నిలబెట్టగలిగే ఏకైక నాయకుడు మన నరేంద్ర మోడీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట నియోజకవర్గ బిజెపి నాయకులు డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి, వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు కంభంపాటి ప్రతాప్, నర్సంపేట పట్టణ అధ్యక్షులు శీలం రాంబాబు, నర్సంపేట ఇన్చార్జి గుడిపూడి రాధాకృష్ణ, నల్లబెల్లి మండల ఇంచార్జ్ మల్యాల వినయ్ కుమార్ గుప్తా, నర్సంపేట పట్టణ కౌన్సిలర్లు జుర్రు రాజు, బోడ గోల్యా నాయక్, కవిత– వీరన్న, వరంగల్ జిల్లా ఎస్సీ మోర్చా కో కన్వీనర్ కూనమల్ల పృథ్వీరాజ్, ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి పంజాల రాము, నర్సంపేట పట్టణ మాజీ అధ్యక్షులు బాల్నే జగన్, నర్సంపేట పట్టణ ప్రధాన కార్యదర్శిలు కొంపెల్లి రాజు, గూడూరు సందీప్, నర్సంపేట నియోజకవర్గ యువ మోర్చా కన్వీనర్ జూలూరి మనీష్ గౌడ్, యువ మోర్చా నియోజకవర్గ ఇన్చార్జ్ కొంకీస విగ్నేష్ గౌడ్, నర్సంపేట నియోజకవర్గ ఐటి సోషల్ మీడియా కన్వీనర్ కోమండ్ల సప్తగిరి, యువ మోర్చా నర్సంపేట పట్టణ అధ్యక్షులు అచ్చ దయాకర్, జిల్లా మహిళా నాయకురాలు సూత్రపు సరిత, మరియు వివిధ బూత్ అధ్యక్షులు, బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ వ్యతిరేక బిఆర్ఎస్ బిజెపి లను ఓడించండి...

**తెలంగాణ జన సమితి కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జి కంతి మోహన్ రెడ్డి**



కోరుట్ల మే 05 (వుదయం ప్రతినిధి) పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా కాంగ్రెస్ పార్టీ కి మద్దతు గా కరపత్రం ఆవిష్కరించిన అనంతరం తెలంగాణ జన సమితి కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జి కంతి మోహన్ రెడ్డి మాట్లాడుతూ నిజామాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తాటిపర్తి జీవన్ రెడ్డి చేతి గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు విభజన చట్టంలోని బయ్యారం ఉక్కు పరిశ్రమ కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ తదితర హామీలను నెరవేర్చడంలో విఫలమైన బిజెపి బిఆర్ఎస్ లకు ఓటు అడిగే నైతిక హక్కు లేదన్నారు మతం పేరుతో ప్రజలని విభజించి ఓట్లు అడిగే నైతికత ఎవరికి లేదని పదేళ్ల తర్వాత కేసిఆర్ కి ప్రజలు గుర్తు వచ్చారా? అని ప్రశ్నించారు పదేళ్ల బిజెపి బీఆర్ఎస్ పాలన లో ప్రజాస్వామిక వ్యవస్థలు కుప్ప కూలిపోయాయని ప్రజాస్వామ్యాన్ని రక్షించుకునే బాధ్యత ప్రజలదేనన్నారు ప్రజాస్వామ్య పరిరక్షణ కోసమే కాంగ్రెస్ కు తెలంగాణ జన సమితి మద్దతు ఇస్తోందని పేర్కొన్నారు ఈకార్యక్రమంలో జగిత్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి చింతకుంట శంకర్ రైతు నాయకులు రెబ్బటీ మల్లయ్య యాదవ్ ఇబ్రహింపట్నం మండల అధ్యక్షులు కంతి రమేశ్ జగిత్యాల జిల్లా విజేఎస్ అధ్యక్షులు జిల్లాపెల్లి దిలీప్ కుమార్ కోరుట్ల నియోజకవర్గ వైజేఎస్ అధ్యక్షులు వన్నెల శశి కుమార్ కోరుట్ల నియోజకవర్గ వైజేఎస్ ప్రధాన కార్యదర్శి మ్యాన సతీష్ టిజేఎస్ నాయకులు లాడే రాజా రెడ్డి కంతి సంజీవ్ మైనారిటీ నాయకులు రంజాన్ మణిదీప్ రిజ్వాన్ హైదర్ ఓద్దె రాజేందర్ బద్ది రాములు గుమ్మడి నర్సయ్య నాగుల పేట నారాయణ నాచుపల్లి శ్రీను నాచుపల్లి వినయ్ గజ్జ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు

## బీఆర్ఎస్ అభ్యర్థి నామా నాగేశ్వరరావు గెలుపు కోసం కి వికలాంగుల సంక్షేమ సంఘం విస్తృత ప్రచారం



మధిర మే 05 (వుదయం ప్రతినిధి)::మండుటెండ ఒకపక్కసక్రమంగా నిలబడలేని స్థితి మరోపక్కకృషి పట్టుదల ఉంటే ఇవేవీ అడ్డు కాదంటున్నారు ముదిగొండ మండలంలోని వికలాంగుల బృందం ఖమ్మం ఎంపీ బీ ఆర్ ఎస్ అభ్యర్థి నామా నాగేశ్వరరావు గెలుపు కోసం విస్తృతంగా ప్రచారం చేశారు. గత వారం రోజుల నుండి మండలంలోని విస్తృతంగా ద్విచక్ర వాహనాలపై ప్రతి గ్రామం తిరుగుతూ ఎండను సైతం లెక్కచేయకుండా మేము సైతం ప్రచారంలోఅంటూ ముదిగొండ మండలం లోని వికలాంగుల సంక్షేమ సంఘం నుండి యువతి యువకులు బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి నామా నాగేశ్వరరావు తరఫున స్తృతంగా చేపడుతున్న ప్రచారం పలువురిని ఆకట్టుకుంటుంది ప్రతి సెంటర్లో వారే స్వయంగా డోర్ పోస్టు వేస్తూ కారు గుర్తుపై ఓటు వేయడం ద్వారా ప్రజా సమస్యల పరిష్కారం అవుతాయని కాంగ్రెస్ గత ఎన్నికల్లో వికలాంగులకు వృద్ధులకు ఇచ్చిన వాగ్దానాలు ఈనాటికీ నెరవేర్చలేదని అంతా పచ్చి మోసమన్నారు టిఆర్ఎస్ హయాంలోనే వికలాంగులకు ద్విచక్ర వాహనాలు మరియు పెన్షన్ల పెంపు లాంటి సౌకర్యాలు సమకూరాయని వారు విస్తృత ప్రచారం చేపట్టారు 46 డిగ్రీల పైన ఎండ ఉన్న వారి ప్రచారం చేస్తున్న తీరుకు హ్యాట్సాఫ్ చెప్పాల్సిందేకారు గుర్తుకు ఓటేద్దాం! నామా ని గెలిపిద్దాం...!! అంటూ ప్రచారం చేస్తున్న ముదిగొండ మండల వికలాంగుల సంక్షేమ సంఘం బృందానికి ప్రజల నుంచి మంచి స్పందన వస్తోంది.

## జిల్లా అభివృద్దే నా ధ్యేయం: నామా



ఖమ్మం మే 05 (వుదయం ప్రతినిధి)::కారు గుర్తుకు ఓటేసి తనకు మద్దతు ఇవ్వాలని ఖమ్మం పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి నామ నాగేశ్వరరావు కోరారు. ఆదివారం ఉదయం ఖమ్మం రాపర్తి నగర్ బిసి కాలనీ గ్రౌండ్ నందు మార్నింగ్ వాక్ లో భాగంగా పలువురు వాకర్స్ ను కలసి ఓట్లు అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.

రాజకీయాలకు అతీతంగా పని చేశానని, ఖమ్మం ప్రజల సంక్షేమం, జిల్లా అభివృద్దే నా ధ్యేయం అన్నారు ఆయన వెంట కార్పొరేటర్ దోరేపల్లి శ్వేత, నాయకులు ఉన్నారు.

## కారు గుర్తుకు ఓటేసి నాకు మద్దతు ఇవ్వండి



ఖమ్మం మే 05 (వుదయం ప్రతినిధి):కారు గుర్తుకు ఓటేసి మద్దతు ఇవ్వాలని ఖమ్మం పార్లమెంట్ బీ.ఆర్.యస్ పార్టీ ఎంపీ అభ్యర్ధి నామ నాగేశ్వరరావు కోరారు. ఆదివారం నాడు ఉదయం ఖమ్మం టౌన్ లోని రాపర్తి నగర్ బీసి కాలనీ గ్రౌండ్ నందు మార్నింగ్ వాక్ లో భాగంగా పలువురు వాకర్స్ ని కలసి కారు గుర్తుపై ఓటేసి మద్దతు ఇవ్వాలని కోరారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా పని చేశానని, ఖమ్మం ప్రజల సంక్షేమం, జిల్లా అభివృద్దే నా ధ్యేయం అన్నారు ఆయన వెంట కార్పొరేటర్ దోరేపల్లి శ్వేత సహ పలువురు నాయకులు ఉన్నారు

## పూర్వ విద్యార్థుల సమ్మేళనం...



కోరుట్ల మే 05 (వుదయం ప్రతినిధి) వారంతా కళాశాల స్నేహితుల ఒకే చోట చదువుకున్నారు డిగ్రీ పూర్తయ్యాక కొంతమంది ఉద్యోగాల్లో స్థిరపడగా మరి కొంతమంది వ్యాపారం ఇతర రంగాల్లో కొనసాగుతున్నారు కోరుట్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాల 2005–2008 సంవత్సరానికి చెందిన పూర్వ విద్యార్థిని విద్యార్థులు ఆదివారం కళాశాల ఆవరణలో ఏర్పాటు చేసుకున్న ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్నారు ఆనాటి మధుర స్మృతులను నెమరు వేసుకున్నారు విద్యాబుద్ధులు నేర్పిన గురువులు ప్రిన్సిపాల్ వాసవి అశోక్ రాధాకిషన్ కిషన్ విజయ్ తిరుపతి లను శాలువాలతో సన్మానించారు అందరూ ఒకే చోట చేరడంతో కళాశాల ఆవరణ సందడి నెలకొంది ఇకనుండి టచ్ లో ఉండాలంటూ ఒకరి ఫోన్ నెంబర్లు ఒకరు ఫోన్ తీసుకుంటూ ఈ మధుర జ్ఞాపకాలను తమ సెల్ ఫోన్ లో బంధించుకున్నారు

# డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ను సందర్శించిన కలెక్టర్

## కమిషనింగ్ ప్రక్రియ పరిశీలన



రంగారెడ్డి జిల్లా ,మే 05(వుదయం ప్రతినిధి): పార్లమెంటు ఎన్నికల నిర్వహణ ఏర్పాట్ల పరిశీలనలో భాగంగా మహేశ్వరం అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి గుర్రంగూడా లోని స్ఫూర్తి ఇంజనీరింగ్ కాలేజ్ లో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రంను ఆదివారం రిటర్నింగ్ అధికారి కలెక్టర్ శశాంక సందర్శించారు.
చేవెళ్ళ పార్లమెంటు సెగ్మెంట్ పరిధిలోని మహేశ్వరం అసెంబ్లీ నియోజకవర్గం డిస్ట్రిబ్యూషన్ సెంటర్ లో చేపట్టిన కమిషనింగ్ ప్రక్రియను నిశితంగా పరిశీలన జరిపారు. క్షేత్ర స్థాయిలో పరిశీలన జరిపి అధికారులకు సూచనలు చేశారు. బ్యాలెట్ యూనిట్లు, వివి.ప్యాట్లలో బ్యాలెట్ పేపరు, అభ్యర్థులకు కేటాయించబడిన ఎన్నికల గుర్తులను అమరుస్తున్న తీరును పరిశీలించారు. ఈ నెల 13న జరుగనున్న పోలింగ్ కోసం ఈవీఎంలను అన్ని విధాలుగా సిద్ధం చేయాలని, ఎలాంటి తప్పిదాలకు తావులేకుండా కమిషనింగ్ ప్రక్రియను జాగ్రత్తగా నిర్వహించాలని కలెక్టర్ హితవు పలికారు. పోలింగ్ కేంద్రాల వారీగా కమిషనింగ్ జరిపించాలని సహాయ రిటర్నింగ్ అధికారులకు సూచించారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాలు తు.చ తప్పకుండా అమలయ్యేలా చూడాలన్నారు. ఈవీఎంలలో అమర్చే పవర్ ప్యాక్స్, రోల్స్ సరిపడా ఉన్నాయా అని ఆరా తీసిన కలెక్టర్, అవసరమైన పక్షంలో మరిన్ని సమకూరుస్తామని అన్నారు. ఈ పరిశీలనలో రిటర్నింగ్ అధికారి కలెక్టర్ వెంట కందుకూరు ఆర్డీఓ/ ఎఆర్ఓ సూరజ్ కుమార్,సంబంధిత అధికారులు ఉన్నారు.

# వివిధ పార్టీల నుండి కాంగ్రెస్ పార్టీలో చేరికలు



పరకాల మే 5 (వుదయం ప్రతినిధి): పరకాల లలిత కన్వెన్షన్ హాలులో ఏర్పాటు చేసిన సమావేశంలో బుర్ర దేవేందర్ గౌడ్ మరియు వీరేశం, శనిగరం సాంబయ్య ఆధ్వర్యంలో నడికూడ మండలం నార్లపూర్ గ్రామం నుండి వివిధ పార్టీల నుండి కాంగ్రెస్ పార్టీ పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి కండువా కప్పి సాదరంగా కాంగ్రెస్ పార్టీలో ఆహ్వానించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెడుతున్న పథకాలు నచ్చి కాంగ్రెస్ ప్రభుత్వం పాలనలో తెలంగాణ అభివృద్ధి సాధ్యమని నమ్మి ప్రజలంతా కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని.కాంగ్రెస్సును నమ్మి వచ్చిన ప్రతి కార్యకర్తని కంటికి రెప్పల కాపాడుకుంటామని పార్టీ కోసం పనిచేస్తున్న ప్రతి కార్యకర్తకు పార్టీ గుర్తిస్తుందని ప్రతి కార్యకర్త ఒక సైనికుడిలా పనిచేస్తూ ప్రస్తుతం జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి శ్రీమతి కడియం కావ్య అని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కొరారు.
ఈ కార్యక్రమంలో శనిగరపు సాంబయ్య, ఓదేలు, శ్రీధర్, పోచయ్య, కుమారస్వామి, రాజయ్య, ఈర్ల రమేష్, బత్తిని రాజసాబ్, కొమురవెల్లి వీరేశం తదితరులు కాంగ్రెస్ పార్టీలో చేరినారు.

# జగిత్యాల బాల్కొండ కో ఆర్డినేటర్ గా సుజీత్ రావు నియమకం

## సుజిత్ రావు ను సన్మానించిన మెట్ పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఖుతుబోద్దీన్ పాషా



కోరుట్ల మే 05 (వుదయం ప్రతినిధి) మెట్పల్లి పట్టణంలో గల కల్వకుంట్ల సుజిత్ రావు నివాసంలో ఆదివారం మెట్ పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఖుతుబోద్దిన్ పాషా రాబోయే లోక్ సభ ఎన్నికల్లో భాగంగా నిజామాబాద్ పార్లమెంట్ పరిధిలోని బాల్కొండ జగిత్యాల నియోజకవర్గాల కాంగ్రెస్ పార్టీ ప్రత్యేక కో ఆర్డినేటర్ గా కల్వకుంట్ల సుజీత్ రావు ను నియమిస్తూ టీపీసీసీ అధికార ప్రతినిధి మహేష్ కుమార్ గౌడ్ ఉత్తర్వులు జారీ చేశారు ఈ సందర్భంగా కల్వకుంట్ల సుజిత్ రావు మాట్లాడుతూ తన నియామకానికి కృషి చేసిన టీపీసీసీ అధ్యక్షులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అందె మారుతి కూన గోవర్ధన్ కన్నడ గంగాధర్ వెంకటగిరి గద్దల భరత్ తదిరితులు పాల్గొన్నారు

# వీసిఐ ఎన్నికల్లో అభ్యర్థిగా డాక్టర్ రాధాకృష్ణ...



కోరుట్ల మే 05 (వుదయం ప్రతినిధి) జూన్ 8న జరగబోయే వెటర్నరీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఎన్నికల్లో కోరుట్ల ప్రెస్ వైద్య కళాశాలకు చెందిన అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ రాధాకృష్ణ పోటీ చేస్తున్నారు డాక్టర్ రాధాకృష్ణ హైదరాబాద్ పశువైద్య కళాశాలలో బ్యాచిలర్ ఆఫ్ వెటర్నరీ సైన్స్ డిగ్రీ చదివారు ఆటో పిమ్మట అమెరికాలోని ప్రతిష్టాత్మకమైన యూనివర్సిటీలో టీడీపీహెచ్డీ పోస్టు డాక్టరేట్ విద్యలను అభ్యసించడమే కాకుండా ప్రొఫెషనల్ యూనివర్స్ సైంటిస్ట్ వెటర్నరీ లైసెన్స్ బెస్ట్ పిహెచ్డి అవార్డులను కైవసం చేసుకున్నారు ఆయన వివిధ జాతీయ అంతర్జాతీయ జర్నల్స్ లో పలు పరిశోధనా పత్రాలు ప్రచురించడంతో పాటు అనేక అంతర్జాతీయ కాన్ఫరెన్సో సెమినార్లు ఇచ్చాడు

**బెస్ట్ పిహెచ్డి అవార్డు...**

డాక్టర్ రాధాకృష్ణ 2013 వ సంవత్సరంలో పీవీ నరసింహారావు తెలంగాణ వెటర్నరీ యూనివర్సిటీలోని ఫిజియాలజీ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా నియామకమై కొంత కాలం పాటు హెడ్ ఆఫ్ ద డిపార్ట్మెంట్ గా సేవలందించాడు గతంలో ఆయనకు భారతదేశంలో అమెరికాలో వెటర్నరీ వైద్య పని చేసిన అనుభవం ఉన్నది ప్రస్తుతం ఆయన కళాశాలలో ప్లేస్మెంట్ ఆఫీసర్గా అధ్యాపక సంఘం జనరల్ సెక్రటరీగా హైదరాబాదు వెటర్నరీ కళాశాల పూర్వ విద్యార్థుల సంఘం ఆర్గనైజింగ్ సెక్రటరీగా పనిచేస్తూ అధ్యాపకులకు పశు వైద్యులకు అలాగే పూర్వ ప్రస్తుత విద్యార్థులకు సేవలు అందిస్తున్నారు ముఖ్యంగా వెటర్నరీ విద్యార్థుల కొరకు దేశ విదేశాల్లో ఉన్నత విద్య ఉద్యోగ అవకాశాల విషయమై అనేక కార్యక్రమాలు చేపట్టి విద్యార్థి వర్గాల్లో కెరీర్ గురువుగా పేరు తెచ్చుకున్నారు యూనివర్సిటీలో అధ్యాపకుడిగా శాస్త్రవేత్తగా పశు వైద్యునిగా వృత్తి శిక్షణ నిపుణుడిగా దీర్ఘకాలం అనుభవంతో పాటు భారతదేశంలోని పశు వైద్యులకు వెటర్నరీ వృత్తికి సేవ చేసే దృక్పథంతో ఉన్న డాక్టర్ రాధాకృష్ణ అని బిసిఐ మెంబర్ గా ఓటు వేసి గెలిపించాలని తద్వారా ఆయన వెటర్నరీ రంగానికి పశువైద్యులకు పూర్వ ప్రస్తుత విద్యార్థులను ఆకాంక్షిస్తున్నారు

# నూతన వధూవరులను ఆశీర్వదించిన కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి..



పరకాల మే 5 (వుదయం ప్రతినిధి): ఆత్మకూరు మండలం కటాక్షపూర్ గ్రామానికి చెందిన ఇఫ్తాకార్ – అలీమ వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి ఇనగాల చారిటబుల్ ట్రస్టు జ్ఞాపికను అందించిన పిసిసి మెంబర్, పరకాల నియోజకవర్గ ఇంచార్జీ మరియు కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి. ఈ కార్యక్రమంలో వారితో పాటు కాంగ్రెస్ సీనియర్ నాయకులు కార్యకర్తలు పలువురు పాల్గొన్నారు.

# శేఖర్ యాదవ్ ఆధ్వర్యంలో జాకినాలపల్లిగ్రామంలో భారీగా ఎత్తున తెరాస ఇంటింటి ప్రచారం





ఉరుకొండ ,మే 05(వుదయం ప్రతినిధి): మహబూబ్ నాగర్ పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి మన్నె శ్రీనివాస్ మద్దతుగా కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. మండల BRS నాయకులుమాట్లాడుతూ. మన్నె శ్రీనివాస్ రెడ్డి పాలమూరు కి పార్లమెంట్ లో తన మాటలతో గొంతెత్తి చేతలలో పనులు చేసీ చూపించిన చేతల మనిషి పాలమూరు బిడ్డ మన్నె శ్రీనివాస్ రెడ్డి.ప్రతిపక్షాలు కూడా మంచోడు అనేంత మంచి మనిషి మన్నె శ్రీనివాస్ రెడ్డి సమైక్య పాలనలో కరువు కాటకాలకు వలసలకు పేరొందిన ఉమ్మడి పాలమూరు జిల్లా.కేసీఆర్ హయాంలో ఆకుపచ్చగా మారింది బీఆర్ఎస్ పాలనలో సాగునీరు అందటంతో పడావుబడ్డ పాలమూరు నేల.. పసిడి పంటలతో సస్యశ్యామలమైంది కాంగ్రెస్, బీజేపీ, మరియు ఇతర పార్టీల అసమర్థత వల్ల వెనుకపడేయబడ్డ పాలమూరు ప్రాంతం కేసీఆర్ పరిపాలనలో సుభిక్షంగామారింది.మహబూబ్నగర్ ప్రాంత అభివృద్ధికి దోహదపడ్డ గులాబీ జెండా ఈ గడ్డపై మరోసారి ఎగరాల్సిన సమయం వచ్చింది.మన బీఆర్ఎస్ పార్టీ మహబూబ్నగర్ ఎంపీ అభ్యర్థి, పాలమూరు ముద్దుబిడ్డ మన్నె శ్రీనివాస్ రెడ్డి భారీ మెజార్టీతో గెలిపించాల్సిన బాధ్యత మనందరిపై ఉంది.బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని ఆరోపించారు.కారు గుర్తుకు ఓటు వేసి మన్నే శినన్నను గెలిపిస్తే మరింత అభివృద్ధి జరుగుతుందన్నారు.బి బికాంగ్రెస్ బీజేపీ అమలు కాని హామీలను ఎండగడుతూ మరోసారి ప్రజలు మోసపోవద్దన్నారు.తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ గారు బలపరిచిన మహబూబ్ నగర్ ఎంపీ అభ్యర్థి మన్నె శ్రీనివాస్రెడ్డికారుగుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించాలని కోరారుబ్యాలెట్ నమూనా లో క్రమసంఖ్య 3 పై కారుగుర్తు కు ఓటు వేయాలని కోరారు ఈనెల 13న కారు గుర్తుపై ఓటు వేసి వేయించి భారీ మెజారిటీతో మళ్ళీ 2వ సారి ఎంపీగా మన్నే శ్రీనివాన్ రెడ్డి గెలిపించలనికోరడంజరిగింది. ఈకార్యక్రమంలో.బిఆర్ఎస్ పార్టీ రాష్ట నాయకులు ,జిల్లా నాయకులు, మండల నాయకులు, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, %దీ=ూ% పార్టీ నాయకులు యువకులు, తదితరులుపాల్గొనడం జరిగింది...

# వరంగల్ పార్లమెంట్ బిఆర్ఎస్ అభ్యర్థి సుధీర్ కుమార్ ను భారీ మెజారిటీతో గెలిపించండి.

## బిఆర్ఎస్ పట్టణ మహిళా అధ్యక్షురాలు గంట కళావతి..



పరకాల మే 5(వుదయం ప్రతినిధి): పరకాల మాజీ శాననభ్యులు చల్ల ధర్మారెడ్డి ఆదేశానుసారం పరకాల పట్టణ బి ఆర్ ఎస్ మహిళా అధ్యక్షురాలు గంట కళావతి వరంగల్ పార్లమెంట్ బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి డాక్టర్ సుధీర్ కుమార్ ని భారీ మెజారిటీతో గెలిపించాలని పరకాలలో పలు కాలనీలలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రివర్యులు కేసీఆర్ హయాములో తెలంగాణలో కరువు అనే మాటే లేకుండా రాష్ట్ర ప్రజలందరు

ఆనందోత్సాహాలతో జీవితం సాగించారని తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే కరువు తెచ్చిపెట్టిందని పంట పొలాలకు నీళ్లు లేక తెలంగాణలో కొన్ని ఏరియాలలో తాగడానికి నీళు దొరకక ప్రజలు ఇబ్బంది పాలవుతున్నారని మళ్లీ బి ఆర్ ఎస్ ప్రభుత్వం వస్తేనే మన బతుకులు బాగుపడతాయని తెలంగాణలో రైతు రుణమాఫీ కావాలంటే కాంగ్రెస్ పార్టీని ఓడించాలని పరకాల పట్టణ బిఆర్ఎస్ మహిళా అధ్యక్షురాలు గంట కళావతి అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ ముఖ్యమంత్రి కేసీఆర్ రైతుల కోసం రైతు బంధు రైతు బీమా, మహిళల కోసం కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ లాంటి ఎన్నో సంక్షేమ పథకాలు దేశంలో నే ఏ రాష్ట్రంలో లేనివిధంగా మన రాష్ట్రంలో అమలుపరిచి ప్రజల సంక్షేమం కోసం మహిళా అభ్యున్నతికి కోసం అనేక పథకాలను ప్రవేశపెట్టి మహిళా సంక్షేమం కోసం కృషి చేశారని అన్నారు.
తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రావడంతోనే ఈ సంక్షేమ పథకాలన్నీ బూజు పట్టాయని అన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చేపట్టిన బస్సు యాత్ర తో తెలంగాణ ప్రజలు మళ్ళీ బి ఆర్ ఎస్ పార్టీ మీద చూపిస్తున్న ఆదరాభిమానాలను చూసి తట్టుకోలేక బిజెపి కాంగ్రెస్ పార్టీలు కుట్రపన్ని ఓటమి భయముతో ఎన్నికల కమిషన్ కి ఫిర్యాదు చేసి కెసిఆర్ బస్సు యాత్రని నిషేదింప చేశారు. ఇచ్చిన హామీలను అమలు చేసే దమ్ము లేని కాంగ్రెస్ పార్టీని ఓడించడానికి ప్రజలంతా సిద్ధంగా ఉన్నారని పదేళ్ల బిజెపి పాలనలో తెలంగాణకి ఒరిగింది ఏమీ లేదని తెలంగాణ వాదులు విద్యావంతులు మేధావులు కార్మికులు కర్షకులు రైతన్నలు అందరు ఒక్కసారి ఆలోచించి రైతు పక్షపాతి కెసిఆర్ బలపరిచిన బిఆర్ఎస్ ఎంపి అభ్యర్థి సుధీర్ కుమార్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

# ఇంటింటా ప్రచారం నిర్వహించిన చెన్నమనేని శ్రీనివాస్ రావు



కోరుట్ల మే 05 (వుదయం ప్రతినిధి) కోరుట్ల మండలం అయిలాపూర్ గ్రామంలో గల పోచమ్మ తల్లికి ఆదివారం కొబ్బరికాయ కొట్టి ఇంటింటికి తిరుగుతూ కాంగ్రెస్ ఎన్నికల ప్రచారం కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సొంతం రాజంతో కలిసి నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు సివిఎస్ఆర్ ఫౌండేషన్ అధినేత చేన్నమనేని శ్రీనివాన్ రావు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానం మేరకు ముత్యంపేట చక్కర కర్మాగారం కోసం ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేసి కమిటీ సందర్శన కూడా చేయడం జరిగిందని త్వరలోనే ముత్యంపేట చక్కర కర్మాగారం పునః ప్రారంభం కాబోతుందని కావున రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నిజామాబాద్ పార్లమెంటు అభ్యర్థి తాటిపర్తి జీవన్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని అప్పుడే మన ప్రాంతం మరింత అభివృద్ధి చెందుతుందని కావున జీవన్ రెడ్డి చేతు గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు ఇట్టి ప్రచార కార్యక్రమంలో చేన్నమనేని శ్రీనివాసరావు తో పాటు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు శశిధర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు నగునూరి గంగాధర్ గ్రామ శాఖ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అంజిరెడ్డి యూత్ కాంగ్రెస్ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# మండల స్థాయి బూతు లెవల్ కమిటీ సమావేశం....

**ఎన్నికల్లో ఓడినా గెలిచినా షుగర్ ఫ్యాక్టరీ తెరిపించే బాధ్యత నాదే...**
**కాంగ్రెస్ పార్టీ పార్లమెంటు అభ్యర్థి తాటిపర్తి జీవన్ రెడ్డి**
**జీవన్ రెడ్డి గెలుపు కోసం కార్యకర్తలు సైనికుల పనిచేయాలి...**
**కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు**





కోరుట్ల మే 05 (వుదయం ప్రతినిధి) మల్లాపూర్ మండల కేంద్రంలో మండల స్థాయి బూత్ లెవెల్ కమిటీ సమావేశం ఆదివారం నిర్వహించారు ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా నిజామాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తాటిపర్తి జీవన్ రెడ్డి కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు లు విచ్చేశారు ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో జీవన్ రెడ్డి మాట్లాడుతూ రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో ఓడిన గెలిచిన ముత్యంపేట షుగర్ ఫ్యాక్టరీని తెరిపించే బాధ్యత తనదేనన్నారు గత పార్లమెంట్ ఎన్నికల్లో కవిత ఓటమికి ప్రధాన కారణం ముఖ్యమంత్రి కేసీఆర్ అని అన్నారు ఉమ్మడి రాష్ట్రంలో తాను రోడ్లు భవనాల శాఖ మంత్రిగా ఉన్నప్పుడు నిజామాబాదు నుండి జగిత్యాల వరకు గోదావరిపై నిర్మించిన ఎదురుగట్ల బాదనకుర్తి బోర్నపల్లి వంతెనల ప్రధాన సూత్రధారి తనను అన్నారు రైతుల వ్యతిరేకత గత పార్లమెంటు ఎన్నికల్లో అరవింద్ కు కలిసి వచ్చిందని కానీ గడిచిన ఐదు సంవత్సరాల్లో అరవింద్ చేసిన అభివృద్ధి ఏమీ లేదన్నారు కేవలం దేవుని పేరు చెప్పుకొని ఓట్లు అడగడం తప్ప తన వ్యక్తిగత ఇమేజ్ పై ఓట్లు అడిగే అర్హత ఆయనకు లేదన్నారు పసుపు బోర్డు తీసుకొచ్చానని చెప్తున్నా అరవింద్ అసలు అది ఎక్కడ ఉందో చెప్పాలన్నారు పసుపు కు ధర పెరిగితే తానే పసుపు బోర్డు తీసుకురావడం వల్ల పెరిగింది అనడం విడ్డూరంగా ఉందన్నారు పసుపు దిగుబడి తగ్గడం వల్ల పసుపు ధర పెరిగిందని ఈ విషయం కూడా తెలియని వ్యక్తి ధర్మపురి అరవింద్ అని అన్నారు అనంతరం జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నిజామాబాద్ పార్లమెంటు అభ్యర్థి తాటిపర్తి జీవన్ రెడ్డిని ఎంపీగా గెలిపించడానికి ప్రతి కార్యకర్త సైనికుల పనిచేయాలని కోరారు జీవన్ రెడ్డి గెలిచి కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడితే కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి అవుతారని ఏ గ్రామంలో అధిక మెజార్టీ వస్తుందో ఆ గ్రామాలకు అధిక నిధులు కేటాయించి అభివృద్ధిలో ప్రథమ ప్రాధాన్యత ఉంటుందన్నారు జీవన్ రెడ్డి గెలిస్తే అభివృద్ధికి నిధుల కొరత లేకుండా ఉంటుందని ప్రతి కార్యకర్త జీవన్ రెడ్డి గెలుపు కోసం కృషి చేయాలన్నారు ఈ సమావేశంలో పార్లమెంటు అభ్యర్థి జీవన్ రెడ్డి తో పాటు కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు కిసాన్ కాంగ్రెస్ సెల్ జిల్లా అధ్యక్షులు ఎల్లాల జలపతి రెడ్డి యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు ఎల్లేటి మహిపాల్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు సుజిత్ రావు పుండ్ర శ్రీనివాస్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ఉచిత నేత్ర వైద్య శిబిరం...

**ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్**



జగిత్యాల మే 05 (వుదయం ప్రతినిధి) జగిత్యాల పావని కంటి ఆసుపత్రి ఆపి రోటరీ క్లబ్ జగిత్యాల ఆధ్వర్యంలో జగిత్యాల నియోజకవర్గ పరిసర ప్రాంతాలకు చెందిన నిరుపేదలు 12 మందికి ఉచిత కంటి శస్త్ర చికిత్సలు నిర్వహించిన జగిత్యాల నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ ఈకార్యక్రమంలో డాక్టర్ విజయ్ నాయకులు ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# మహబూబాబాద్ గడ్డ బీఆర్ఎస్ పార్టీ అడ్డ

**బుటకపు గ్యారంటీలతో ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ**
**మాజీ గ్రంధాలయ చైర్మన్ పోరిక గోవిందా నాయక్**



మంగపేట ,మే 05(వుదయం ప్రతినిధి): మంగపేట మండలంలో, బ్రాహ్మణపల్లి, దోమెడ, రాజుపేట, వాడగూడెం, మల్లూర్, నర్సింహాసాగర్, తిమ్మంపేట, కొత్తపేట, బోర్ నర్సాపురం, గ్రామంలో ఒక్క ఎంపీటీసీ పరిధిలో మంగపేట మండల పార్టీ అధ్యక్షులు కుడుముల లక్ష్మినారాయణ, ఆధ్వర్యంలో పార్లమెంట్ ఎన్నికల సమావేశం ఈ సమావేశానికి ముఖ్య అతిథులు సీనియర్ నాయకులు, మాజీ గ్రంధాలయ చైర్మన్ పోరిక గోవింద నాయక్, పాల్గొన్నారు ఇరువురు మాట్లాడుతూ. మోసపూరిత కాంగ్రెస్ పార్టీనీ రైతులు నమ్మొద్దని అన్నారు. రెండు లక్షల రుణమాఫీ చేస్తానని హామీ ఇచ్చి ఇప్పుడు అధికారంలోకి వచ్చిన తరువాత మాట మారుస్తూ పబ్బం గడుపుతు రైతులను మోసం చేస్తున్నారు.సీఎం కేసీఆర్ పాలనలో మండువేసవిలో చెరువులు మత్తడి పోశాయని అన్నారు. ఇప్పుడు కాంగ్రెస్ పాలనలో చుక్కనీరు లేక వెలవెల బోతున్నాయన్నారు, గత ఏడాది వాన కాలంలో సాగుచేసిన వరి క్వింటాకు 500 ఇస్తామని ప్రకటించి అధికారంలోకి వచ్చాక మాట మారుస్తున్నారు రైతులు గమనించాలని అన్నారు, పేదింటి ఆడబిడ్డలకు అండగా ఉండేందుకు సీఎం కేసీఆర్ కళ్యాణ లక్ష 116 రూపాయలు అందిస్తే. లక్షతో పాటు తులం బంగారం ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ ఇప్పటివరకు అమలు చేయలేదని అన్నారు, ఓటు వేసే ముందు తెలంగాణ ప్రజల ఆలోచించాలని అన్నారు. మంగపేట గోదావరి కరకట్టు నిర్మాణం కోసం మాలోత్ కవిత ముందుండి పర్మిషన్ తీసుకొచ్చారు ప్రజలు గమనించాలని అన్నారు. ప్రతి కార్యకర్త ఒక సైనికుల పనిచేసి మన ఆడబిడ్డ అయినా మాలోత్ కవితక్క భారీ మెజార్టీతో గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి గుండేటి రాజుయాదవ్, పిఎసిఎస్ చైర్మన్ తోట రమేష్, మండల ఉపాధ్యక్షులు యడ్లపల్లి నరసింహారావు, వైస్ చైర్మన్ కాడబోయిన నరేందర్, జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి బడిశా నాగరమేష్, మల్లూర్ దేవస్థాన చైర్మన్ నూతిలాకంటి ముకుందాం, పిఎసిఎస్ డైరెక్టర్ బాబురావు, నర్రా శ్రీధర్, మండలం నాయకులు కర్రీ శ్యాంబాబు. మాలికంట శంకర్, చిలకమర్రి రాజేందర్, కోరం సంతోష్, చిట్టీమల్ల సమ్మయ్య, యర్రంగాని మోహన్ రావు, కొమరం రాంమూర్తి, చల్లగురుగుల తిరుపతి, తోలెం నర్సింహారావు, గాదె శ్రీనివాస్ చారి, మంచాల నాగేందర్, వెంకట నారాయణ, చిన్నపెల్లి వెంకన్న, గౌస్, సుకుమార్, నిమ్మగడ్డ ప్రవీణ్, పూజారి శ్రీనివాస్, చిట్టిబాబు, కర్రీ శ్రీను, కోరం వెంకటేశ్వర్లు, నర్రా కిషోర్ ,మహిళా



నాయకురాలు కొమరం ధనలక్ష్మి, సరోజన, గ్రామం కమిటీ అధ్యక్షులు, రూప భద్రయ్య, పాండ శ్రీనివాస్, లక్ష్మయ్య, రొడ్డ సుదర్శన్, పుల్లారావు, చదలావాడ సాంబశివరావు, గరికపల్లి నర్సింహా రావు, మునిగాలు సాంబులు, సోయం ఈశ్వర్, ఉడుగుల శ్రీనివాస్ యాదవ్, కొప్పుల మాణిక్యం, యాగ్గడి అర్జున్, పొదెం రాంబాబు, ముసలయ్య, రాయసాహెబ్, హుసేన్, వేణు యాదవ్, మాడి శోభన్, గోపాల్ ,నర్సింహరావు, సోషల్ మీడియా వారియర్స్ గుడివాడ శ్రీహరి, బొడ ప్రసాద్, బియ్యని శ్రీను, నవీన్,మునిగల నరేష్,గుండారపు పూర్ణ, గౌని రమేష్, పూజారి సతీష్, పూసల నర్సింహారావు, మూగల రాము, గణేష్, మూగల రమేష్, ప్రశాంత్, తదితరులు పాలుగోన్నారు.

# నేతకానీ కార్పొరేషన్ ఏర్పాటు హర్షనీయం

జయశంకర్ భూపాలపల్లి మే 5(వుదయం ప్రతినిధి):నేతకానీ కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని ప్రకటించడం హర్షనీయం అని నేతకానీ యువజన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజబాబు నేత ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు మే మూడవ తేదీ నాడు ధర్మ పురి జన జాతర సభలో నేతకానీ కార్పొరేషన్ ఏర్పాటు చేస్తునట్టు బహిరంగగా ప్రకటించిన ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి కి నేతకానీ కార్పొరేషన్ ఏర్పాటుకు సహకరించిన ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి, మంథని శాసన సభ్యులు శ్రీధర్ బాబు కి, చెన్నూర్ శాసన సభ్యులు వివేకానంద కి నేతకానీ యువజన విభాగం తరుపున నేతకానీ సామాజిక వర్గం తరుపున ప్రతేక ధన్యవాదములు తెలిపారు నేతకానీ సమాజానికి న్యాయం జరగాలి అని నేతకానీ సమాజానికి రాజధాని నగరంలో నేతకానీ భవన్ ఏర్పాటు చేసి నేతకానీ సమాజానకి ఆత్మ గౌరవం దక్కేల కాంగ్రెస్ పార్టీ వ్యవహరిస్తుందని యావత్ తెలంగాణ రాష్ట్ర నేతకానీ సామాజిక వర్గం కాంగ్రెస్ పార్టీ కి లోక్ సభ ఎన్నికల్లో ఓటు వేసి భారీ మెజారిటీ తో గెలిపిస్తామని తెలిపారు.

# లింబయ్య మృతదేహానికి నివాళు లర్పించిన జువ్వాడి కృష్ణారావు



కోరుట్ల మే 05 (వుదయం ప్రతినిధి) కోరుట్ల మండలం యూసుఫ్ నగర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ముక్కెర లింబాద్రి పెద్దనాన్న ముక్కెర పెద్ద లింబయ్య మృతి చెందగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దువ్వాడ కృష్ణారావు ఆదివారం గ్రామంలోని వారి నివాసానికి వెళ్లి ఆయన మృతదేహానికి నివాళులర్పించారు ఈ పరామర్శలో జువ్వాడి కృష్ణారావు తోపాటు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరమాల సత్యనారాయణ సురేష్ గౌడ్ ముక్కిర లింబాద్రి తదితరులు పాల్గొన్నారు

# వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గం. ఎంపీ కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ కావ్యను అత్యధిక మెజారిటీతో గెలిపించాలి.

ధర్మసాగర్ వుదయం ప్రతినిధి 2024 ఆదివారం 05స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గం ధర్మసాగర్ మండలంలోని పెద్ద పెండ్యాల, మల్లక్ పల్లి, ధర్మపురం, కరుణాపురం, తాటికాయల, రాయగూడెం, కాషాగూడెం గ్రామాల ప్రజలు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో నిర్వహించిన స్ట్రీట్ కార్నర్ సమావేశంలో స్టేషన్ ఘనపూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరి టీపీసీసీ ప్రధాన కార్యదర్శి సింగపురం ఇందిర తో కలసి వరంగల్ పార్లమెంట్ నియెాజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్య పాల్గొన్నారు.శాసనసభ్యులు కడియం శ్రీహరి కామెంట్స్. వర్ధన్నపేటలో చెల్లని రూపాయి వరంగల్ పార్లమెంట్ ఎన్నికల్లో ఎట్లా చెల్లుతుంది. రాష్ట్ర ప్రజలు సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి గార్ల నాయకత్వాన్ని ఆశీర్వదించి బీఆర్ఎస్ ను బొంద పెట్టారు. సాక్షాత్తు ముఖ్యమంత్రి గారే కడియం శ్రీహరి అనుభవం కావాలి అని కాంగ్రెస్ లోకి ఆహ్వానించినట్లు వారు మొన్న సభలో తెలిపారు. ముఖ్యమంత్రి పిలుపు మేరకు, కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నియోజకవర్గ అభివృద్ధి కోసమే కాంగ్రెస్ పార్టీలోకి వచ్చాను. బీఆర్ఎస్ ప్రభుత్వం ఓడిపోయాక కేసీఆర్ కుటుంబం చేసిన అవినీతి ఒక్కొక్కటి బయటకు వస్తున్నాయి. క్కర్ కేసులో కవిత ఇరుక్కుని తెలంగాణ పరువు తీసింది. శాసనసభ ఎన్నికల్లో నన్ను నమ్మి ఓట్లు వేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు. అనేక సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ జెండా మోసిన కాంగ్రెస్ నాయకులకే ఇందిరమ్మ ఇండ్లల్లో, పదవుల్లో, ప్రభుత్వ పథకాల్లో, ఇతర పనుల్లో ప్రాధాన్యత ఉంటుంది. గత ఎమ్మెల్యే ఈ నియోజకవర్గ అభివృద్ధికి ఎం చేయలేదు. పనులు, పదవులు, దళిత బంధు అమ్ముకున్నాడు. నేను నిజాయితీగా ఉండి పేదవాళ్లకు







సహాయం చేస్తాను. పెద్ద పెండ్యాల అభివృద్ధికి కృషి చేస్తాను. పెద్దపెండ్యాలకు ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పిస్తాను. ఆరు నెలల్లో సాగు నీరు అందిస్తాను. భూ కబ్జా రాయుడు అరూరి రమేష్ వస్తే మన బతుకులు ఆగమే. ఎంపీగా డాక్టర్ కడియం కావ్యను గెలిపిస్తే నియోజకవర్గ అభివృద్ధికి ఎక్కువ నిధులు తెచ్చుకునే అవకాశం ఉంటుంది. విభజన చట్టంలో ఇచ్చిన హామీలు ఏ ఒక్కటి కేంద్ర బీజేపీ నెరవేర్చలేదు. మళ్ళీ ఇప్పుడు ఏం ముఖం పెట్టుకొని బిజెపి ఓట్లు అడుగుతుంది. 30 సంవత్సరాలుగా నన్ను స్టేషన్ ఘనపూర్ ప్రజలు ఆశీర్వదించి ఆదరిస్తున్నారు. ఇప్పుడు కడియం కావ్యని మీ ఇంటి బిడ్డగా ఆశీర్వదించి కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరుతున్న.పిసిసి ప్రధాన కార్యదర్శి సింగపురం ఇందిర కామెంట్స్. నియోజకవర్గ అభివృద్ధికి కడియం శ్రీహరి ని మనస్ఫూర్తిగా ఆహ్వానించాను. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ప్రథమ స్థానం కల్పించాలి. కేంద్రంలో రాహుల్ గాంధీ ప్రధాని కావాలంటే కడియం కావ్యని గెలిపించాలి. పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోనీ నియోజకవర్గాలలో అత్యధిక మెజారిటీ స్టేషన్ ఘనపూర్ నుండి ఉండాలి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ఘనపూర్ పవర్ ఏంటో చూపించాలి . డా.కడియం కావ్య కామెంట్స్. రాజ్యాంగానికి – రాక్షసత్వానికి జరుగుతున్న ఎన్నికలు ఇవి. రాజ్యాంగాన్ని రద్దు చేస్తాం రిజర్వేషన్లు రద్దు చేస్తాం అంటున్న రాక్షసుడు నరేంద్ర మోడీ. ఈ ఎన్నికల్లో బీజేపీ ప్రజలు బుద్ధి చెప్పాలి. ఎస్సీలు, క్రిస్టియన్ లు, ముస్లిం లు, మహిళలు అంటే మోడీకి గిట్టదు. రైతు వ్యతిరేక చర్యలకు పాల్పడిన మోదీ ప్రభుత్వం.. కార్పొరేట్ కంపెనీలకు మాత్రం దేశ సంపదను దోచిపెట్టింది. వరంగల్ అభివృద్ధికి మోడీ చేసింది ఏమీ లేదు. కోతికి కొబ్బరి చిప్ప దొరికినట్టు రాజయ్య ఇష్టం వచ్చినట్లు ఎగురుతున్నారు. మతిభ్రమించి ఇష్టం వచ్చిన వ్యాఖ్యలు చేస్తున్నారు. మీ ఇంటి ఆడబిడ్డగా నన్ను ఆశీర్వదించి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరుతున్నాను.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలకు సముచిత స్థానం కల్పించింది మోడీ

నారాయణపేట జిల్లా మే05(వుదయం ప్రతినిధి) దేశంలోనే అన్ని రంగాల్లో మహిళ లకు 33 శాతం తో పార్లమెంట్ లో బిల్లు పెట్టి మహిళలకు పెద్ద పీఠ వేసింది మోది ప్రభుత్వం అని బిజెపి మహిళా మోర్చా అధ్యక్షురాలు లక్ష్మి శ్యాంసుందర్ గౌడ్ అన్నారు. మండలంలోని లింగంపల్లి గ్రామంలో ఆదివారం బిజెపి ఇంటింటి ప్రచార కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పేద మహిళలకు ఉచిత గ్యాస్ కనెక్షన్ల తోపాటు మరుగు దొడ్లు రేషన్ బియ్యం మంజూరు చేసిన ఘనత మోది దె నని అన్నారు. ఈ కార్యక్రమంలో సుజాత మండల ప్రధాన కార్యదర్శి భీంష న్ జోషి. బూత్ అధ్యక్షులు రాందాస్ నాయక్..కృష్ణ .ఎన్ ఎల్లప్ప సోషల్ మీడియా కన్వీనర్ రాజు. విజయ్. వెంకటేష్. ఎల్లాగౌడ్. కార్యకర్తలు మహిళ లు పాల్గొన్నారు.

# బహుజనులకు పెద్దపీట వేసిన భారతీయ జనతా పార్టీకి సంపూర్ణ మద్దతు : గొంగళ్ల రంజిత్ కుమార్



గద్వాల వే 5 (వుదయం ప్రతినిధి)బహుజనులకు పెద్దపీట వేసిన భారతీయ జనతా పార్టీ కి పార్లమెంట్ ఎన్నికల్లో నాగర్ కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థి భరత్ ప్రసాద్ నడిగడ్డ హక్కుల పోరాట సమితి తరపున సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్లు కన్వీనర్ రంజిత్ కుమార్ తెలిపారు. ఆదివారం సమితి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రంజిత్ కుమార్ తో పాటు ఎంపీ అభ్యర్థి భరత్ ప్రసాద్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు రామచంద్రారెడ్డి, మాజీ మున్సిపల్ చైర్పర్సన్ అక్కల రమాదేవి, బుచ్చిబాబు తదితరులు సమావేశం లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రంజిత్ కుమార్ మాట్లాడుతూ నడిగడ్డ హక్కుల పోరాట సమితి ప్రజల,రైతుల సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తు నడిగడ్డ అభివృద్ధి కోసం రాజీలేని పోరాటం చేస్తున్నామని ఆయన తెలిపారు. బడుగు, బలహీన వర్గాలకు పెద్దపీట వేసిన బిజెపి పార్టీ కి తాము కలిసి పని చేయడానికి సిద్ధంగా ఉన్నామని అందుకోసమే బీజేపీ నాగర్ కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థి భరత్ ప్రసాద్ కు సంపూర్ణ మద్దతు తెలిపేందుకు ముందుకు రావడం జరిగిందని ఆయన అన్నారు. తమ చేసే ఉద్యమాలకు బీజేపీ పార్టీ కూడా కలిసి పని చేయడానికి ముందుకు రావడం తో కలిసి పనిచేయడానికి ఇరువురం అంగీకారం తెలపడం జరిగిందని తెలిపారు. బీజేపీ పార్టీ పార్లమెంట్ ఎన్నికల్లో నలుగురు బీసీలకు అవకాశం ఇచ్చిందని బహుజన వాదాన్ని కోరుకునే నడిగడ్డ హక్కుల పోరాట సమితి బేషరతుగా బీజేపీకి మద్దతు ఇస్తున్నట్లు ఆయన తెలిపారు. అనంతరం నాగర్ కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థి భరత్ ప్రసాద్ మాట్లాడుతూ నరేంద్ర మోడీ నాయకత్వంలో యువతకు పెద్దపీట వేశారని తనకు ఎంపీ టికెట్ ఇచ్చి పోటీలో నిలిపారని అని తెలిపారు. ప్రపంచంలో భారత దేశ శక్తిని నరేంద్ర మోడీ గుర్తింపు తెచ్చారని, జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ 400 సీట్లు గెలిస్తే ప్రపంచ దేశం లో భారత్ నెంబర్ వన్ స్థానందక్కించుకొంటుందని ఆయన తెలిపారు. నడిగడ్డ అభివృద్ధి చెందాలంటే బీజేపీ గెలుపుతోనే సాధ్యమని ఆయన అన్నారు.

# ఊరుకొండ మండలంలో ఇంటింటి ప్రచార భాగంగా డీకే అరుణ ప్రెస్ మీట్



ఊరుకొండ ,మే 05(వుదయం ప్రతినిధి): డీకే అరుణ భారీ మెజార్టీతో గెలిపించుకునే బాధ్యత మన అందరిదీ బీజేపీ నాయకుడు ముచ్చర్ల జనార్దన్ రెడ్డి పాలమూరు అభివృద్ధి కావాలంటే డీకే అరుణ గెలుపు అభివృద్ధికి మలుపు బీజేపీజాతీయఉపాధ్యక్షురాలు డీకే అరుణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై తీవ్రమైన విమర్శలు చేశారు. ముఖ్యమంత్రి మాట్లాడే మాటలు సీఎం హోదాలో మాట్లాడినట్లు లేదని.. ఇంకా ప్రతిపక్షంలోనే ఉన్నట్లు.ఒక పక్క పెద్దన్న అంటూనే ఆ మరుసటి రోజే మోదీ – కేడీ అంటున్నారని విమర్శించారు. ఇది ఆయన కుసంస్కారానికి నిదర్శనమని డీకే అరుణ ఆక్షేపించారు. కాంగ్రెస్ లో రేవంతే మరో ఏక్ నాథ్ షిండే అవ్వొచ్చు అనే విమర్శలు వస్తున్నాయి. గతంలో కేసీఆర్ కూడా అహంకారపూరిత మాటలు మాట్లాడి ఇప్పుడు ఎక్కడున్నారో చూసాం. బీఆరెస్, బీజేపీ ఒక్కటే అంటూ తప్పుడు ప్రచారం చేసి అధికారంలోకి వచ్చింది, మీకు గుర్తులేదా? 60 ఏళ్ళు అధికారంలో ఉండి కాంగ్రెస్ పార్టీ ఏం చేసిందో చెప్పాలి. అధికారంలోకి వచ్చిన వెంటనే గ్రామీణ మహిళలకు మరుగుదొడ్లు కట్టించి ఇచ్చాము. రేవంత్ కు దమ్ముంటే ఇచ్చిన అరు గ్యారంటీలు అమలు చేసి చూపండి. మోదీ గురించి మాట్లాడే నైతిక హక్కు రేవంత్ రెడ్డికి లేదు. అధికారంలోకి వచ్చి మూడు నెలలు అయిందో లేదో అప్పుడే అహంకారం వచ్చిందా? మోదీ ప్రభుత్వంపై దుష్ప్రచారం



చేస్తే మైలేజీ వస్తుంది అనుకుంటున్నావేమో ఖబర్ధార్ రేవంత్ రెడ్డి. నోటికొచ్చినట్లు మాట్లాడితే వెంటపడి తరిమేస్తాం.
మొన్న మోదీని కలిసిన అపవాదాన్నితొలగించుకునేందుకు రాజకీయ విమర్శలు చేస్తే చూస్తూ ఊరుకోం. సీఎం రేవంత్ రెడ్డి, వాళ్ల పార్టీ అభ్యర్థి ఇద్దరు నాగర్ కర్నూల్ పార్లమెంట్ వాసులే. ఇక్కడికొచ్చి నోటికొచ్చినట్లు మాట్లాడితే ప్రజలే బుద్ధి చెప్తారు" అని డీకే అరుణ మాట్లాడారు.

నామీద విమర్శలు చేస్తే ఆకాశం వైపు ఉమ్మేసినట్లే. ? మా ప్రగతి. గత పదేళ్లలో భారత ఆర్థిక ప్రగతి కళ్ళకు కనడపడటం లేదా? ప్రపంచమే మోదీవైపు చూస్తుంటే ఓర్చుకోలేక పోతున్నారా. తెలంగాణలో 12 పార్లమెంట్ స్థానాలు బరాబర్ గెలుస్తాం. నిరుపేదలకు కనీసం రేషన్ కార్డులుకూడా ఇవ్వని చెతకాని ప్రభుత్వాలు మీవి. కేంద్రంలో ఉన్నది మోదీ సర్కార్ షేర్.. ప్రజారంజకపాలన అంటే మాది. మరి 60 ఏళ్ళు అధికారంలో ఉండి మీరు ఏం చేసారో చెప్పాలి..? చిల్లర మాటలు మాట్లాడితే తస్మాత్ జాగ్రత్త ఖబర్ధార్" అని డీకే అరుణ హెచ్చరించారు.

# కార్మిక వాడలలో బిజెపి బైక్ ర్యాలీ

**-మరోసారి మోడీని ప్రధాని చేయడం మన అందరి బాధ్యత**
**-బిజెపి పార్లమెంట్ అభ్యర్థి గోమాస**





రామకృష్ణాపూర్ /మే 05(వుదయం ప్రతినిధి)క్యాతన్ పల్లి మున్సిపాలిటీలో రామకృష్ణాపూర్ బిజెపి పట్టణ అధ్యక్షుడు వేముల అశోక్ ఆధ్వర్యంలో బిజెపి పెద్దపల్లి ఎంపి అభ్యర్థి గొమాస శ్రీనివాస్,మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు వెరబెల్లి రఘునాథ్,జిల్లా కార్యదర్శి దుర్గం అశోక్ ఏరియా హాస్పిటల్ నుండి నాగార్జున క్వార్టర్స్,బిజోన్ సెంటర్,రాజీవ్ చౌక్,భగత్ సింగ్ నగర్,సూపర్ బజార్,కాకతీయ కాలనీ రామాలయం మీదుగా మందమర్రి వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు.అనంతరం గొమాస శ్రీనివాస్ మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోడీ ని ప్రధానమంత్రిగా చేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందని,వివేక్ వెంకటస్వామి కుటుంబ పాలనలో ఇంతవరకు చెన్నూరు నియోజకవర్గంలో ఎవరు బాగుపడింది లేదని,ఇప్పటికైనా సింగరేణి కార్మికులు,ప్రజలు ఈ విషయాన్ని గుర్తించి రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో తనను గెలిపించాలని అన్నారు.బిజెపి గెలిస్తే సింగరేణి కార్మికులకు ఇన్కమ్ టాక్స్ రద్దు చేస్తామని,ఇంజనీరింగ్ కాలేజీ నిర్మిస్తామని హామీ ఇచ్చారు.నరేంద్ర మోడీ ప్రధానమంత్రి అయితే యువకులకు,కార్మికులకు సరైన న్యాయం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ నాయకులు ప్రధాన కార్యదర్శులు చారి,సత్యనారాయణ,ఎేణుగోపాల్,ధనుసింగ్,శ్రీనివాస్,సాయికృష్ణ,మహిళా మోర్చా జిల్లా ఉపాధ్యక్షురాలు వేముల సరస్వతి,పట్టణ అధ్యక్షురాలు పాకాల శ్రీలత తదితరులు పాల్గొన్నారు

# స్టేట్ సైనిక స్కూల్ కు చెడుపాక సొటేర్ ఎంపిక..



రాయపర్తి వే 5 (వుదయం ప్రతినిధి): మండలంలోని ఆర్ అండ్ ఆర్ కాలనీ చెందిన చెడుపాక వీరయ్య –రేణుక కుమారుడు సొటెర్ స్టేట్ సైనిక స్కూల్ కి ఎంపిక అయ్యాడు. మార్చి 10న నిర్వహించిన కామన్ ఎంట్రెన్స్ లో ఉత్తమ మార్కులు సాధించి ప్రతిభ కనబరిచారు .ఆ తర్వాత మార్చి 22న కరీంనగర్లో నిర్వహించిన ఈవెంట్స్ హాజరయ్యారు. రిటర్న్ టెస్ట్ ఫిజికల్ టెస్ట్ పరీక్షలు కూడా ప్రతిభ చాటి స్టేట్ సైనికు స్కూల్లో కరీంనగర్ కు ఎంపికయ్యారు.ఇప్పుడు స్టేట్ సైనిక్ స్కూల్ కు ఎంపిక కావడంతో సోటేర్ కరీంనగర్ లోని రుక్మాపూర్ స్టేట్ సైనిక స్కూల్లో ఆరో తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు చదవన్నున్నాడు. తల్లిదండ్రులు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

# వేసవి శిక్షణ శిబిరం కేటాయింపులో నిర్లక్ష్యం వహిస్తున్న డివైఎస్ఓ

**– నేటికీ హాకీ క్రీడా వేసవి శిక్షణ శిబిరం ప్రారంభించని వైనం**
**– సీనియర్ హాకీ ప్లేయర్ శివరాం**

హనుమకొండ, మే 05(వుదయం ప్రతినిధి) : రాజకీయ అండదండ లేనిదే వేసవి శిక్షణ శిబిరం కేటాయించబడదు అనేది మరోసారి హాకీ క్రీడా లో రుజువైందని హన్మకొండకు చెందిన సీనియర్ హాకీ ప్లేయర్ శివరాం అన్నారు. ఆదివారం రోజున శివరాం మాట్లాడుతూ ప్రతి సంవత్సరం వేసవి శిక్షణ శిబిరాలు నిర్వహించినట్లుగానే ఈ సంవత్సరం కూడా నిర్వహించనున్నాం ఏప్రిల్ 25 లోపు దరఖాస్తు చేసుకున్న వారికి అవకాశం కల్పిస్తామని డివైఎస్ఓ అశోక్ తెలపడంతో దరఖాస్తు చేసుకున్నాం కానీ ఈనెల 1న ప్రారంభం కావాల్సిన హాకీ క్రీడా వేసవి శిక్షణ శిబిరం ఇప్పటివరకు అనుమతి ఇవ్వకుండా అశోక్ నిర్లక్ష్యం వహిస్తున్నారని అన్నారు. దరఖాస్తు చేసుకున్న కోచ్ లు ప్రశ్నిస్తే తనదైన రీతిలో ఇష్టం వచ్చినట్లు సమాధానం చెబుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా జాతీయ క్రీడను ప్రోత్సహించడంలో భాగంగా జిల్లా కలెక్టర్ చొరవ తీసుకొని సమీక్ష జరిపి వెంటనే శిక్షణ శిబిరాన్ని ఏర్పాటు చేయాలని కోరారు.

# వైద్య నిర్లక్ష్యంతో వ్యక్తి మృతి...?

## మృతికి వైద్యుల నిర్లక్ష్యమే కారణమంటూ బంధువుల ఆందోళన...?

## ఆస్పత్రి ఫర్నిచర్ అద్దాల ధ్వంసం...?






కోరుట్ల మే 05 (వుదయం ప్రతినిధి) కోరుట్ల ప్రభుత్వాసుపత్రిలో వైద్యులు అందుబాటులేక వ్యక్తి మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది మృతుని బంధువులు తెలిపిన వివరాల ప్రకారం కోరుట్ల పట్టణానికి చెందిన ముజ్జు అనే వ్యక్తి చికిత్స నిమిత్తం కోరుట్ల ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకురాగా సకాలంలో డాక్టర్లు అందుబాటులో లేక ముజ్జు మృతి చెందాడని బంధువులు ఆరోపించారు వైద్యులు అందుబాటు లేకనే చనిపోయాడు అంటూ ఆసుపత్రిలో బంధువులు ఆందోళన చేశారు ఆసుపత్రి అద్దాలను ఫర్నిచర్ ను ధ్వంసం చేశారు ప్రభుత్వం ఓవైపు వైద్య సేవలు సామాన్యులకు అందించాలని చెబుతుంటే వైద్యులు మాత్రం ఆసుపత్రికి వచ్చిన రోగులకు అందుబాటులో లేకపోవడంతో ప్రజలు మండిపడుతున్నారు ఇప్పటికైనా ఉన్నతాధికారులు సమయపాలన పాటించాలని వైద్యులపై కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని ప్రజలు కోరుతున్నారు.

# నేరు లేక ఎండి రాలుతున్న కాయ.

## ఏప్రిల్ రావాల్సిన కాయ మేలో వచ్చింది.

## మార్కెట్కు పోతే తక్కువ ధరకు అమ్ముకోవాల్సిన పరిస్థితి.





నర్సంపేట ,మే 05(వుదయం ప్రతినిధి): నర్సంపేట డివిజన్లోని రుద్రగూడెం గ్రామానికి చెందిన ఈర్ల నాగరాజు సరిత దంపతులు అనేక సంవత్సరాలుగా మామిడి తోటలను కవులుకు తీసుకొని కవులు రైతు ప్రతి సంవత్సరం లాగా ఈ సంవత్సరం కూడా మామిడి తోటలను కౌలుకు తీసుకొని తన జీవనాన్ని కొనసాగిస్తున్నాడు. కానీ ఈ సంవత్సరం మొదట అధిక వర్షపాతంతో ఏప్రిల్ లో రావాల్సిన దిగుబడి మే నెలకు రావడం, మే నెలలో నీరు లేక చెట్లు ఎండిపోతూ దిగుబడి తగ్గడం రైతుకు ఎన్నో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఇలాంటి పరిస్థితులలో దిగుబడి తగ్గి మార్కెట్ కి వెళ్తే సరైన ధర రాకా కూలి కూడా గిట్టుబాటు కావడం లేదని రైతు ఆందోళన చెందుతున్నారు. మామిడి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని తీసుకొచ్చిన అప్పులు తీరలేని పరిస్థితిలో ఉన్నామని రైతుల ఆందోళన చెందుతున్నారు. మామిడి రైతు నాగరాజు సరిత ల ఆందోళన ప్రభుత్వం పర్యవేక్షించి మామిడి రైతులను ఆదుకోవాల్సిందిగా కోరుచున్నారు.

# కడియం కావ్య గెలుపు కోసం కాంగ్రెస్ కార్యకర్తల ప్రచారం:

నడి కూడ మే 5 (వుదయం ప్రతినిధి ):దేశ అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం అవుతుందని నడికూడ మండలంలోని పులిగిల్ల గ్రామంలో పార్టీ మండల అధ్యక్షుడు బుర్ర దేవేందర్ కార్యకర్తలతో కలిసి ఇంటింటి ప్రచారం చేశారు బిజెపి పార్టీ మతపరమైన భావోద్వేగాలను రెచ్చగొట్టి గెలుపొందాలని చూస్తుందని అదేవిధంగా బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వస్తే రిజర్వేషన్లు కూడా రద్దు చేస్తామని చూస్తున్నారు కాబట్టి వరంగల్ పార్లమెంటు కాంగ్రెస్ అభ్యర్థి అయిన మన కడియం కావ్య గారిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఇంటింటికి ప్రచారం నిర్వహించారు ఈ కార్యక్రమంలో మహిళా అధ్యక్షురాలు భోగం కమల ,నాయకులు మల్లారెడ్డి ,కోడెపాక కరుణాకర్ ,ఆయా గ్రామాల కమిటీ అధ్యక్షులు, మరియు కార్యదర్శులు ప్రజాప్రతినిధులు ,ఎంపీటీసీలు బూత్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# అనుమానిత వ్యక్తులు కనిపిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలి

## నారాయణపేట జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్




నారాయణపేట జిల్లా మే05(వుదయం ప్రతినిధి) అనుమానిత వ్యక్తులు కనిపిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలి అని నారాయణపేట జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఒక ప్రకటనలో తెలిపారు. నారాయణపేట జిల్లా పరిధిలో దొంగతనాల నిర్మూలన గురించి పోలీస్ పెట్రోలింగ్ పెంచడం జరిగింది అని, గ్రామాలలో, పట్టణ కేంద్రంలోని కాలనీలలో ఎవరైనా కొత్త వ్యక్తులు వచ్చిన అనుమానిత వ్యక్తులు కనిపించిన వెంటనే పోలీస్ వారికి డయల్ 100 లేదా 24ㅤ7 పోలీసు కంట్రోల్ రూమ్ నెంబర్ కు 8712670399 లేదా సంబంధిత లోకల్ పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఎస్పీ తెలిపారు. పోలీస్ స్టేషన్ల పరిధిలో పూర్తిస్థాయి పెట్రోలింగ్ పెంచడం జరిగిందని పెట్రో కార్ పెట్రోలింగ్, బ్లూ కోట్స్ పెట్రోలింగ్, అలాగే మఫ్టీలో పోలీసులను, టాస్క్ ఫోర్స్ పోలీసుల ద్వారా నిరంతరం నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని ఎస్పీ తెలిపారు. దొంగతనాల నిర్మూలనకు పూర్తిస్థాయి చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు. పాత నేరస్తుల పై నిఘా ఏర్పాటు చేసి ప్రతిరోజు వారిని తనిఖీ నిర్వహించడం జరుగుతుందని, ప్రజలు ఎవరైనా గ్రామాలలో ఎక్కువ రోజులు ఇండ్లకు తాళం వేసి టూర్లు లేదా బంధువుల ఊర్లకు వెళ్లినచో సంబంధిత లోకల్ పోలీస్ స్టేషన్ లో సమాచారం ఇవ్వాలని ఆయ ఏరియాల్లో ప్రత్యేకంగా నిఘా ఏర్పాటు చేసి పోలీస్ పెట్రోలింగ్ ఏర్పాటు చేయడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు. గ్రామాలలో ప్రజలు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకుంటే దొంగతనాలు చేయడానికి భయపడతారని, అసాంఘిక కార్యకలాపాలు నిర్మూలించడానికి అవకాశం ఉంటుంది, ప్రతి గ్రామంలో ప్రజలు సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ఎస్పీ కోరారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం లోనే నేతకాని ప్రజలకు అరుదైన గౌరవం దక్కుతుంది

## నేతకాని యువజన సంఘం జాతీయ నాయకుడు గోమాస సచిన్



జయశంకర్ భూపాలపల్లి మే 5(వుదయం ప్రతినిధి) కాంగ్రెస్ ప్రభుత్వం లోనే నేతకాని ప్రజలకు అరుదైన గౌరవం దక్కుతుందని యూత్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు నేతకాని యువజన సంఘం జాతీయ నాయకుడు గోమాస సచిన్ అన్నారు ఆదివారం ఆయన వుదయం ప్రతినిధితో మాట్లాడుతూ స్వరాష్ట్రం ఏర్పడిన గత టీఆర్ఎస్ ప్రభుత్వంలో నేతకాని ప్రజలకు గౌరవం దక్కలేదని నేతకాని ప్రజల ఓట్లను రాజకీయంగానే వాడుకున్నారని నేతకాని ప్రజలకు సమూచిత స్థానం కల్పించలేదని గత పాలకుల తీరుపై ఆరోపించారు తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన కొన్ని నెలల్లోనే ఇచ్చిన హామీలను అమలుపరుస్తూనే అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ ఫలాలు అందే విధంగా కాంగ్రెస్ పార్టీలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఐటీ శాఖ మంత్రి దుద్దిల శ్రీధర్ బాబు తో పాటు రాష్ట్ర మంత్రి వర్గం అహర్నిశలు కృషి చేస్తుందని అన్నారు దానిలో భాగంగానే రాష్ట్ర ముఖ్యమంత్రి నేతకానీ కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని ప్రకటించడం హర్షనీయం అని పేర్కొన్నారు మే మూడవ తేదీ నాడు ధర్మ పురి జన జాతర సభలో నేతకానీ కార్పొరేషన్ ఏర్పాటు చేస్తునట్టు బహిరంగంగా ప్రకటించిన ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి కి నేతకానీ కార్పొరేషన్ ఏర్పాటుకు సహకరించిన ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి, మంథని శాసన సభ్యులు శ్రీధర్ బాబు కి, చెన్నూర్ శాసన సభ్యులు వివేకానంద కి రాష్ట్రంలోని నేతకానీ సామాజిక వర్గం తరుపున ప్రతేక కృతజ్ఞతతో పాటు ధన్యవాదములు తెలిపారు నేతకానీ సమాజానికి న్యాయం జరగాలి అని నేతకానీ సమాజానికి రాజధాని నగరంలో నేతకానీ భవన్ ఏర్పాటు చేసి నేతకానీ సమాజానకి ఆత్మ గౌరవం దక్కేల కాంగ్రెస్ పార్టీ వ్యవహరిస్తుందని తెలిపారు యావత్ తెలంగాణ రాష్ట్ర నేతకానీ సామాజిక వర్గం కాంగ్రెస్ పార్టీ కి లోక్ సభ ఎన్నికల్లో ఓటు వేసి భారీ మెజారిటీ తో గెలిపించుకునే బాధ్యత నేతకాని ప్రజలపై ఉందని అన్నారు మే 13వ తేదీన జరిగే పార్లమెంటు ఎన్నికల్లో పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలోని నేతకాని సామాజిక వర్గ ప్రజలందరూ అధిక సంఖ్యలో గడ్డం వంశీకృష్ణకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించుకొని నేతకాని సామాజిక వర్గ ప్రజల అభివృద్ధికి బాటలు వేసుకుందామని నేతకాని సామాజిక వర్గ ప్రజలకు పిలుపునిచ్చారు.

# బిఎస్పీ నుండి బీఆర్ఎస్ లో చేరికలు





అలంపూర్ మే 5 (వుదయం ప్రతినిధి) నాగర్ కర్నూల్ పార్లమెంట్ సన్నాహక సమావేశం వడ్డేపల్లి, రాజోలి మండలాలకు శాంతినగర్ పట్టణంలోని భవాని ఫంక్షన్ హాల్ లో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి, అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు ముఖ్య అతిదులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాజోలి, వడ్డేపల్లి మండలాల నుండి రవిచందర్, లక్ష్మన్న, వెంకటేష్ ఆధ్వర్యంలో రెండు మండలాల ముఖ్య కార్యకర్తలు ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి, ఎమ్మెల్యే విజయుడు ఆధ్వర్యంలో బిఎస్పీ నుండి బిఆరెఎస్ పార్టీలోచేరారు. ఉండవెల్లి మండలం ప్రభుదాస్, మాన పాడు మండలం రామ్ ప్రసాద్ రెడ్డి, ఇటిక్యాల మండలం యువరాజ్, ఐజ మండలం మధు గౌడ్ ల ఆధ్వర్యంలో గ్రామాలలోని ముఖ్యమైన కార్యకర్తలు బిఎస్పీ నుండి బిఆర్ఎస్ పార్టీ కండువా కప్పుకొని పార్టీలో చేరారు. నాగర్ కర్నూల్ పార్లమెంట్ నుండి డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ని గెలిపించే దిశగా వారు పార్టీలో చేరామని తెలియజేశారు. కెసిఆర్ అధికారంలో ఉన్నప్పుడు ఈ రాష్ట్రం ప్రతి రంగం లో అభివృద్ధి చెందిందని కాంగ్రెస్ పాలనలో పూర్తిగా విఫలమైందని అందుకే బిఆర్ఎస్ పార్టీలో చేరి మరల కేసీఆర్ ని అధికారంలో తీసుకురావడం కోసమే మా యొక్క ప్రయత్నం అని తెలియచేశారు.

# బిజెపి, బీ ఆర్ఎస్ ల అబద్ధపు ప్రచారాలను ప్రజలు నమ్మరాదు

## మల్లురవిని మెజార్టీ గెలిపించండి కాంగ్రెస్ నేతలకు దిశా నిర్దేశం ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి






కల్వకుర్తి మే 5 (వుద యం ప్రతినిధి) ఈనెల 13న జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో ప్రచారం భాగంగా బిజెపి, టిఆర్ఎస్ పార్టీలు సీఎం రేవంత్ రెడ్డి పై చేస్తున్న అసత్యపు ప్రచారాలను ప్రజలకు నమ్మవద్దని ఎన్నికల తర్వాత ఇచ్చిన ఆరు గ్యారంటీలను తూ చా తప్పకుండా నెరవేరుస్తారని నాగర్ కర్నూల్ ఎంపీ అభ్యర్థి మల్లురవిని భారీ మెజార్టీతో గెలిపిస్తే ఈ ప్రాంతం మరింత అభివృద్ధి చెందుతుందని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పేర్కొన్నారు ఆదివారం వెల్దండ మండల పరిధిలోని చెరుకూరు గ్రామంలో నాయకులు కార్యకర్తలతో కలిసి ముమ్మ రంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు అనంతరం వెల్దండ మండల కేంద్రంలోని తోడేటి చెన్నారెడ్డి గార్డెన్ ఫంక్షన్ హాల్ లో నియోజకవర్గంలోని అన్ని మండలాల బూతు లెవల్ కార్యకర్తల సమావేశం నిర్వహించి పార్టీ అభ్యర్థి మల్లురవి గెలుపు కోసం దిశా నిర్దేశం చేశారు ఈనెల తొమ్మిది లోపు రైతుల ఖాతాల్లో రైతు భరోసా జమ చేయనున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించడం హర్షించదగ్గ విషయమని అన్నారు మండల, గ్రామస్థాయి నాయకులు కార్యకర్తలు సవాలుగా తీసుకొని ఈ ఎన్నికల్లో అభ్యర్థి మల్లురవి భారీ మెజార్టీతో గెలుపు కోసం ప్రతి ఒక్కరు కష్టపడాలని పిలుపునిచ్చారు ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు ఇందిరా శోభన్, భూపతి రెడ్డి, విజయ్ కుమార్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, మోతిలాల్ నాయక్, సంజీవ యాదవ్, పర్వత రెడ్డి, జక్కుల చిన్న జంగయ్య యాదవ్ , రవీందర్ రావు, కృష్ణ ముదిరాజ్, పుల్లయ్య, గోపాల్ నాయక్, రాజశేఖర్, రషీద్, కేశమల్ల కృష్ణ, తో పాటు పలువురు నాయకులు మహిళలు పాల్గొన్నారు

# ఆగస్టు 15లోపు రుణమాఫీ చేసి తీరుతాం

## : ప్రతిపక్షాలకు సీఎం రేవంత్‌రెడ్డి సవాల్



గద్వాల మే 5 (వుదయం ప్రతినిధి)జోగులాంబ అమ్మవారి సాక్షిగా రూ.2 లక్షల రుణమాఫీ చేసి రైతుల రుణాన్ని కాంగ్రెస్ పార్టీ తీర్చుకుంటుందని సీఎం రేవంత్‌రెడ్డి ప్రతిపక్షాలకు సవాల్ విసిరారు.ఇవాళ అలంపూర్‌లో నిర్వహించిన కాంగ్రెస్ జన జాతర సభలో ఆయన మాట్లాడతూ నల్లమల్ల అడవుల్లో పుట్టిన తాను రాష్ట్రానికి ముఖ్యమంత్రిని అయ్యానని ఎమోషనల్ అయ్యారు. తమ ప్రభుత్వాన్ని ఎలాగైనా గద్దె దించాలని, రాబోయే లోక్‌సభ ఎన్నికల్లో తమను దెబ్బ కొట్టేందుకు ప్రతిపక్షాలు కుట్రలు చేస్తున్నాయని ఆరోపించారు. అందుకే పాలమూరులో వంశీచంద్ రెడ్డి, నాగర్ కర్నూల్‌లో మల్లు రవిని గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అలా అయితేనే పాలమూరు పౌరుషం ఏంటో ప్రత్యర్థులకు తెలుస్తోందని, ఉమ్మడి జిల్లా అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. పోయిన డిసెంబర్‌లో కేసీఆర్‌ను ఓడించి కాంగ్రెస్ సెమీ ఫైనల్‌లో విజయం సాధించిందని, రాబోయే మే 13న తెలంగాణ తరఫున రాహుల్ గాంధీ, గుజరాత్ తరఫున నరేంద్ర మోడీ మధ్య ఫైనల్ మ్యాచ్ జరగబోతోందని తెలిపారు. అందులో గుజరాత్‌ను చిత్తుగా ఓడించి తెలంగాణ గెలిపిద్దామని పిలుపునిచ్చారు.

# గ్రామీణ క్రీడాకారులు జాతీయ స్థాయికి ఎదగాలి

## ఆర్ పి ఎల్ నిర్వాహకులు గోకమల్ల రాజు



వెల్దండ మే 5 (వుద యం ప్రతినిధి) గ్రామీణ క్రీడాకారులు గ్రామాలలో నిర్వహించే క్రీడా పోటీలలో పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయికి ఎదగాలని , దేహదారుఢ్య ఎదుగుదలకు ఎదుగుదల కోసం క్రీడలు ఎంతో ఉపయోగపడతాయని ఆర్ పి ఎల్ నిర్వహకులు గోకమల్ల రాజు అన్నారు. మండల పరిధిలోని రాచూర్ గ్రామంలో రాచూర్ ప్రీమియర్ లీగ్ సీజన్ 4 క్రికెట్ పోటీలను ఆదివారం గోకమల్ల రాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడారు... గ్రామాలలో నిర్వహించే క్రీడా పోటీలు క్రీడాకారుల ప్రతిభను వెలికి తీసేందుకు దోహదపడతాయన్నారు. వారం రోజుల పాటు క్రికెట్ పోటీలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నిర్వాహ కులు రమేష్ ముదిరాజ్ ప్రశాంత్ , రాజు , సతీష్ , శ్రావణ్ , క్రీడాకారులు భాస్కర్, సలేశ్వరం , శ్రీను, ప్రహ్లాద్ సతీష్ రఘు రాజశేఖర్ సురేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



జయశంకర్ భూపాలపల్లి మే 5(వుదయం ప్రతినిధి):శ్రీ వివేకానంద ఉన్నత పాఠశాల జంగేడు 1998- 99 పూర్వ విద్యార్థుల సమ్మేళనం సిల్వర్ జూబ్లీ లీ ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఆదివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో శ్రీ వివేకానంద లో చదువుకున్న పూర్వ విద్యార్థులంతా ఒకే వేదికపై కలిశారు. సందర్భంగా 25 సంవత్సరాల తర్వాత విద్యార్థులంతా వివిధ రంగాలలో స్థిరపడి చిన్ననాటి మిత్రులను కలుసుకొని ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎవరు ఏ రంగాలలో స్థిరపడ్డారు వారి యోగ క్షేమాలను మంచి చెడులను ఒకరికొకరు పంచుకున్నారు. చిన్ననాటి చిలిపి చేష్టలను గుర్తు చేసుకున్నారు. మన జీవితంలో ఎన్నో ఉన్నతమైన స్థాయిలో స్థిరపడ్డ చిన్ననాటి మిత్రుని స్నేహం ఎప్పటికీ మరువలేనిధని అన్నారు.ఏ రంగంలో ఉన్నత స్థాయిలో స్థిరపడ్డ చిన్ననాటి స్నేహితుల అంతా కలిసి ఎవరికి ఏ కష్టం వచ్చినా అందరూ ఒక తాటిపై ఉండి ఒకరికొకరు సహకరించుకోని స్నేహ విలువను నిరూపించాలని అన్నారు. అనంతరం వారికి విద్య బుద్ధులు నేర్పిన గురువులను ఘనంగా సన్మానించారు మరియు వారి ఆశీర్వాదాలు తీసుకున్నారు.ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు ఎనగంటి శ్రీనివాస్, బొల్లపల్లి సాంబయ్య, బెడ్డల రమేష్, బూర సతీష్, మోతె సుధాకర్, ఓజ్జాపల్లి రవీందర్, జోరు శారద, ఈర్ల కమల, కట్ట కవిత,పుష్పలత, జయ,సృజన, అరుణ,మంజుల, కే స్వామి, ఓం ప్రకాష్, దామోదర్,శ్రావణ్,కొత్త కిరణ్, కిక్కర్ల శ్రీనివాస్, రవీందర్, సురేందర్, పి సతీష్, తోపాటు తదితరులు పాల్గొన్నారు.

## సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలా పరిశీలన

## ప్రశాంత వాతావరణం లో ఎన్నికలు జరిగేందుకు ప్రజలు సహకరించాలి.

**మహబూబాబాద్ డి.ఎస్పీ తిరుపతి రావు**





కొత్తగూడ మే 05(వుదయం ప్రతినిది ):పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ప్రశాంత వాతావరణం లో ఎన్నికలు నిర్వహించేందుకు ప్రజలు సహకరించాలనీ మహబూబాబాద్ డి.ఎస్పీ ఎన్.తిరుపతి రావు అన్నారు. ఆదివారం రోజున మండలంలోని పలు సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను సందర్శించారు. మహబూబాబాద్ డి.ఎస్పీ గూడూరు సి.ఐ గూడూరు కె .బాబు రావు కొత్తగూడ, ఎస్సై వి.దిలీప్ పోలీస్ సిబ్బంది ఆధ్వర్యంలో మండలంలోని సమస్యాత్మకమైన పోలింగ్ స్టేషన్లను మరియు కొత్తపెల్లి, పోగుళ్లపల్లి, మొండ్రాయి గూడెం, గుండంపల్లి, వేలు బెల్లి, లాడాయిగడ్డ గ్రామాలలో గల పోలింగ్ స్టేషన్లను సందర్శించారు. ఈ సందర్భంగా మహబూబాబాద్ డి ఎస్పీ తిరుపతిరావు మాట్లాడుతూ రాబోయే పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరగడానికి ప్రజలు సహకరించాలని తగు సూచనలు అందించడం జరిగింది. ఓటు యొక్క విలువను తెలియజేస్తూ పోలీసులు ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటారని స్వేచ్ఛాయుత వాతావరణంలో ప్రజలు ఓటు హక్కును వినియోగించుకొని ఎన్నికలు సజావుగా జరగడానికి పోలీసులకు సహకరించాలని విజ్ఞప్తి చేసారు. పోలింగ్ కేంద్రాలను పరిశీలించి ఓటర్లకు సౌకర్యాలు తదితర అం శాలపై పలు సూచనలు చేశారు. ఎన్నికలు నిష్పక్షపాతంగా ఎలాంటి సమస్యలు లేకుండా ప్రశాంతంగా జరిగేలా చూడాలని ఆదేశించారు. ఎన్నికల సందర్భంగా ఏవైనా సమస్యలు తలెత్తితే పోలీస్ లకు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమం లో కొత్తగూడ పోలీస్ సిబ్బంది, సి ఆర్పీ ఎఫ్ బృందం పాల్గొన్నారు.

# 5లక్షలభారీ మెజార్టీతో కాంగ్రెస్ పార్టీ నల్గొండ ఎంపీ అభ్యర్థి రఘువీర్ ను గెలిపించాలి



సాగర్ నియోజకవర్గం మే 5 (వుదయం ప్రతినిధి ) నల్గొండ జిల్లా హలియా మున్సిపాలిటీ పరిధిలో కాంగ్రెస్ పార్టీ నల్గొండ జిల్లా ఎంపీ అభ్యర్థి కుందూరు రఘువీర్ గెలుపు కోసం నల్గొండ జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు రాజా రమేష్ ఆధ్వర్యంలో ప్రచార నిర్వహించారు . ప్రచారంలో ఆయన మాట్లాడుతూ రాహుల్ గాంధీ ని ప్రధానమంత్రి చేయడమే లక్ష్యంగా యువజన కాంగ్రెస్ జాతీయ అధ్యక్షులు బివి శ్రీనివాస్ యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు శివసేనా రెడ్డి ఆదేశానుసారం కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన 5 గ్యారంటీ కార్డులను ఇంటి ఇంటికి చేర్చే కార్యక్రమంలో భాగంగా యువజన కాంగ్రెస్ జాతీయ కోఆర్డినేటర్ తార్విక్ భాగ్వాన్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మరియు నల్గొండ పార్లమెంట్ ఇన్చార్జి కొర్ర రామ్ సింగ్ నాయక్ తో కలిసి డోర్ టు డోర్ ప్రచారం నిర్వహించి అనంతరం స్థానిక ఎమ్మెల్యే కుందూరు జైవీర్ ని కలవడం జరిగింది. ఆయన మాట్లాడుతూ భారతదేశ వ్యాప్తంగా జరుగుతున్నటువంటి లోక్ సభ ఎన్నికలలో మే 13 న జరగబోయే ఎన్నికలలో నల్గొండ పార్లమెంటు అభ్యర్థి అయినటువంటి బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి నిరంతరం పేద మధ్యతరగతి వాళ్ల గురించి ఆలోచించేటటువంటి మన కుందూరు రఘువీర్ ని ఐదు లక్షల పైచిలుకు భారీ మెజారిటీతో గెలిపించాలని అన్నారు. ఈ సందర్భంగా యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో హాలియా మున్సిపాలిటీలోని ప్రతి ఇంటింటి ప్రచారం చేయడం జరిగింది. అందులో భాగంగా గత 10 సం "లుగా కేంద్ర ప్రభుత్వం మతతత్వ బిజెపి పార్టీ చేసే అరాచకాలను, అన్యాయాలను ప్ర జలకు తెలియజేస్తూ, తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీని ఓడించినట్లు కేంద్రంలో బీజేపీ పార్టీనీ కూడా పారదోళలాలని

, అంతేకాకుండా కాంగ్రెస్ పార్టీ వస్తె జరిగే అభివృద్ధి కార్యక్రమాలను గురించి తెలియజేయడం జరిగింది. కుందూరు రఘువీర్ గెలుపులో యువజన కాంగ్రెస్ పాత్ర ఉండేలా ప్రతిఒక్క యువజన కాంగ్రెస్ కార్యకర్త కష్టపడి కుందూరు రఘువీర్ ని 5 లక్షల పైచిలుకు అత్యధిక భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ యువజన కాంగ్రెస్ నాయకులు మర్రెడ్డి భానుచందర్ రెడ్డి, అజ్జు, మండల అధ్యక్షులు విజయకుమార్ గౌడ్, నకేరేకంటి సైదులు , రాజశేఖర్ , శ్రీను , గోవర్ధన్ , గోపి ,జయకృష్ణ , ప్రకాష్ రెడ్డి, ప్రవీణ్ మరియు యువజన కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# పెద్దపల్లి గడ్డపై గులాబీ జెండా ఎగురాలే ప్రతి ఒక్కరు కష్టపడి సైనికుల్లా పనిచేయాలి





జయశంకర్ భూపాలపల్లి మే 5(వుదయం ప్రతినిధి):పార్లమెంట్ ఎన్నికల్లో పెద్దపల్లి గడ్డపై గులాబీ జెండా ఎగురవేయడమే లక్ష్యంగా ముందుకు సాగాలని మాజీ ఎమ్మెల్యే, పెద్దపల్లి జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్ అన్నారు. ఆదివారం మంథని పట్టణంలోని రాజాగృహా లో మంథని నియోజకవర్గ ముఖ్యనాయకులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించి పార్లమెంటు ఎన్నికల్లో భీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ గెలుపు దిశగా పనిచేయాలని దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అదికారంలోకి వచ్చిన నాలుగుమాసాల్లో జరిగిన స్థితిగతులపై ప్రజలకు వివరించాలని, అబద్దాలు,మోసపూరిత కాంగ్రెస్ మాటలను నమ్మవద్దని ప్రజలను చైతన్యం చేయాలన్నారు. ఎన్నికలు సమీపిస్తున్న క్రమంలో ప్రతి నాయకుడు కార్యకర్తలా కష్టపడి పనిచేస్తేనే ఫలితం ఉంటుందన్నారు. పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌ను బారీ మెజార్టీతో గెలిపించుకోవాలని, ఆ దిశగా ప్రతి ఒక్కరు నడుం బిగించాలన్నారు. గత పదేళ్ల బీఆర్ఎస్ పాలన, సంక్షేమ పథకాల అమలును ప్రజలకు వివరిస్తూ కొప్పుల ఈశ్వర్‌కు ఓటు వేసి గెలిపించేలా కృషి చేయాలని ఆయన సూచించారు.

# పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

### -ఆర్ఎంపి, పిఎంపి ల సమస్యలు పరిష్కరిస్తాం
### -గడ్డం వంశీ ని భారీ మెజారిటీ తో గెలిపించాలి
### -ప్రభుత్వ విప్ అడ్లూరి.లక్ష్మణ్

ధర్మపురి మే 05(వు దయం విలేకరి):పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అని,ఆర్ఎంపి, పిఎంపి ల సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానని, పెద్దపెల్లి ఎంపీ అభ్యర్థి

గడ్డం వంశీ ని భారీ మెజారిటీ తో గెలిపించాలని ప్రభుత్వ విప్ అడ్లూరి.లక్ష్మణ్ కోరారు.ఆదివారం పట్టణంలో పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆర్ ఎంపీ,పి ఎంపీ భవన్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాను జెడ్పి ఛైర్మెన్ గా ఉన్నపుడు ఆర్ ఎంపీ,పీఎంపి భవన నిర్మాణానికి 4 లక్షల 60వేల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని,వారి ప్రతి కష్టంలో మేము వారి వెంట తోడుగా ఉంటామని,వారి సమస్యలన్నిం టిని త్వరలోనే పరిష్కరిస్తామని, ప్రజా కుటుంబం నుండి వచ్చిన వంశీ ని పెద్దపెల్లి పార్లమెంట్ నుండి ఎంపిగా ఒక అవకాశాన్ని ఇవ్వాలని,కాంగ్రెస్ పార్టీ పేదల పక్షాన నిలిచి ఉండే పార్టీ అని,పేదల సంక్షేమానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ కట్టుబడి ఉండని,ప్రతి ఒక్కరు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి వంశిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సంఘనబట్ల.దినేష్, వేముల రాజేష్,జక్కూ.రవీందర్, చిలుములు.లక్ష్మణ్, నాయకులు కార్యకర్తలు, ఆర్ ఎంపీ ,పీఎంపి లు తదితరులు పాల్గొన్నారు.





# ఆనందాల వేడుకలా పూర్వ విద్యార్థుల సమ్మేళనం






జయశంకర్ భూపాలపల్లి మే 5(వుదయం ప్రతినిధి) మహాదేవపూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హైస్కూల్ పూర్వ విద్యార్థుల కలయిక తో ఒక మరుపురాని,మరువలేని అమూల్య ఘట్టానికి వేదిక అయింది. 34 ఏండ్ల తర్వాత ప్రభుత్వ పాఠశాలలో 10 వ తరగతి చదువుకున్న 1989-1990 బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆదివారం ఒక చోట కలుసుకున్నారు. ఆనాటి బాల్యాన్ని గుర్తు చేసుకున్నారు. నేడు బాధ్యతాయుతమైన పౌరులుగా ఆనాటి గురువులను గౌరవించుకున్నారు. గతం ఎప్పుడు మధుర జ్ఞాపకమని, ఇన్నాళ్లైన తర్వాత ఆత్మీయంగా కలుసుకోవడం ఎంతో ఆనందాన్ని ఇచ్చిందని,పూర్వ విద్యార్థుల్లో నేను ఒకడిగా ఉన్నందుకు చాలా సంతోషంగా ఉందని మాజీ సర్పంచ్ శ్రీపతిబాపు అన్నారు. పూర్వ విద్యార్థుల సమ్మేళనంతో సామాజిక ప్రయోజనాలు ఎన్నో ఉన్నాయని,కుటుంబ సామాజిక సంబంధాలు, స్నేహ బంధాలు మరింత బలోపేతం అవుతాయని గురువులు అన్నారు. జీవితంలో స్థిరపడిన తర్వాత మమ్మల్ని ఆహ్వానించడం,మళ్లీ కలుసుకోవడం గురు శిష్యులుగా ఆనందాన్ని సంతోషాన్ని ఇచ్చిందని అన్నారు.. ఈ కలయిక అందరికీ ఆదర్శంగా,నేటి తరానికి ప్రేరణ స్ఫూర్తి నివ్వాలని గురువులు అభిలాషించారు. మనం ఏ స్థానంలో ఉన్న పుట్టి పెరిగిన ఊరును చదువు నేర్పిన గురువులను,బతుకు నేర్పిన బడి ని మర్చిపోవద్దనీ ఈ సమ్మేళనం సమాజానికి గొప్ప సందేశానిచ్చిందనీ అన్నారు. సమాజంలో బాధ్యత గలిగిన పౌరులుగా మీరు మీ జీవితంలో మరింతగా రాణించారని,ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరుకుంటున్నామని అన్నారు. జీవిత అనుభవాలే పాఠాలుగా విద్య అనేది నిరంతరం కొనసాగుతూనే ఉ ంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆనాటి ఉపాధ్యాయులు తన్నీరు అంకమ్మ ,విశ్రాంత విద్యాధికారి అమీద్, ఆరెందల అంకన్న ,సిరిపురం రాజేశ్వర్ రావు, అర్గనైజర్లు చిగురు వేణు ,రఫీ, పెండ్యాల మనోహర్,అజ్మీరా పూల్ సింగ్,రవీంధ్ర నాథ్, కారెంగుల శ్రీనివాస్, నర్సేన కృష్ణ మూర్తి తో పాటు పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మాదిగల ఓట్లు అడిగే నైతికత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి లేదు

### మాదిగలకు ఒక్క ఎంపీ స్థానాన్ని కూడా కేటాయించని కాంగ్రెస్ ను ఓడించాలి
### బీజేపీకి ఓటేస్తే రాజ్యాంగాన్ని రద్దు చేస్తుంది
### బిఆర్ఎస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్



నాగర్ కర్నూల్ మే 05(వుదయం ప్రతినిధి) రాష్ట్రంలో మూడు ఎస్సీ పార్లమెంట్ స్థానాల్లో అత్యధిక జనాభా కలిగిన మాదిగలకు ఒక్క ఎంపీ స్థానాన్ని కూడా కేటాయించకుండా కాంగ్రెస్ రాజకీయంగా తీరని అన్యాయం చేసిందని నాగర్‌కర్నూల్ బిఆర్ఎస్ పార్టీ

పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్.ఆర్.ఎస్ ప్రవీణ్‌కుమార్ ఘాటుగా విమర్శించారు. జిల్లాలోని అచ్చంపేటలోని జికే ఫంక్షన్ హాల్ లో ఆదివారం మాదిగల రాజకీయ ఐక్యవేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన మాదిగల ఆత్మగౌరవ సభకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రాష్ట్రంలో అత్యధిక జనాభా ఉన్న మాదిగలకు కాంగ్రెస్ ఒక్క ఎంపీ టికెట్ ఇవ్వకుండా మోసం చేసిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మాదిగల ఓట్లు అడిగే నైతికత లేదన్నారు. జన్వాడలో ఆర్ఎస్ఎస్,బిజెపి,కాంగ్రెస్ గుండాలు మెథడిస్ట్ చర్చిని ధ్వంసం చేస్తే, అడ్డుకున్న దళితులపై ఇనుప రాడ్లు,కర్రలతో పాశవికంగా అల్లరి మూకలు దాడి చేస్తే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎందుకు స్పందించలేదని ప్రశ్నించారు. మతాల మధ్య చిచ్చు పెడుతున్న బిజెపికి ఎన్నికల్లో ఓట్లు వేయొద్దని కోరారు. పౌరులు ఏ మతాన్నైనా స్వీకరించే హక్కు రాజ్యాంగం కల్పించిందన్నారు. దేశంలో బిజెపి మతతత్వ రాజకీయాలు చేస్తుందని విమర్శించిన ఆయన బీజేపీని మళ్ళీ గెలిపిస్తే రాజ్యాంగం రద్దయి,ఎస్సీ,ఎస్టీ, ఓబీసీలు రిజర్వేషన్లు కోల్పోతారని అన్నారు. రాజ్యాంగం రద్దయితే ప్రజల జీవితాలు చీకటి యుగంలోకి వెళ్తాయన్నారు. గతంలో రెండు సార్లు ఎంపీగా గెలిచిన మల్లు రవి ఈ ప్రాంతానికి చేసింది ఏమీ లేదన్నారు. స్థానికేతరుడైన మల్లు రవి కేవలం హోదా కోసం పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేస్తున్నారని,ఆయనను గెలిపిస్తే ఢిల్లీలో రాజకీయ దళారీగా మిగులుతాడే తప్ప,ఈ ప్రాంత అభివృద్ధిని ఏమాత్రం పట్టించుకోడన్నారు. వేల కోట్ల అక్రమంగా సంపాదించుకున్న మల్లు రవిని గెలిపించాలని రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి ఎన్నికల ప్రచారానికి వస్తున్నారని, కోట్ల రూపాయలు అక్రమంగా సంపాదించిన దొంగలకు ఎలా మద్దతినిస్తారని ప్రశ్నించారు. నాగర్ కర్నూల్ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థిగా నన్ను గెలిపిస్తే పేదల బతుకులు మార్చేందుకు నిరంతరం కృషి చేస్తానన్నారు. వచ్చే ఎన్నికల్లో మాదిగలెవరూ కాంగ్రెస్‌కు ఓటు వేయొద్దని కోరిన ఆయన కారు గుర్తుకు ఓటేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.

**మందకృష్ణ మాదిగ అంటే గౌరవం**

మంద కృష్ణ మాదిగ అంటే తనకు గౌరవం ఉందని అన్నారు. పదేళ్లుగా ఎస్సీ వర్గీకరణ చేయని ప్రధాని నరేంద్ర మోదీ కేవలం మాదిగల ఓట్ల కోసమే మంద కృష్ణ మాదిగను ఆలింగనం చేసుకుని ఎస్సీ వర్గీకరణ జపం చేస్తున్నారని విమర్శించారు. మాదిగలపై మోదీకి నిజంగా ప్రేమ ఉంటే మంద కృష్ణ మాదిగను అయోధ్యలో రామమందిర ప్రతిష్టాపణకు ఎందుకు ముఖ్యఅతిథిగా పిలువ లేదన్నారు. మోదీ పాలనలో గుజరాత్ లో దళితులపై దాడులు జరుగుతున్నాయన్నారు.

**గువ్వల బాలరాజు,మాజీ శాసన సభ్యులు**

భారాస ఎంపీ పొత్తుగంటి రాములు తన కుమారుని రాజకీయ భవిష్యత్తు కోసం భారాసను వీడి, బిజెపిలో చేరిన ఉద్యమ ద్రోహి అని విమర్శించారు. తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు అచ్చంపేటను ఆదర్శంగా తీర్చిదిద్దానని అన్నారు నిత్యం తాన్నునం కోసం పరితపిస్తానని తెలిపారు. ఎన్నికల్లో ఓటమి తనకు లెక్క కాదన్న ఆయన ఎంపీ ఎన్నికల్లో డా.ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ ను అత్యధిక మెజారిటీ గెలిపించాలని కోరారు. అధికారాన్ని అడ్డుపెట్టుకొని మాదిగ జాతి బిడ్డలను కాంగ్రెస్ నేతలు బెదిరిస్తున్నారని, మా బిడ్డలపై ఈగ వాలిన చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. ఖమ్మం నుంచి రాజకీయ వలస వచ్చిన మల్లు రవిని ఓడించి, తిరిగి ఖమ్మానికి పంపాలన్నారు. ఈ సభకు ఎలిమిలేటి శంకర్ అధ్యక్షత వహించగా నాయకులు మంగి విజయ్, కాశన్న, గోవర్ధన్, ప్రదీప్,రంగాపూర్ వెంకటయ్య,మంద వెంకటయ్య గంట్ల సురేష్,సుధాకర్, ఉప్పరి బాలరాజు,అంకురి అంజీ తదితరులు పాల్గొన్నారు.

# బుగ్గారం కార్నర్ మీటింగ్ లో పాల్గొన్న ప్రభుత్వ విప్ అడ్లూరి

### విప్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన పలు పార్టీల నాయకులు కార్యకర్తలు





ధర్మపురి(బుగ్గారం)మే 05(వు దయం విలేకరి):పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం బుగ్గారం మండలం యశ్వంత రావు పేట గ్రామంలో ఏర్పాటు చేసిన కార్నర్ మీటింగ్లో ప్రభుత్వ విప్ అడ్లూరీ లక్ష్మణ్ కుమార్ పాల్గొన్నారు. అనంతరం మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన పలు పార్టీ నాయకులు కార్యకర్తలు లక్ష్మణ్ కుమార్ సమక్షంలో పార్టీలో చేరగా, పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యరేంటిలలో 4 గ్యారెంటిలను అమలు చేయడం జరిగిందని మిగిలిన వాటిని కూడా త్వరలోనే అమలు చేయడం జరుగుతుందని,ప్రజా కుటుంబం నుండి వచ్చిన వివేక్ కుమారుడు వంశికి పెద్దపెల్లి ఎంపిగా ఒక అవకాశాన్ని ఇవ్వాలని,ఎన్నికల కోడ్ అనంతరం బుగ్గారం మండలంలో ఉన్న ప్రతి సమస్యను పరిష్కరిస్తామని, ప్రతి ఒక్కరు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి పెద్దపెల్లి ఎంపి అభ్యర్థిగా వంశిని గెలిపిం చాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఇండియా కూటమి అభ్యర్థి పి మురళి గెలుపుకై విస్తృత ప్రచారం.





తిరుపతి, మే 05, (వుదయం ప్రతినిధి). తిరుపతి పవిత్రతను కాపాడాలంటే అవినీతి దౌర్జన్యం భూకబ్జాలు లేని సుందర తిరుపతి నిర్మాణం జరగాలంటే మురళి గెలుపుతోనే సాధ్యమంటున్న హరినాథ్ రెడ్డి, రవీంద్రనాథ్ఇండియా కూటమి తరపున సిపిఎం కాంగ్రెస్ పార్టీలు బలపరిచిన సిపిఐ అభ్యర్థి పి మురళి గెలుపు కోసం ఆదివారం ఉదయం ఏడు గంటల ప్రాంతం నుండి నుండి ప్రారంభమైన ప్రచారం దళాలుగా కొల్లగుంట ప్రాంతంలో ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంపిణీ కార్యక్రమం జరిగింది చిన్న సభలను నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు హరినాద్ రెడ్డి ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు రవీంద్రనాథ్ మాట్లాడుతూ తిరుపతి చాలా పవిత్ర పుణ్యక్షేత్రం అని వేలాది మంది భక్తులు. ప్రపంచవ్యాప్తంగా తిరుపతికి వస్తుంటారని తిరుపతి పవిత్రతను కాపాడాలన్న తిరుపతిలో అవినీతి రహిత పాలన సాగాలన్న భూకబ్జాలు దౌర్జన్యాలు అవినీతి లేని తిరుపతి సుందర నిర్మాణం జరగాలన్న సిపిఐ అభ్యర్థి మురళి గారు గెలుపుతోనే సాధ్యమవుతుందని అలా కాకపోతే తిరుపతి నగరంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వేసే పన్నులతో పాటుగా తిరుపతి నగరంలో ప్రత్యేక పనులు ప్రజలు చెల్లించాల్సి వస్తుందని కార్పొరేటర్ పన్ను ఎమ్మెల్యే పన్ను మేయర్ పన్ను ల పేరుతో ఇప్పటికే దందాలు కొనసాగుతున్నాయని ఇకపై దందాలు విపరీతంగా పెరుగుతాయి అని ఇప్పటికే చాలామందికి తెలుసు ఆర్టీసీ బస్టాండ్ దగ్గర ఆటో నడుపు కోవాలన్నా తోపుడు బండి పెట్టుకోవాలన్న రోజు వారి లంచాలు చెల్లించాల్సిన పరిస్థితి ఉందని మునిసిపల్ అధికారులకు చెప్పిన పోలీసులకు చెప్పిన మేమే ఏమి చేయలేము అన్న నిస్సహాయత అధికారులలో కనపిస్తుందని కార్మికులు వాపోతున్నారు. కార్మికులకు స్థానిక ప్రజలకు భరోసా కావాలంటే తిరుపతి అభివృద్ధి చెందాలన్నా యాత్రికులకు రక్షణ ఉండాలన్న తిరుపతిలో మురళి గారు గెలుపుతోనే సాధ్యమవుతుందని కొర్ల గుంట ప్రాంత వాసులు ఆలోచన చేసి ఓటు వేయాలి అని వారు కోరారు. ఇంకా ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు పెంచలయ్య ఎన్ డి రవి శ్రీరాములు ప్రభాకర్ శశి కుమార్ సిహెచ్ శివకుమార్ వైయస్ మనీ రామకృష్ణ పద్మనాభరెడ్డి బాబు సిపిఎం నాయకులు లక్ష్మీ వేణు బుజ్జి సుజాతమ్మ రుక్కు. గుర్రప్ప నాగరాజు లాజరస్ మంజుల హరిత శీను ఆర్ వి రమేష్ వెంకటేష్ సురేష్ అల్లా బకస్ రామచంద్రయ్య విజయమ్మ రమణ యాదవ్. నాగరాజు సెందిల్ హరికృష్ణ ఓం ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీలు ఎదుగుతే ఓరువలేని డీకే అరుణ ను ఓడించండి



నారాయణపేట జిల్లా మే05(వుదయం ప్రతినిధి) బీసీలు ఎదుగుతే ఓరువలేని డీకే అరుణను ఓడించాలని కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి వంశీ చందర్ అన్నారు. మక్తల్ పట్టణ కేంద్రంలో పడమటి ఆంజనేయస్వామి దేవాలయాన్ని స్థానిక ఎమ్మెల్యే వాకిటి శ్రీహరితో కలిసి ఆదివారం సందర్శించి, ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎంపీ అభ్యర్థి చల్లా వంశీచంద్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు శాలువాలతో సన్మానించి, ఆశీర్వచనాలు అందజేశారు. అనంతరం వేర్వేరుగా జరిగిన ముదిరాజుల, గొల్ల కురుమల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముదిరాజులు గొల్ల కురుమ యాదవులను గుర్తించి సముచితస్థానం కల్పించాలని కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపేట వేసిందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమాలలో కాంగ్రెస్ పార్టీ నాయకులు జలంధర్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రవికుమార్ యాదవ్, బాలకృష్ణ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు నర్సింహ్మా, సిద్దార్థ్ రెడ్డి, ఆచార్య అంజన్న, కోళ్ల వెంకటేష్, యువజన కాంగ్రెస్ తాలుకా అధ్యక్షులు తులసి రాజ్, నాయకులు కావాలి శ్రీహరి, లక్ష్మణ్, శారదమ్మ, గోవర్ధన్, రవి తదితరు

# ముజ్జుగూడెంలో ప్రసాద్ రెడ్డి సమక్షంలో పలువురు కాంగ్రెస్ లో చేరిక



పాలేరు మే 05( వుదయం ప్రతినిధి)::మండలంలోని ముజ్జుగూడెం గ్రామానికి చెందిన 25 బీఆర్ఎస్ కుటుంబాల వారు సీనియర్ నాయకులు వేగినాటి లక్ష్మీనరసయ్య ఆధ్వర్యంలో కాంగ్రెస్ లో చేరారు. ఆదివారం ఇక్కడ నిర్వహించిన సమావేశంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎంతో ప్రతిష్టాత్మకంగా జరుగుతున్న ఈ లోక్ సభ ఎన్నికల్లో రాహుల్ గాంధీని ప్రధాని చేయాలనే లక్ష్యంతో అంతా హస్తం గుర్తుపై ఓటేయాలని కోరారు. ఖమ్మం ఎంపీ అభ్యర్థి రఘురాం రెడ్డికి భారీ మెజారిటీ అందించాలని విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ లో చేరిన వారిలో గంధం నాగరాజు, సీమ విజయ్, సీమ బాబు, భాస్కర్, మోకాలు రాములు, యాతాకుల రాజా, శ్రీనివాసరావు, నారాయణ, గోవిందు, నాగేంద్ర తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వజ్జా రమ్య, నాయకులు శాఖమూరి రమేష్, కొడాలి గోవిందరావు, బచ్చలి కూర నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఆదిలాబాద్ గడ్డపై మరోసారి కాషాయ జెండా ఎగురవేద్దాం

### బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు భోస్లే మోహన్ రావు పటేల్

### పటేల్ ఆధ్వర్యంలో బీజేపీలో చేరికలు







ముధోల్, మే5 (వుదయం ప్రతినిధి)ఆదిలాబాద్ ఎంపీ అభ్యర్థి గోడం నగేష్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు భోస్లే మోహన్ రావు పటేల్ పిలుపునిచ్చారు. ఆదివారం కుంటాల మండలం సూర్యపూర్ గ్రామంలో బీజేపీ పార్టీ కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. అంతకుముందు గ్రామంలో గల శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఆదిలాబాద్ గడ్డపై మరోసారి కాషాయ జెండా ఎగురవేద్దామని, గోడం నగేష్ ను భారీ మెజారిటీతో గెలిపించుకోవాలని సూచించారు. భవిష్యత్తు కోసం నరేంద్ర మోడీని మరోసారి ప్రధాని చేయడమే లక్ష్యంగా ప్రతి కార్యకర్తల పని చేయాలని పిలుపునిచ్చారు. అభివృద్ధి, సంక్షేమానికి సమాంతర ప్రాధాన్యత ఇస్తూ అత్యుత్తమమైన పాలన అందిస్తున్న ప్రధాని నరేంద్ర మోడీని మరో మారు ప్రధానిగా చేయాలని, ప్రధాని ఆధ్వర్యంలో ఎంపీ అభ్యర్థి గోడం నగేష్ కమలం పువ్వుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. గతంలో పల్లె పల్లెకు బిజెపి గడప గడపకు మోహన్ రావు కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గంలోని గ్రామాల్లో ఇంటింటికి వెళ్లి కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు వివరించి ముధోల్ గడ్డ మీద కాషాయ జెండా ఎగురేటట్లు చేశారు.

అదే ఉత్సాహంతో ఆదిలాబాద్ గడ్డపై కాషాయ జెండా ఎగురవేసేలా కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. అనంతరం మోహన్ రావు పటేల్ ఆధ్వర్యంలో నియోజకవర్గంలో పలు మండలాలకు చెందిన బీఆర్ఎస్ కార్యకర్తలు బీజేపీలో చేరారు. వారిని పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ప్రతి కార్యకర్తల పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని సూచించారు.

# బలరాం నాయక్, తీన్మార్ మల్లన్న లను భారీ మెజారిటీతో గెలిపించండి.

### చిన్నగూడూరులో ఇంటింటా ప్రచారం నిర్వహించిన కాంగ్రెస్ నాయకులు.

### డాక్టర్ రామచంద్రునాయక్ తోనే నియోజకవర్గ అభివృద్ధి.

### బత్తెం రమేష్ ముదిరాజ్ - కాంగ్రెస్ పార్టీ చిన్నగూడూరు టౌన్ అధ్యక్షులు



మహబూబాబాద్ జిల్లా చిన్న గూడూరు /వుదయం ప్రతినిధి కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్, ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న ను భారీ మెజార్టీతో గెలిపించాలని బత్తెం రమేష్ అన్నారు. ఆదివారం స్థానిక మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ చిన్నగుడూరు టౌన్ అధ్యక్షులు బత్తెం రమేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తోనే దేశ అభివృద్ధి సాధ్యమని దేశంలో రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కావడం పక్క అని మహబూబాబాద్ పార్లమెంటులో 2 లక్షల మెజార్టీతో పోరిక బలరాం నాయక్ భారీ మెజార్టీతో గెలుస్తున్నాడన్నారు. అంతేకాకుండా తీన్మార్ మల్లన్న ను కూడా చదువుకున్న మేధావులు భారీ మెజార్టీతో గెలిపించి ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని అన్నారు. డోర్నకల్ నియోజకవర్గ అభివృద్ధి కేవలం డాక్టర్ రామచంద్రునాయక్ తోనే సాధ్యమని అన్నారు. అంతేకాకుండా అతి త్వరలో రామచంద్రునాయక్ మంత్రి కాబోతున్నాడని దిమా వ్యక్తం చేశారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో డోర్నకల్ నుంచి 54 వేల ఓట్ల మెజార్టీ వచ్చిందని పార్లమెంటు ఎన్నికల్లో కూడా లక్ష ఓట్ల మెజార్టీ వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ పిల్లి వీరన్న, మైనార్టీ సెల్ అధ్యక్షులు జహంగీర్ పాషా, మాజీ వార్డు సభ్యులు కొత్త శేఖర్, మొగిలి ఎల్లయ్య, జి వెంకన్న. ఉపేందర్ జీవన్, వెంకన్న, రాములు, విజయారాజ్, రవి తదితరులు పాల్గొన్నారు.

# దేశంలో నరేంద్ర మోడీ ప్రభంజనం నడుస్తోంది

### 3వ సారీ కూడా ప్రధాని నరేంద్ర మోడీ

### ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు కోటమర్తి సుదర్శన్




ఖమ్మం, మే 05 (వుదయం ప్రతినిధి):దేశంలో నరేంద్ర మోడీ ప్రభంజనం కొనసాగుతుందని , 3వ సారీ కూడా నరేంద్రమోడీ ప్రధాని అవుతారని ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు కోటమర్తి సుదర్శన్ అన్నారు. ఖమ్మం ప్రెస్ కల్బ్ లో ఆదివారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో సుదర్శన్ మాట్లాడుతూ... డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ప్రకారమే దళితులకు గిరిజనులకు ఫలాలు పదవులు దక్కుతున్నాయని అన్నారు. కేంద్రంలో దళిత, గిరిజనులు 18 మంది మంత్రులుగా ఉన్నారని రాష్ట్రంలో కాంగ్రెస్ దళిత, గిరిజనులకు ఎంతమందికి మంత్రి పదవులు ఇచ్చారని విమర్శించారు. కేంద్రంలో బిజెపి దళిత, గిరిజనులకు రాష్ట్రపతి పదవులు ఇచ్చి గౌరవించిందని గుర్తుచేశారు. 30 ఏళ్లుగా ఎస్సీ వర్గీకరణకు హామీ ఇచ్చిన కాంగ్రెస్ మాదిగలకు మొండి చేయి చూపిందన్నారు. ఎస్సీ వర్గీకరణకు సంపూర్ణ మద్దతు తెలిపిన బిజెపికి మందకృష్ణ మాదిగ మద్దతు ఇచ్చారని అన్నారు. దేశ రక్షణతో పాటు దళిత, గిరిజనుల సంక్షేమ, అభివృద్ధికి కృషిచేస్తున్న మోడీ ప్రధాని కావాలంటే ఆయన ప్రతినిధి తాండ్ర వినోద్ రావును అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ విలేకరుల సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు బండ్ల రీగన్ ప్రతాప్, కొత్తపల్లి పృద్వి, తగరం శ్రీనివాస్, దాసరి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ని గెలిపిద్దాం.. బిజెపి ,బిఆర్ఎస్ ను ఓడిద్దాం ..

### పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్చి ఝాన్సీ రెడ్డి



రాయపర్తి మే 5 (వుదయం ప్రతినిధి): పాలకుర్తి నియోజకవర్గం లో వరంగల్ పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న కడియం కావ్య ను భారీ మెజార్టీతో గెలిపించి తీరుతామని పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్చి హనుమండ్ల ఝాన్సీ రెడ్డి అన్నారు. ఆదివారం మొరికిరాల, ఆర్ అండ్ ఆర్ కాలనీ, కిష్టాపురం పన్యనాయక్ తండ, పోతిరెడ్డిపల్లి, పెర్కవేడు , ఊకల్ ఎంపీటీసీ ల పరిధిలో విస్తృత ప్రచారం చేస్తూ కార్యకర్తల ఉద్దేశించి మాట్లాడుతూ గత పదేళ్లుగా ప్రజలను దోసుకున్న దృష్ట బిజెపి పాలనను గద్దెదించి ప్రజా శ్రేయస్సు ను కోరే కాంగ్రెస్ కు పట్టం కట్టాలని పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్చి హనుమండ్ల ఝాన్సీ రెడ్డి పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన మాదిరిగానే దేశవ్యాప్తంగా కాంగ్రెస్ విజయకేతనం ఎగురవేస్తుందని ధీమా వ్యక్తం చేశారు. వరంగల్ పార్లమెంట్ నుండి ఎంపీగా పోటీ చేస్తున్న కడియం కావ్యకు అత్యధిక భారీ మెజార్టీతో గెలిపించి పార్లమెంటుకు పంపించాలని కోరారు. ప్రతి కార్యకర్త ప్రజలలోకి వెళ్లి తెలంగాణలో అధికారంలోకి వచ్చిన మూడు నెలల నుండి జరుగుతున్న సంక్షేమ పథకాలను ప్రజలలోకి తీసుకెళ్లి చేయి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. పాలకుర్తి నియోజకవర్గ అభివృద్ధినీ సంక్షేమాన్ని పథకాలను నాశనం చేసి దేశాన్ని దివాలా తీసిన బిజెపి, దుష్ట పాలనను అంతమందించాలని ఆమె కోరారు. తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మారిన బిఆర్ఎస్ పార్టీని నామరూపాలు లేకుండా చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు జాటోత్ హమ్య నాయక్, మండల పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి, ఫ్యాక్స్ చైర్మన్ కక్కిరాలహరిప్రసాద్,దేవస్థాన చైర్మన్ కృష్ణమాచార్యులు డైరెక్టర్ పెండ్లి మహేందర్ రెడ్డి,ఉల్లెంగల నర్సయ్య, మాచర్ల ప్రభాకర్, రెంటాల గోవర్ధన్ రెడ్డి, కుందూరు గోపాల్ రెడ్డి, ఈ రెడ్డి నర్సింహా రెడ్డి, సిరికొండ కృష్ణారెడ్డి, ఎస్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు చిర్ర మల్లయ్య, మండల అధ్యక్షులు ఎస్టి సెల్ మండల అధ్యక్షులు శ్రీనివాస్ నాయక్, బీసీ సెల్ మండల అధ్యక్షులు మచ్చ కుమార్ స్వామి, మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు ఎండి అఫ్రోజ్ ఖాన్, మండల యూత్ అధ్యక్షులు ఎండి మహమూద్, కిషన్ సేల్ మండల అధ్యక్షులు చెరుకు నాగేశ్వరరావు, మహిళా అధ్యక్షురాలు ఊగ మునిత, కాంచనపల్లి వనజ రాణి,శ్రీనివాస్ రెడ్డి, మండల గ్రామ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ సిరంగి సంతోష్ కుమార్ ని పరామర్శించిన మాజి కేంద్ర మంత్రి.



పరకాల మే 5 (వుదయం ప్రతినిధి): పరకాల మున్సిపాలిటీ కి చెందిన ప్రముఖ వైద్యులు బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ సిరంగి సంతోష్ కుమార్ తల్లి సిరంగి యాదలక్ష్మి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి చిత్రపటానికి నివాళులు అర్పించి వారి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ కేంద్ర సహాయ మంత్రి పొన్ రాధాకృష్ణ మరియు బీజేపీ పార్టీ వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి అరూరి రమేష్.

వీరి వెంట పరకాల పట్టణ అధ్యక్షులు మార్త బిక్షపతి రాష్ట్ర కౌన్సిలింగ్ నెంబర్ మేకల రాజా వీరు స్థానిక కౌన్సిలర్లు కొలనుపాక భద్రయ్య బెజ్జంకి పూర్ణ చారి ఓబీసీలు జిల్లా ఉపాధ్యక్షులు బాసాని సోమరాజు సీనియర్ నాయకులు దగ్గు విజేందర్ రావు పొట్ల పెల్లి సుధాకర్ రావు మారేడు కొండ భాస్కరాచారి ముత్యాల దేవేందర్ దామ సతీష్ గునీగంటి రఘుపతి తదితరులు ఉన్నారు..

# కుల వృత్తులకు అధిక ప్రాధాన్యతనిస్తా!

### మల్కాజిగిరి ఎంపి అభ్యర్థి భారత సుదర్శన్

హైదరాబాద్ మే 5 ():సమాజంలో కుల వృత్తులకు అధిక ప్రాధాన్యత కల్పిస్తే సమాజం ఎంతో అభివృద్ధిని సాధిస్తుందని మల్కాజిగిరి పార్లమెంట్ స్వతంత్ర ఎంపి అభ్యర్థి భారత సుదర్శన్ అన్నారు.

ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన ఈస్ట్ బాలాజీహిల్స్, సాయిరాం నగర్ కాలనీల్లో ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపి అభ్యర్థి భారత సుదర్శన్ మాట్లాడుతూ.. కుల వృత్తుల ప్రోత్సాహంతో నిరుద్యోగాన్ని తగ్గించవచ్చన్నారు. కుల వృత్తులు చేస్తున్న సామాన్యులకు దక్కాల్సిన గౌరవం మన సమాజంలో దక్కకపోవడం బాధాకరమన్నారు. సామాన్యులు చట్టసభలకు ఎన్నికైనప్పుడే పేద,మధ్య తరగతి, బడుగు, బలహీనవర్గాల ప్రజల ఆకాంక్షలు నెరవేరుతాయన్నారు. ఈ సందర్భంగా నాయకుల బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు అంకెపల్లి పరశురామ్ ను కలిసి సుదర్శన్ మద్ధతు కోరారు.

తనను గెలిపిస్తే నాయీ బ్రాహ్మణులకు ఆధునిక వసతులతో కమ్యూనిటీ హాల్ ను నిర్మిస్తున్నానన్నారు.

మల్కాజిగిరి ఎంపి ఎన్నికల్లో 'గాజులు' గుర్తుకే ఓటు వేసి తనను గెలిపించాలని భారత సుదర్శన్ ప్రజలను కోరారు.



ఈ ప్రచారంలో ఇప్పకాయల ప్రకాష్ నేత, వెంకటయ్య, ప్రజా సంఘాల నేతలు పుల్లూరి శ్రీనివాస్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# పిల్లల భావోద్వేగాలను తల్లిదండ్రులె పసిగట్టి పరిష్కరించాలి

### ప్రముఖ మానసిక వైద్య నిపుణులు డాక్టర్ బండారి జగదీష్




హనుమకొండ మే 5 (ఎక్స్ ప్రెస్ న్యూ స్)బీబాల సంస్కార్ వేసవి 10 రోజుల శిక్షణ శిబిరంలో భాగంగా ఆదివారం రోజున తల్లిదండ్రులకు పిల్లల పెంపకంపై వరంగల్ పట్టణంలోని ప్రముఖ మానసిక వైద్య నిపుణులు డాక్టర్ బండారి జగదీష్ చే ప్రత్యేక కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. పిల్లలు టీనేజ్ లోకి వచ్చే క్రమంలో వారిలో మానసికంగా, శారీరకంగా వచ్చే మార్పులను తల్లిదండ్రులు గుర్తించి వారి అభిప్రాయాలను వినాలని వారి వ్యక్తిత్వాన్ని గౌరవించాలని చెప్పారు. శారీరక బాధలలాగానే మానసిక సమస్యలు సైతం సర్వ సాధారణమని, సత్వర పరిష్కారం కొరకు సైకియాట్రిక్ కేర్, అవసరమైన కౌన్సిలింగ్ చేయించాలని తెలిపారు. ఈ క్రమంలో తల్లిదండ్రులు అడిగిన ప్రశ్నలకు డాక్టర్ సమాధానం ఇచ్చారు. శ్రీ రామకృష్ణ సేవా సమితి అధ్యక్షులు కటంగూరి సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ రామకృష్ణ సేవా సమితి నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలను ముఖ్యంగా భవిష్యత్తరాలను నైతికవిలువలతో ఎదిగేలా మరియు మన సంస్కృతీసంప్రదాయాలను గౌరవించేలా తీర్చి దిద్దే ప్రాంగణంగా భాసిల్లుతుందన్నారు. భగవాన్ శ్రీ రామకృష్ణ ధ్యాన మందిరానికి ప్రజల సహాయ సహకారాలు అందించాలని కోరారు. శిక్షణ శిబిరానికి హాజరైన పిల్లలచే తల్లిదండ్రులకు "పాదపూజ" కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. పిల్లలకు ప్రత్యక్ష దైవాలు తల్లిదండ్రులు వారిని గౌరవించడం, వారి పట్ల అభిమానాన్ని ఆప్యాయతను కనపరచడం పిల్లల నైతిక బాధ్యత. అదేవిధంగా పిల్లలను ఉత్తమ భావిభారత పౌరులుగా తీర్చిదిద్దడం తల్లిదండ్రుల ధర్మం. ఈ రెండింటి మేలవింపు కార్యక్రమమే పాదపూజ. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పిల్లలు%ః%తల్లిదండ్రులు భావోద్వేగానికి గురి కావడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీ రామకృష్ణ సేవాసమితి హనుమకొండ ప్రధాన కార్యదర్శి జినుగు విష్ణువర్ధన్ రెడ్డి, కోశాధికారి కే వీ రావు, బాలసంస్కర్ కార్యక్రమ నిర్వాహకులు డాక్టర్ రామకృష్ణ, స్వరూప, రాధిక, సేవా సమితి సభ్యులు తిరుపతిరెడ్డి, కేదారి,అశోక్ రెడ్డి, అంజనీ దేవి, లక్ష్మీదేవి,పార్వతి, సరోజ,అనిత, శిల్ప మరియు వాలంటీర్లు వీణ, విష్ణు, పరశురాములు, శ్రీకర్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ లోపది కి పైన ఎంపి సీట్లు గెలుస్తున్నాం : అమిత్ షా.



కాగజ్ నగర్,మే5,(వుదయం ప్రతినిధి) : తెలంగాణ లోపది కి పైన ఎంపి సీట్లు గెలుస్తున్నాం అని కేంద్ర హెూం శాఖ, సహకార శాఖా మంత్రి అమిత్ షా అన్నారు. కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ పట్టణంలోని ఎస్పీయం క్రీడా మైదానంలో ఆదివారం రోజున నిర్వహించిన వికాస సంకల్ప సభకు ముఖ్య అతిదిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన

మాట్లాడుతూ బీజేపీ ఎంపీ అభ్యర్థి గోడం నగేష్ గెలుపు కోసం కృషి చేయాలన్నారు. ఆది వాసుల ఆరాధ్య దైవం నాగోబా కు నా వందనం, సరస్వతి మాత కు వందనం, సేవాలాల్ మహారాజ్ కు వందనం,స్వాతంత్ర సమరయోధులు కుమ్రంభీం , కొండ లక్ష్మణ్ బాపూజీ కీ నా వందనాలు అని అన్నారు. 2014 నుండి తెలంగాణలో ప్రతి ఎన్నికలో ఓటు శాతం పెరుగుతూ వస్తోందని ఈ సారి తెలంగాణా లోపది కి పైన ఎంపి సీట్లు గెలుస్తున్నాం, మళ్ళీ మోడీ సారథ్యం లో ప్రభుత్వ ఏర్పాటు ఉద్దేశ్యం దేశ ప్రగతిని మూడో స్థానానికి చేర్చడం జరుగుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వస్తె మొత్తం స్కాములే జరిగాయన్నారు.దీపావళి రోజు సైనికులుతో మోడీ గడిపోతే, టూర్ల కోసం విదేశాలకు పారిపోయే వ్యక్తి రాహూల్ అని అన్నారు.మాట యిచ్చి రామ మందిర నిర్మాణం పూర్తి చెసిన పార్టీ బీజేపీ అని అన్నారు. రాహుల్ గాంధీ రామ మందిరం ప్రారంభానికి ఎందుకు రాలేదో తెలుసా ఓటు బ్యాంక్ కోసం , వారి ఓటు బ్యాంక్ ఓ వైసి ఓటు బ్యాంక్ ఒక్కటే అన్నారు. 370 ఆర్టికల్ తెసేసాక కశ్మీర్ ప్రశాంతంగా ఉంది.కాంగ్రెస్ కాలం లో రోజూ బాంబు దాడులు జరిగాయన్నారు,కాశ్మీర్ ఇప్పుడు ప్రశాంతం ఉందన్నారు. ట్రిపుల్ తలక్ రద్దు తో ముస్లిం సోదరీ మణులు సంతోషంగా ఉన్నారు.ఇది కాంగ్రెస్ పాలన కాదు మోదీ పాలన సర్జికల్ స్ట్రైక్, ఉగ్ర వాదుల ఇంట్లో దూరి చంపడం మోదీ విధానం అన్నారు. కరోనా వ్యాక్సిన్ అందరికీ ఇప్పించి దేశ ప్రజలను కాపాడింది బీజేపీ అన్నారు.ప్రతి ఒక్కరికీ స్పష్టంగా చెపుతున్నం ఎవరి రిజర్వేషన్ల రద్దు చేయం తప్పుడు ప్రచారం చేస్తూ ప్రజలను ఇబ్బందులకు గురి చేసింది కాంగ్రెస్ పార్టీ అని దయబట్టారు. నా వీడియో తప్పుగా ప్రచారం చేసింది కాంగ్రెస్ పార్టీ అని విమర్శించారు. ముస్లిం రిజర్వేషన్ రద్దు చేసి ఎస్ సి, ఎస్టీ, బి సి, లకు ఇస్తాం అన్నారు. హైదరాబాద్ విమోచన దినోత్సవం ఘనంగా నిర్వహిస్తాం కాంగ్రెస్, బిఆర్ ఎస్ పార్టీ లెక్క భయపడం అని అన్నారు. ఈసారి 400 దాటాలి. అబ్ కీ బార్ 400 పార్ పక్కా అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీ అభ్యర్థి గోడెం నగేష్, ఎమ్మెల్యే లు పాల్వాయి హరీష్ బాబు,ఏలేటి మహేశ్వర రెడ్డి,కొత్తపల్లి శ్రీనివాస్, కొంగ సత్యనారాయణ, ధోని శ్రీశైలం, సుహాసిని,అరిగెల నాగేశ్వరరావు,బీజేపీ నాయకులు,కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# క్షతగాత్రుని వైద్యానికి వెస్పో ఆర్థిక సహాయం



హైదరాబాద్, మే 5 ()బీ వడ్రంగి వృత్తిలో ఉన్నబొల్లోజు జనార్థన్ చారి(50) కొద్ది రోజుల క్రింద పని పూర్తి చేసుకొని హయత్ నగర్ లో తన ఇంటికి తిరిగి వెళ్తుండగా జరిగిన రోడ్డు ప్రమాదంలో ఛాతీకి, మొఖం మీద అనేక తీవ్రమైన గాయాలు అయ్యాయి. అపస్మారక స్థితిలో దగ్గరలోనే ఉన్న ఒక ప్రయివేటు ఆసుపత్రిలో చేర్చబడి, అక్కడేచికిత్స పొందుతున్నారు.అతని భార్య, కూతురు, ఇద్దరు కుమారుల భవిష్యత్తుఅతనిపై ఆధార పడి ఉంది! ఇప్పటి వరకు అతని చికిత్సకు 3.5 లక్షల రూపాయల ఖర్చు అయింది. మిగిలిన చికిత్సకు ఇంకా 1.50 లక్షల రూపాయల ఖర్చు అవుతుందని, ఆయన సోదరుడు, స్థానిక నాయకుడు వెలుకుర్తి చంద్రశేఖర్ ద్వారా సహాయం కోసం వెస్పోని ఆశ్రయించారు. వెస్పో గౌరవ దాతల సహకారంతో జనార్ధన చారికి రూ.52,700/- అందచేసింది. ఈ సందర్భంగా వెస్పో ట్రస్ట్ అధ్యక్షులు బంగారు తాతారావు మాట్లాడుతూ వైద్య ఖర్చులు భరించలేక, ఆర్థిక ఇబ్బందులు పడుతున్న జనార్ధన్ చారికి సమయానికి సహాయం చేసి ఆదుకొన్న గౌరవ దాతలకు హృదయపూర్వక ధన్యవాదములు తెలిపారు.

# చెన్నరావుపేట మండలం ఖాదర్ పేట, లింగాపురం గ్రామాల్లో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న గౌరవ మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి



చెన్నరావుపెట మే 5 (వుదయం న్యూస్ ప్రతినిధి )ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.

- లింగాపురం ఖాదర్ పేట గ్రామాలను నేనే అభివృద్ధి చేశాను..
- లింగాపురానికి చుట్టూ డబుల్ రోడ్లు, గ్రామంలో అంతర్గత సిసి రోడ్ల కోసం కోట్ల నిధులు ఇచ్చి నిర్మించాను.
- వ్యవసాయ యాంత్రీకరణ సబ్సిడీ పథకం జీవో దొంగ జీవో అంటివి.. మీ సొంత మండలంలోని మీ పార్టీ నాయకులతో పోలీస్ స్టేషన్ లో నాపై కేసు పెట్టిస్తివి . ఇప్పుడు ఏమైంది?
- జీవో సంగతి ఇప్పటివరకు తేల్చకుండా నువ్వు, నీ అధికారులు నిద్రబోతున్నారా.
- నేను తెచ్చిన ఈ వ్యవసాయ యాంత్రీకరణ పరికరాలు ఇప్పటికే నియోజకవర్గంలో నీ కార్యకర్తలతో పాటు రైతులు కూడా తీసుకున్నారు కదా. అది దొంగ జీవో ఎలా అవుతుందో మీరే చెప్పాలే?
- కేసీఆర్ గారి ప్రభుత్వం కంటే పాలన మరింత బాగా ఉంటుందని, కేసీఆర్ పథకాల కంటే మరింత మెరుగ్గా కాంగ్రెస్ పథకాలు ఉంటాయని అనుకొని నమ్మి ప్రజలు ఓట్లు వేశారు.
- గ్యారెంటీల పేరుతో అమాయక జనాన్ని గాలం వేశారు కాంగ్రెస్ పార్టీ వాళ్లు
- వరి పంటతో పాటు అన్ని పంటలకు క్వింటాల్ కు 500 బోనస్ అన్నారు. ఏమైంది? రైతుబందు ఎకరాకు 15000/అన్నారు ఏమైంది?
- 18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకు 2500 ఇస్తామన్నారు
- 2 లక్షల రైతు రుణమాఫీ అన్నారు?
- కళ్యాణాలక్ష్మితో పాటు తులం బంగారం అన్నారు.. ఏమైంది?
- ఉపాధిహామీ కూలీలకు సంవత్సరానికి 12,000 ఇస్తామన్నారు. ఏమైంది వ్యవసాయ కూలీలకు సంవత్సరానికి 15000 ఇస్తామన్నారు.. ఏమైంది?
- ఆటో డ్రైవర్లకు సంవత్సరానికి 12000 ఇస్తామన్నారు.. ఏమైంది ఆసరా పెన్షన్లను 4వేల వరకు పెంచుతామన్నారు. ఏమైంది కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి నాలుగు నెలలు పోయి ఐదు నెలలు కావస్తుంది, ఇంతవరకు పథకాల అమలులో స్పష్టత లేదు.
- నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనులకు స్థానిక ఎమ్మెల్యేనే అడ్డుపడుతున్నాడు
- కాబట్టి చెన్నారావుపేట మండల ప్రజలారా ఆలోచించండి ఆదరించండి
- మీ అమూల్యమైన ఓటును కారు గుర్తుకు ఓటేసి మాలోతు కవిత గారిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరుకుంటున్నాను.

ఈ ప్రచార కార్యక్రమంలో అర్ ఎస్ ఎస్. రాష్ట్ర డైరెక్టర్, జెడ్పీటిసి, మండల పార్టీ కన్వీనర్, పి ఎ సి ఎస్. చైర్మన్, ఎంపిటిసిలు, క్లస్టర్ భాద్యులు, తాజా మాజీ సర్పంచ్ లు, గ్రామ పార్టీ అధ్యక్షులు, అర్ ఎస్ ఎస్ కన్వీనర్లు, పార్టీ శ్రేణులు, తదితరులు పాల్గొన్నారు.

# క్యామ మల్లేష్ గెలుపు కోసం గడపగడపకు ప్రచారం




యాదాద్రి భువనగిరి / మే 5 వుదయం ప్రతినిధి : మోత్కూర్ మండలం అనాజిపురం గ్రామంలో ఇంటింటికి గడపగడపకు తిరిగి కెసిఆర్ బలపరిచిన అభ్యర్థి క్యామ మల్లేశం కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని పొన్నెబోయిన రమేష్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కొనతం యాకూబ్ రెడ్డి మార్కెట్ మాజీ చైర్మన్ కోరారు ఈ కార్యక్రమంలో రైతుబంధు మాజీ కోఆర్డినేటర్ కొండ సోమల్లు మండల ప్రధాన కార్యదర్శి గిరగాని శ్రీను పట్టణ పార్టీ అధ్యక్షులు జంగా శ్రీనివాస్ మండల మహిళా అధ్యక్షురాలు మల్లం అనిత పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి గజ్జి మల్లేష్ దాసరి తిరుమలేష్ సింగిల్ విండో డైరెక్టర్ పురుగుల మల్లయ్య మెట్టు జానమ్మ వల్లందాస్ వెంకటయ్య గ్రామ శాఖ అధ్యక్షులు మలిపెద్ది నర్సిరెడ్డి మాజీ సర్పంచ్ ఉప్పల యాదయ్య మాజీ ఉప సర్పంచ్ కోల్లు శంకరయ్య నిమ్మల సత్యనారాయణ చుక్క వెంకటయ్య చేకూరి వెంకటయ్య మలిపెద్ది సంతోష్ రెడ్డి నల్ల ఎల్లయ్య రాజు నరేష్ కిష్టయ్య రమేష్ వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ పార్టీ బహిరంగ సభను విజయవంతం చేయాలి.

### బిజెపి మండల అధ్యక్షుడు రాజు.



ఖానాపురం మే 5 వుదయం ప్రతినిధి.నేడు సోమవారం నర్సంపేట నియోజకవర్గంలో నిర్వహించే భారతీయ జనతా పార్టీ బహిరంగ సభను విజయవంతం చేయాలని భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు ఆబోతు రాజుయాదవ్ మండల ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షుడు మాట్లాడుతూ మహబూబాబాద్ పార్లమెంటు అభ్యర్థి ప్రొఫెసర్ మాజీ ఎంపీ అజ్మీర సీతారాంనాయక్ గెలుపే లక్ష్యంగా నర్సంపేటలో నిర్వహించే భారతీయ జనతా పార్టీ బహిరంగ సభకు మండలంలోని 20 గ్రామ పంచాయతీల పరిధిలోని తండాల్లోని ప్రజలు అత్యధికంగా తరలివచ్చి బహిరంగ సభను విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# భువనగిరి నియోజకవర్గం అభివృద్ధి కోసం చెయ్యి గుర్తుకు ఓటు వేసి చామల కిరణ్ కుమార్ రెడ్డిని గెలిపించుకుందాం -

### బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పాటుపడే కాంగ్రెస్ పార్టీని గెలిపిందాం - బాలగౌని వెంకటేష్ గౌడ్ తెలంగాణ గౌడ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్

యాదాద్రి భువనగిరి / మే వుదయం ప్రతినిధి : భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డిని చేయి గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని తెలంగాణ గౌడ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ బాలగౌని వెంకటేష్ గౌడ్ భువనగిరి పార్లమెంటు నియోజకవర్గం ప్రజలను కోరారు.

తెలంగాణ గౌడ సంఘ వర్కింగ్ ప్రెసిడెంట్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బాలగౌని వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ చామల కిరణ్ కుమార్ రెడ్డి మృదుస్వభావి స్నేహశీలి

ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండే వ్యక్తి బడుగు బలహీన వర్గాలకు సేవ చేయాలనే దృక్పథంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆశీస్సులతో భువనగిరి పార్లమెంటు నియోజకవర్గం లో ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్నాడు 25 సంవత్సరాలుగా అతనితో నాకు స్నేహబంధం ఉంది స్నేహానికి ప్రాణమిచ్చే వ్యక్తి ఎక్కడైనా అన్యాయం జరుగుతుందంటే అక్కడ జరిగే అన్యాయాన్ని దీటుగా ఎదుర్కొని న్యాయం వైపు నిలబడి గెలిపించే సత్తా ఉన్న నాయకుడు చిన్నప్పుడు నుండి ఎంతో కష్టపడే వ్యక్తి పేదల కష్టాలు తెలిసిన మనసున్న మనిషి పేదల కష్టాలను తీర్చే మంచి మనసున్న నాయకుడు నా మిత్రుడు చామల కిరణ్ కుమార్ రెడ్డి రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రజల అభివృద్ధి కోసం సంక్షేమం కోసం ప్రవేశపెట్టిన

ఆరు పథకాలను బలోపేతం చేయడమే కాకుండా ప్రతి ఇంటికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందే విధంగా త్వరలో జనగామ జిల్లాను సర్దార్ పాపన్న గౌడ్ జిల్లాగా పేరును మార్చి గౌడ అన్నలకు అంకితం

చేసే విధంగా ప్రయత్నం చేస్తున్నారు భువనగిరి నియోజకవర్గం అభివృద్ధి కోసం



బడుగు బలగైన వర్గాల అభ్యున్నతి కోసం పాటుపడే వ్యక్తి నా మిత్రుడు అందరికీ అజాతశత్రువు

చామల కిరణ్ కుమార్ రెడ్డి ని భువనగిరి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలందరికీ విజ్ఞప్తి చేశారు.

# బలరాం నాయక్ గెలుపు కోసం ఏజెన్సీలో కాంగ్రెస్ పార్టీ విస్తృత ప్రచారం.



బయ్యారం(వుదయం ప్రతినిధి)మే 5.బయ్యారం మండలంలోని ఏజెన్సీ గ్రామాల్లో మహబూబాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పోరిక బలరామ్ నాయక్ గెలుపును కాంక్షిస్తూ బయ్యారం మండలంలోని జగత్రావ్ పేట, బీరోని మడవ, రెడ్యాతండా, అల్లిగూడెం, కోయగూడెం, బోటితండా, పందిపంపుల, గ్రామాల్లో విస్తృత ప్రచారం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో బయ్యారం సోసైటీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు కంబాల ముసలయ్య, జిల్లా కార్యదర్శి వీరారెడ్డి, జెగత్రావ్ పేట మాజీ సర్పంచ్ కారం బాస్కర్,అల్లిగూడెం సర్పంచ్ ప్రసాద్,భూక్యా రవి నాయక్, ప్రభాకర్, గంగావత్ రవి నాయక్, పృథ్వి,తదితరులు పాల్గొన్నారు.

# దొంగతనాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి ఎస్ఐ యాకన్న



యాదాద్రి భువనగిరి / గుండాల మే 05 వుదయం ప్రతినిధి : గుండాల మండల కేంద్రంలోని వివిధ గ్రామాలలో ప్రస్తుతం దొంగతనాలు ఎక్కువగా జరుగుతున్నాయని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై యాకన్న ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మండలంలోని రెండు మూడు గ్రామాలలో దొంగతనాలు జరిగాయని ఈ సందర్భంగా ఎస్ఐ యాకన్న మాట్లాడుతూ ఒంటరిగా మహిళలు వృద్ధులు ఇంటికి తాళాలు వేసిన ఇండ్లను రాత్రి సమయంలో మేడపై పనుకునే ఇంటి బయట పడుకునే వారి ఇండ్లను దొంగలు టార్గెట్ చేసి దొంగతనాలు చేస్తున్నారని అన్నారు ఇంటికి తాళం వేసి ఊర్లకు వెళ్లినప్పుడు పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు మీ ఇండ్లలో మీ విలువైన వస్తువులను అపహరణకు గురికాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. మీరు ఊర్లకు వెళ్ళినప్పుడు ఎటైనా బయటికి వెళ్లినప్పుడు పోలీసు వారికి సమాచారం ఇచ్చి ఊరికి వెళ్లాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# మాలోత్ కవిత గెలుపు కై పలు గ్రామాల్లో బి.ఆర్.ఎస్ పార్టీ విస్తృత ప్రచారం.



బయ్యారం(వుదయం ప్రతినిధి)మే 5.మండలంలోని సింగారం,కొత్తపేట, గంధంపల్లి,సంతులల్ పోడు తండా, బంజరతండా, జగ్గుతండా,బిసి కాలని మరియు మండల కేంద్రంలోని బిసి కాలని,రుద్రమదేవి వీధి,జాఫర్ బాద్ మరియు ఇర్సులాపురం, రామచంద్రా పురం గ్రామంలలో భారాస ఇల్లందు మాజీ శాసన సభ్యురాలు భానోత్ హరిప్రియ నాయక్,జడ్పీ చైర్ పర్సన్ అంగోత్ బిందు ఓటర్లను కలిసి ఓటును అభ్యర్ధించినారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ బయ్యారం మండల అధ్యక్షులు వైస్ఎంపిపి తాత గణేష్,పాక్స్ వైస్ చైర్మన్ గంగుల సత్యనారాయణ,మండల నాయకులు ఏనుగుల ఐలయ్య, ఆంగోత్ శ్రీకాంత్, యూత్ అధ్యక్షులు బాణోత్ లక్ష్మిన్ నాయక్ , మండల ప్రచార కార్యదర్శి రెపాకుల వెంకన్న,మాజీ సర్పంచ్ వాంకుడోత్ జగన్,బండమీది సంపత్,జర్పుల శ్రీను, మండల నాయకులు, యూత్ నాయకులు గ్రామ శాఖ అధ్యక్ష కార్యదర్శులు, ఎంపిటిసిలు మాజీ సర్పంచ్లు ఉప సర్పంచులు వార్డు మెంబర్స్ , తదితరులు పాల్గొని పార్లమెంట్ అభ్యర్ధి మాలోత్ కవిత గెలుపును ఆకాంక్షిస్తూ ప్రచారం చేయడం జరిగింది.

# ఘనంగా దంతూరి శ్రీనివాస్ గౌడ్ పుట్టిన రోజు వేడుకలు



యాదాద్రి భువనగిరి / మే వుదయం ప్రతినిధి : జై గౌడ్ ఉద్యమ నాయకులు, రాష్ట్ర సోషల్ మీడియా కో ఆర్డినేటర్ దంతురి శ్రీనివాస్ గౌడ్ పుట్టిన రోజు వేడుకలు మిత్రుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు దంతురి బాస్కర్ గౌడ్, తీగల మహేష్ గౌడ్, కొల ప్రవీణ్ గౌడ్, దంతురి నరేష్ గౌడ్, రోహిత్ గౌడ్, ప్రశాంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# పోలింగ్ కేంద్రాల్లో వసతులు కల్పించాలి.

**- మహిళలకు ప్రత్యేక క్యు లైన్లు ఏర్పాటు చేయాల**
**- టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి "పులివర్తి నాని" డిమాండ్.**



తిరుపతి జిల్లా, చంద్రగిరి, మే 05(వుదయం ప్రతినిధి) పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ కేంద్రాల్లో సరైన వసతులు లేక ఉద్యోగస్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆరోపిస్తూ చంద్రగిరి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని నిరసన తెలిపారు. ఆదివారం మహిళా యూనివర్సిటీలో పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ జరిగింది. ఉదయం నుంచి ఉద్యోగస్తులు పోలింగ్ కోసం బారులు తీరారు. కేవలం ఒక్క హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయడంతో అనుమానాలు ఉన్న ఓటర్లు గందరగోళానికి గురయ్యారు. తాగునీరు, కుర్చీలు లేకపోవడం, షామియానాలు ఏర్పాటు చేయకపోవడంతో ఎండ తీవ్రతకు ఉద్యోగస్తులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. మహిళలకు ప్రత్యేక క్యు లైన్లు ఏర్పాటు చేయకపోవడంతో పులివర్తి నాని ఆగ్రహం వ్యక్తం చేశారు. రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. వెంటనే స్పందించిన ఆర్వో తాగునీరు, కుర్చీలు, షామియానాలు ఏర్పాటు చేశారు. మరో రెండు రోజులు కూడా పోస్టల్ బ్యాలెట్ ఓటర్లకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఆర్వో కు విజ్ఞప్తి చేశారు. ఒక్కో ఓటరుకు 20 నిమిషాలకు పైగా సమయం పడుతుందని మరో రెండు రోజులు పోలింగ్ ను పొడిగిస్తే ఉద్యోగులకు ఉపసమనం దొరుకుతుందని ఆర్వో కు పులివర్తి నాని తెలిపారు.

# భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యం వర్షంలో కూడా ఆగని ప్రచారంలి





కట్టంగూర్ మే 5 (వుదయం విలేఖరి) పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం నాడు కట్టంగూర్ మండలకేంద్రంలో నిర్వహించిన రోడ్ షో లో మునుగోడు ఎమ్మెల్యే భువనగిరి పార్లమెంటు ఎన్నికల ఇన్చార్జి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి , నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశంగారు, భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి ర్యాలీని నిర్వహించారు.గాలి వానను సైతం లెక్కచేయని ప్రజలు భారీ ఎత్తున తరలివచ్చిన కాంగ్రెస్ శ్రేణులు ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.రైతు భరోసా కూడా అర్హులైన రైతులందరికీ పూర్తి చేస్తామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు రైతు రుణమాఫీ ఆగస్టు 15లోపుపూర్తిచేస్తామనియాదగిరిగుట్టలక్ష్మీనరసింహస్వామి సాక్షిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు బిఆర్ఎస్ బిజెపి నేతలు చేసే తప్పుడు ప్రచారాలను ప్రజలను నమ్మొద్దు పేద ప్రజల సంక్షేమం అభివృద్ధి కోరుకోలేని వారికి అధికారమే లేదు , అందుకే మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీకి ప్రజలు గుణపాఠం చెప్పారు.కాంగ్రెస్ పార్టీకి మద్దతిచ్చి అధికారంలోకి తీసుకొచ్చారు. అదే స్ఫూర్తితో ఈ పార్లమెంట్ ఎన్నికలలో ఈనెల 13న జరిగే ఎన్నికలలో కాంగ్రెస్పార్టీకిఓటేసినన్నుమెజారిటీతోగెలిపించగలరు.నియోజకవర్గ అభివృద్ధి కోసం ఎమ్మెల్యే రాజగో రాజగోపాల్ రెడ్డి వేముల వీరేశం తో కలిసి పనిచేస్తాను ఒక్కసారి అవకాశం ఇవ్వండి ఆశీర్వదించండి ఈనెల 13న జరిగే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు ఓటేసి నన్ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో. శాసనమండలి డిప్యూటీ మాజీ చైర్మన్ నేతి విద్యాసాగర్, కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టో మెంబర్ చామల శ్రీను, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దైద రవీందర్,మండల పార్టీ అధ్యక్షులు పెద్ది సుక్కయ్య , మాద యాదగిరి,సుంకరబోయిన నర్సింహ ,ప్రజా ప్రతినిదులు,మాజీ ప్రజాప్రతినిధులు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు..

# పూర్ణ చారి జన్మదిన సందర్భంగా పండ్లు పంపిణీ చేసిన ఓబీసీ నాయకులు.



పరకాల మే 5 (వుదయం ప్రతినిధి ): బిజెపి ఓబీసీ మోర్చా హనుమకొండ జిల్లా అధ్యక్షులు, పరకాల మున్సిపాలిటీ 9వ వార్డు కౌన్సిలర్ బెజ్జంకి పూర్ణ చారి పుట్టిన రోజు సందర్భంగా హనుమకొండలోని అతిది దివ్యాంగుల అనాధాశ్రమంలో దివ్యాంగులకు, అనాధ బాల బాలికలకు, పాలు, బ్రెడ్డు, పండ్లు, ఆహార పదార్థములు అందజేసిన ఒబిసి మోర్చా హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షుడు బాణాల శ్రీనివాస్, ప్రవీణ్, మల్లికార్జున్ , సులోచన భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# పోలీసులు పెట్రోలింగ్ చేస్తుండగా పట్టు బడిన గంజాయి.

**-కేసు నమోదు**
**-ఎస్ ఐ మౌలానా**



బయ్యారం (వుదయం ప్రతినిధి),మే 5.బయ్యారం ఎస్ ఐ మౌలానా తన సిబ్బందితో కలిసి బయ్యారం లో ఆదివారం సాయంత్రం పెట్రోలింగ్ చేస్తుండగా గంజాయి పట్టుకొని బాదితులను కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బయ్యారం ప్రధాన రహదారిపై డిసిసి బి బాంక్ వద్దకు రాగా అక్కడ ఒక వ్యక్తి తెలుపురంగు బస్తా తో ఉండి అనుమానాస్పదంగా కనిపించగా, వెంటనే అతడిని పట్టుకొని విచారించి బస్తా లో ఏముంది అని అడిగి తనిఖీ చేయగా,అందులోచింతపండు ,గంజాయి ఉంది అని సమాధా ఇవ్వగా, వెంటనే అట్టి సమాచారాన్ని పై అధికారులకు తెలియజేసి పంచుల సమక్షం లో పంచనామా చేసి బస్తాను తెరిచి చూడగా అట్టి బస్తాలో చింతపండు మధ్యలో గోధుమ రంగు ప్లాస్టిక్ టేప్ తో చుట్టబడిన 5 ప్యాకెట్లలో గంజాయి ఉన్నట్లు గమనించి వాటిని ఎలక్ట్రానిక్ కాంటా తూకం వేసి చూడగా మొత్తం 9.560, కేజీ ల గంజాయి ఉన్నది. వెంటనే సదరు వ్యక్తి నుంచి అదుపులోకి తీసుకొని,గంజాయి సీజ్ చేసి ,కేసు నమోదు చేసిన ట్లు ఎస్ ఐ మౌలానా మీడియా కు తెలిపారు . ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది రంజిత్, అనిల్ ,రమేష్, , పంచాయతీ కార్యదర్శి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# అచ్చంపేటలో వేసవి సంగీత, నృత్య శిక్షణ శిబిరం ప్రారంభం




అచ్చంపేట 2024 మే05 (వుదయం ప్రతినిధి) నాగర్ కర్నూల్... స్వర్ణభారతి కళానిలయం కల్వకుర్తి వారి ఆధ్వర్యంలో అచ్చంపేట పట్టణంలోని స్థానిక న్యూ ఎక్సీడ్ ఉన్నత పాఠశాలలో ఆదివారం వేసవి సంగీత నృత్య శిక్షణ శిబిరంను ఆ పాఠశాల కరస్పాండెంట్ కపిలవాయి చంద్రమోహన్, సీనియర్ కళాకారుడు టి. రఘుపతి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... 17 సంవత్సరాల కళా అనుభవం కలిగిన స్వర్ణభారతి కళానిలయం కల్వకుర్తి వారు అచ్చంపేట పట్టణంలో వేసవి శిక్షణ శిబిరం ఏర్పాటు చేయడం చాలా సంతోషమని, చిన్నారులు వేసవి సెలవులు వృధా చేయకుండా ఈ శిబిరంలో చేరి కళను నేర్చుకోవాలని, శారీరక వ్యాయామం, మానసిక ప్రశాంతత వీటి ద్వారా కలుగుతాయన్నారు. చదువుతో పాటు ఇలాంటి కళల్లో ఆరి తేరాలని శిబిరంలో ఎక్కువ మంది పాల్గొని దిగ్విజయం చేయాలని కోరారు. సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు నారోజు మోహన్ మాట్లాడుతూ... 30 రోజుల పాటు కొనసాగే ఈశిబిరంలో కూచిపూడి నృత్యం, జానపద నృత్యం, పాశ్చాత్య నృత్యాలతో పాటు లలిత సంగీతం, సంగీత వాయిద్యాలలో శిక్షగానిచ్చి
శిబిరం చివరి రోజున ముగింపు ఉత్సవాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ కార్యదర్శి నరేషాచారి, నృత్య గురువు అంజి,కళ్యాణ్, చిన్నారులు, చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# పిడుగు పాటుకు వ్యక్తి మృతి



ములుగు, మే 5, టవుదయం. ప్రతినిధి ములుగు జిల్లా ఏటూరునాగారం మండల కేంద్రంలో లోని మిర్చి కల్లాల వద్ద బరకం కప్పుతుండగ పిడుగు పడి బాస బుల్లయ్య అనే రైతు మృతి

# బడుగు బలహీన వర్గాల ఆత్మబంధువు కాంగ్రెస్

**-వికలాంగుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి**
**-పెద్దపెల్లి ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ ని అత్యధిక మెజారిటీతో గేలిపించాలి**
**-తెలంగాణ వికలాంగుల సహకార సంస్థ కార్పొరేషన్ చైర్మన్ ముత్తీనేని వీరయ్య**



ధర్మపురి మే 05(ఉదయం విలేకరి):బడుగు బలహీన వర్గాల ఆత్మబందువు కాంగ్రెస్ అని,వికలాంగుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని,పెద్దపెల్లి ఎంపి అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ ని అత్యధిక మెజారిటీతో గేలిపిం చాలని తెలంగాణ వికలాంగుల సహకార సంస్థ కార్పొరేషన్ చైర్మన్ ముత్తీనేని వీరయ్య అన్నారు. ఆదివారం పట్టణంలో విజయ సంకల్ప యాత్ర -2లో భాగంగా మీడియా సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా వీరయ్య మాట్లాడుతూబడుగు,బలహీనవర్గాల,వికలాంగుల,వితంతువుల,వృద్ధుల,ఒంటరి మహిళల,గీత కార్మికులు,బీడీ కార్మికులకు, పెరిక కులస్తుల ఆత్మబంధువు కాంగ్రెస్ కె ఓటువేయాలని సూచించారు. వికలాంగులకు ప్రభుత్వ హెూం హాస్టల్ లు, విద్య లో, ఉద్యోగం లో రిజర్వేషన్ల ను ఇచ్చింది కాంగ్రెస్ అని ఇలా ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టీ అమలు చేసిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వంశీకృష్ణ ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలి అని కోరారు. కాంగ్రెస్ పార్టీ విడుదల చేసిన మేనిపేస్టో లో 6 అంశాలని కేంద్రము లో అధికారం లోకి రాగానే అమలు చెస్తాం అన్నారు. బీజేపీ బిసి,ఎస్సి,ఎస్టీ వికలాంగుల రిజర్వేషన్ ఎత్తి వేయాలని కుట్ర చేస్తుందన్నారు. బిఆర్ఎస్ మాత్రం వికలాంగులకి మొండి చేయి చూపిందని,గతంలో కాంగ్రెస్ వికాలంగులకు 5% కేటాయించి అని జీవోలు ఇచ్చి అమలు చేసింద ని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు సంఘనబట్ల దినేష్,వేముల రాజేష్,చిలుములలక్ష్మణ్,సింహారాజు.ప్రసాద్,జగిత్యాల జిల్లా పెరిక కుల నాయకులు, అంకత గంగాధర్, రాందేని మొగిలిఅక్కల లింగన్న,గొల్ల శ్రీకాంత్, రఘు, అనిల్,శరత్, శ్రీనివాస్, నాయకు లు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీ గెలుపే లక్ష్యంగా ఎన్నికల ప్రచారం.



లక్షెట్టిపేట మే 5: (వుదయం విలేఖరి): కాంగ్రెస్ పార్టీ పెద్దపెల్లి ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీ గెలిపే లక్ష్యంగా
పార్లమెంట్ ఎన్నికల ప్రచారాన్ని ఆదివారం మున్సిపాలిటీ పరిధిలోని నాలుగో వార్డు, పదకొండో వార్డులో గడప గడపకు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.........రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల ప్రకారం గడ్డం వంశీకృష్ణని నియోజకవర్గానికి ముప్పైవేల మెజారిటీ చొప్పున ఏడు నియోజకవర్గాలలో రెండు లక్షల పై చిలుకు మెజారిటీ వచ్చేలా ప్రచారం చేయడం జరిగింది. అంతేకాకుండా రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలుపరచిన విధానాన్ని ప్రజలకు తెలియజేస్తూ పార్లమెంటు ఎన్నికల్లో కూడా భారీ మెజారిటీ వచ్చేలా గడ్డం వంశిని ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమం లో పట్టణ అధ్యక్షులు అరీఫ్, జిల్లా ఉపాధ్యక్షుడుచింత అశోక్ కుమార్, ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుత్తికొండ శ్రీధర్, మైనార్టీ టౌన్ ప్రెసిడెంట్ నవాబ్ ఖాన్,సూరం చంద్రమౌళి, మేడి లక్ష్మణ్, అమీర్,హాజీ,బాణాల రమేష్,చిన్న రమేష్,కొత్త వెంకటేశ్వర్లు,వెంకటస్వామి, బొప్పు సతీష్,,శ్రీకర్,హఫీజ్, అబ్బు, సుధాకర్ నడిమెట్ల రాజన్న మరియు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# బెల్ట్ షాపులపై పోలీసుల ఉక్కుపాదం

**- మర్రిగూడ ఎస్సై రంగారెడ్డి ఆధ్వర్యంలో ముమ్మర తనిఖీలు**




మర్రిగూడ, మే 05 (వుదయం ప్రతినిధి): అక్రమంగా మద్యం విక్రయిస్తున్న బెల్ట్ షాపు నిర్వాహకులపై మర్రిగూడ పోలీసులు ఉక్కు పాదం మోపుతున్నారు. స్థానిక ఎస్సై కే. రంగారెడ్డి ఆధ్వర్యంలో పలు గ్రామాల్లో తనిఖీలు నిర్వహిస్తూ మద్యపాన నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు చేపడుతున్నారు. బుధవారం నాడు మండల పరిధిలోని లెంకలపల్లి గ్రామానికి చెందిన దాసరి నరసింహ బెల్టు షాపు నిర్వహిస్తున్నట్లు పక్కా సమాచారం అందడంతో తనిఖీలు నిర్వహించి సుమారు 5 వేల రూపాయల విలువైన మద్యం సీసాలను స్వాధీనం చేసుకుని, నిర్వాహకుడిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా బెల్టు షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

# టిడిపి లోకి పోటెత్తుతున్న వలసలు.

**- ఓటేరు వైసీపీ నుంచి టీడీపీలో చేరికలు.**



తిరుపతి జిల్లా, చంద్రగిరి, మే 05(వుదయం ప్రతినిధి): తిరుపతి రూరల్ మండలం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి తెలుగుదేశం పార్టీలోకి వలసలు పోటెత్తుతున్నాయి. ఉదయం, మధ్యాహ్నం రెండు పంచాయితీల నుంచి వైసీపీ నేతలు భారీ స్థాయిలో టీడీపీ తీర్థం పుచ్చుకోగా.. తాజాగా ఓటేరు పంచాయతీకి చెందిన వైసీపీ నేతలు రమేష్, మోహన్, అజయ్, మనీ, గుర్రప్ప, సాయి, లోకేష్, బాల, అజయ్ చంద్రగిరి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని తనయుడు పులివర్తి వినీల్ సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. రౌడీయిజం, గంజాయి, కబ్జాలు, దాడులు ఆక్రమణలు తప్ప వైసీపీ పాలనలో మంచికి చోటు లేదని కొత్తగా పార్టీలో చేరిన వారన్నారు. చంద్రగిరిలో ప్రశాంత వాతావరణం కావాలన్నా... అభివృద్ధి పరుగులు పెట్టాలన్నా తెలుగుదేశం పార్టీతో సాధ్యమని చెప్పారు. ఓటమి చెందినా నిత్యం ప్రజా సమస్యలపై పోరాడుతున్న పులివర్తి నాని తోనే భవిష్యత్తు కు గ్యారెంటీ ఉంటుందని ఆయనను భారీ మెజారిటీతో గెలిపించుకుంటామని స్పష్టం చేశారు.

# కాంగ్రెస్ పార్టీతోనే అన్ని వర్గాల అభివృద్ధి



బెల్లంపల్లి, మే5 (వుదయం ప్రతినిధి)కాంగ్రెస్ పార్టీ గెలుపుతోనే అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి సాధ్యమని బెల్లంపల్లి, చెన్నూర్ ఎమ్మెల్యేలు వినోద్, వివేక్ లు అన్నారు. పార్లమెంట్ ఎన్నికల నేపద్యంలో ఆదివారం
బెల్లంపల్లి పట్టణంలోని మార్కెట్లో కూరగాయలు పండ్లు అమ్ముతూ వ్యాపారులను చేతి గుర్తుకు ఓటు వేసి గడ్డం వంశీ కృష్ణ ను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. అనంతరంకాంటా చౌరస్తాలో నిత్య జనగణమన కార్యక్రమంలో పాల్గొనిరోజువారి కూలీలకు అల్పాహారం అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ వెంకట్రావు, మున్సిపల్ చైర్పర్సన్ జక్కుల శ్వేత, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చిలుముల శంకర్, నాతరి స్వామి, రొడ్డ శారదా, కార్యకర్తలు, వ్యాపారస్తులు, అభిమానులు పాల్గొన్నారు

# చక్కని ఆరోగ్యం

## అరిటాకు భోజనం గురించి తెలిస్తే ప్లేట్లలో అస్సలు తినరు.. అన్నంలో విషం కలిపితే ఈజీగా తెలుసుకోవొచ్చు



హైదరాబాద్ ,(ఏ.ఎం.ఎస్): పూర్వం అరిటాకుల్లోనే భోజనాలు చేసేవారు. ఇప్పుడంటే రకరకాల మార్పులవల్ల చాలాచోట్ల తగ్గిపోయినా, ఇప్పటికీ కొందరు శుభకార్యాలకు అరిటాకే వాడుతున్నారు. అరటి ఆకులు, అరటి ప్రయోజనాలు, అరటి ఆకులతో ప్రయోజనాలు.అరటి.పూర్వం అరిటాకుల్లోనే భోజనాలు చేసేవారు. ఇప్పుడంటే రకరకాల మార్పులవల్ల చాలాచోట్ల తగ్గిపోయినా, ఇప్పటికీ కొందరు శుభకార్యాలకు అరిటాకే వాడుతున్నారు. కొన్ని హోటల్స్‌లో ఇప్పటికీ అరిటాకు భోజనమే. వండిన పదార్థాలకు రుచి తీసుకువచ్చే అరిటాకులో భోజనం చేయడంవల్ల రకరకాల ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. భారతీయ సంప్రదాయంలో ముఖ్యంగా దక్షిణాదిలో అరిటాకు భోజనం సహజం. అరిటాకు భోజనం మనకు అనాదిగా వస్తున్న ఆచారం. దీన్నొక సంప్రదాయంగా పాటిస్తారు. అరిటాకుపై వేడి వేడి అన్నం, పప్పు, నెయ్యి తదితర వంటకాలు వడ్డించుకుని భుజిస్తే ఆ రుచి వర్ణనాతీతం.చాలా పాత్రలు ఉపయోగిస్తారుభోజనానికి ఉగయోగించే పాత్రలు అనేకం. బంగారం, వెండి, కంచు, స్టీలు, అల్యూమినియం, గాజు, పింగాణిలతో తయారుచేసిన పాత్రలను ఉపయోగిస్తారు. అలాగే కొందరు అరటి, మోదుగ, మఱ్ఱి, బాదం ఆకులతో కుట్టిన విస్తర్లలో భోజనం చేస్తారు.రాజులు అలా తినేవారుపూర్వం రాజులు, జమిందార్లు బంగారు పళ్ళాలను ఉపయోగించేవారు. కొంతమంది వెండికంచాల్లో తినేవారు. మిగిలినవారు భోజనానికి ప్రతిరోజూ అరిటాకు లేక మోదుగ విస్తర్లను ఉపయోగించేవారు. శుభకార్యాలు, వివాహం, ఉపనయనం తదితర సంధర్భాలలో అరిటాకులో భోజనం పెట్టేవారు. కాలక్రమేణా స్టీలు, గాజు, పింగాణి పళ్ళాలు వాడుకలోకి వచ్చయి.ఎన్ని రకాల పళ్ళాలు వచ్చినా అన్నిట్లోకి అరిటాకులో భోజనం చేయడం మిక్కిలి శ్రేష్టం. పచ్చటి అరిటాకులో వేడివేడి పదార్థాలను వేసుకొని తినడంవల్ల శరీరానికి కాంతి వస్తుంది. ఆకలి పుడుతుంది. మోదుగ, మఱ్ఱి, రావి ఆకులను ఎండబెట్టి విస్తర్లను తయారుచేస్తారు. కానీ అరిటాకును పచ్చిగా ఉన్నపుడే ఉపయోగిస్తారు.తొందరగా జీర్ణమవుతుందిపచ్చి అరటి ఆకులో పెట్టు కొని ఆహారం తింటే తొందరగా జీర్ణమవుతుంది. అరిటాకులు దొరికితే దాంట్లోనే అన్నం తిన్నడం శ్రేయస్కరం. పూర్వం భోజనానికి విస్తర్లు, నీళ్ళు తాగడానికి ఆకు దోనెలను ఉపయోగిస్తారు. అలాగే మోదుగ ఆకులతోకుట్టిన విస్తరిలోఅన్నంతింటే జ్ఞాపకశక్తి పెరుగుతుందంటున్నారు. మనస్సుకు ప్రశాంతత లభిస్తుంది. మర్రిచెట్టు విష్ణువు స్వరూపం. మర్రి ఆకులో అన్నంతింటే క్రిమిరోగ నివారణి, కళ్ళకు సంబంధించిన దోషాలు తొలిగిపోయి ఆరోగ్యం బాగుపడుతుంది. పేగులలోని క్రిములు నాశనంముఖ్యంగా అరటి, మోదుగ, మర్రి ఆకు విస్తర్లలో భోజనం చేస్తే పేగులలోని క్రిములు నాశనమవుతాయని ఆయుర్వేదంలో చెప్పారు. కాలక్రమేణా ఈ అలవాట్లు మారిపోయాయి. చాలామందికి విస్తరిలో భోజనం చేయడం అపురూపమైంది. కాంక్రీట్ జంగిల్ గా పేరొందిన నగరాలలో కూడా పండుగలు, పర్వదినాలలో మార్కెట్లో అరటిఆకులు అమ్ముతున్నారు.ఇప్పటికీ..వాటిని కొనుక్కుని ఆ రోజు వాటిలో భోజనం చేసేవారు ఉన్నారు. ఇప్పటికీ కొన్నిప్రాంతల్లోని హోటళ్ళలో ఆకులోనే భోజనం పెడుతున్నారు. దీన్నిబట్టి ఆకుల్లో భోజనం చేయడానికి ఎంతటి ప్రాముఖ్యత ఉందో అర్థం చేసుకోవచ్చు. అన్నంలో విషం కలిపితే..శత్రువైనా సరే ఆకలితో ఉన్నవాడికి అన్నం పెట్టే గొప్ప సంప్రదాయం మనది. అలా శత్రువుకి భోజనం పెట్టేటప్పుడు ఆ అన్నంలో విషం కలిపారేమో అన్న భయం వుంటుంది. అదే అరటి ఆకులో భోజనం పెడితే ఒకవేళ విషం కలిపితే ఆ ఆకు నల్లగా మారి అన్నంలో విషం వుందని తెలుస్తుంది. కనుక అరటి ఆకులో అన్నం పెట్టినప్పుడు మన శత్రువులు కూడా ప్రశాంతంగా భయం లేకుండా తింటారు.ఒకప్పుడు అంతా అరటి ఆకుల్లోనేవివాహాది శుభకార్యాల్లో భోజనాలు అరటి ఆకుల్లో పెట్టే ఆచారం తరతరాలుగా వస్తోంది. ఇప్పుడంటే వంట చేసే ఓపిక, వడ్డించే తీరిక లేదని చెప్పేసి అంతా క్యాటరింగ్ భోజనాలపై ఆధారపడుతున్నారు కానీ ఒకప్పుడు అంతా అరటి ఆకుల్లోనే భోజనాన్ని వడ్డించేవారు. ఇప్పుడు కూడా ఈ అరటి ఆకుని పళ్లెంలాగ బోర్లిస్తేఉప్పు ఎక్కువైన పదార్థం ఏదైనా కూడా దాన్ని తినలేక బైట పడేయకండి. ఉప్పుఎక్కువైన పాత్రమీద మూత తీసేసి మూత స్థానంలో అరటి ఆకుని పళ్లెంలాగ బోర్లించి కొంచెం సేపు పొయ్యిమీద పెట్టి వేడి చేయండి. అందువలన ఆ పదార్థంలోని ఉప్పు తగ్గి రుచిగా తయారవుతుంది.అలాగే అరటి చెట్టునుంచి వచ్చే అరటి పండు కూడా ఆరోగ్యానికి మేలు చేకూరుస్తుంది.

## అల్లం వలన జుట్టు పొందే ఆశ్చర్యకరమైన ప్రయోజనాలు



హైదరాబాద్ ,(ఏ.ఎం.ఎస్): అల్లం- మన దైనందిన ఆహారపదార్థాల తయారీలో వినియోగించే ముఖ్యమైన దినుసు. ఏదో ఒక సందర్భంలో మనందరం అల్లం టీ కొరకు అల్లాడినవారమే! అవునా, కాదా? అల్లంతో మన చర్మం మరియు జుట్టుకు ఒనగూరే ఆరోగ్య ప్రయోజనాలు ఎన్నో ఉన్నాయి. అల్లంలో ఉండే సుగుణాలు మన చర్మ మరియు కేశ సౌందర్య సంరక్షణకు ఉపయోగపడతాయనడంలో అనుమానమే లేదు! కనుక మన దైనందిన కేశ సంరక్షణ కొరకు అల్లం వినియోగించడానికి ఆలోచన ఎందుకు?అల్లంలో యాంటీఆక్సిడెంట్లు మరియు మెగ్నీషియం, పొటాషియం మరియు కాపర్ వంటి ఖనిజాలు సమృద్ధిగా ఉన్నందున, ఇది జుట్టు ఎదుగుదలను ప్రోత్సహిస్తుంది. జుట్టు ఎదుగుదలను పెంపొందించడంతో పాటుగా చుండ్రు, మాడు పొరిబారడం వంటి సమస్యలను కూడా నివారిస్తుంది.కనుక మనందరం అల్లం చేసే అద్భుతాలను ఈ వ్యాసం ద్వారా తెలుసుకుందాం. అల్లం చేసే మేలు ఏమిటి? మనకు అల్లం మామూలుగా ఆరోగ్యానికి చేసే మంచి గురించి తెలుసు.మనకు తెలియని ఆసక్తికరమైన అంశాలను గురించి, జుట్టుకు చేసే మేలు గురించిన సమాచారం గురించి ఇప్పుడు తెలుసుకుందాం!1. చికాకు పుట్టించే చుండ్రు నుండి విముక్తి:నిజమే, చుండ్రు కలిగించే అసౌకర్యం అంతాఇంతా కాదు. కానీ మనమేమి చేయగలం? ఎన్ని రకాల షాంపూలు వాడినా ఉపశమనం దొరకదు. పార్లర్లకు వెళ్లి ప్రతిసారి ఖరీదైన చికిత్సలు చేయించుకోలేము. ఇటువంటి సమయంలో అల్లం మనకు అక్కరకు వస్తుంది. అల్లంలో ఉండే యాంటీమైక్రోబియల్ లక్షణాలు చుండ్రును నివారించడంలో సహాయపడటమే కాక జుట్టు రాలడాన్ని అరికడుతుంది.2. అయ్యయ్యో! జుట్టు తెగ రాలిపోతుందే!:జుట్టు రాలడానికి చుండ్రు కూడా ఒక ముఖ్య కారణం. కానీ దాన్ని నిరోధించడానికి మన దగ్గర మంచి పరిష్కారం ఉంది. అల్లంలో ఉండే మెగ్నీషియం, పొటాషియం మరియు ఫాస్ఫరస్ జుట్టుకు పోషణను అందించి, జుట్టు రాలడాన్ని అరికడుతుంది.3. కాస్త ఆగండి, మీరు పొడిబారిన జుట్టుతో ఇబ్బంది పడుతున్నారా?:ఇది మనం ఎదుర్కొనే అవాంతరం. పొడిబారిన జుట్టు పెళుసుగా మారి, సులువుగా తెగిపోతుంది. ఇటువంటప్పుడు అల్లం సహజమైన కండీషనర్ గా పనిచేసి జుట్టు తెగిపోవడాన్ని అరికడుతుంది. ఇది మీ జుట్టులోని తేమను కోల్పోనివ్వదు.4. మీ జుట్టు కోరుకునేది పోషణ మాత్రమే:అవును , ఈ పని అల్లం చేసి చూపిస్తుంది! అల్లంలో ఉండే కొవ్వు ఆమ్లాలు జుట్టుకు పోషణను అందించి ఆరోగ్యంగా , బలంగా మారుస్తాయి.5. వావ్! అల్లం రక్తప్రసరణను మెరుగుపరుస్తుంది:ఇక్కడ ఇంకో విషయాన్ని గుర్తుపెట్టుకోవాలి. అల్లంలో ఉండే "జింజెరాల్" రక్తనాళాలను విశ్రాంతపరచి రక్తప్రసరణ మెరుగుపరుస్తుంది. ఇది కేశాలకు అవసరమైన పోషణను అందించి జుట్టును పెరిగేట్టు చేస్తుంది.1. అల్లం మరియు కొబ్బరినూనె: అల్లంను కొబ్బరినూనెతో కలిపి వాడితే ఎంతో ప్రయోజనం చేకూరుతుంది.కావలసిన పదార్థాలు:1 టేబుల్ స్పూన్ తురిమిన అల్లం1 టేబుల్ స్పూన్ కొబ్బరినూనెవాడే విధానం: చిన్న గిన్నె తీసుకుని అందులో అల్లం తరుగు వేయండి. దీనికి కొబ్బరినూనె చేర్చి బాగా కలపండిక ఐదునిమిషాలు ఆగి, జుట్టును పాయలుగా విడదీస్తూ, మొత్తం అంతటికీ శుభ్రంగా పట్టేలా ఈ మిశ్రమాన్ని రాసుకుని, అయిదు నిమిషాలు పాటు మర్దన చేసుకోండి.ఈ మిశ్రమాన్ని మాడుకు కూడా బాగా పట్టించి మర్దన చేసుకోండి. అరగంట తరువాత జుట్టును చల్లని నీటితో షాంపూను ఉపయోగించి శుభ్రం చేసుకోండి. ఇలా వారానికి రెండుసార్లు చేస్తే ఆశించిన ఫలితాన్ని అందుకోవచ్చు.2. అల్లం మరియు నిమ్మరసం:నిమ్మరసంతో కలిపి అల్లాన్ని ఉపయోగించినపుడు, మాడు యొక్క %జూ౧% సమతుల స్థితికి చేరుకుని లోపలనుండి పోషణను అందిస్తుంది.కావలసిన పదార్థాలు:2 టేబుల్ స్పూన్ల తురిమిన అల్లం౧ టేబుల్ స్పూన్ నిమ్మరసం3 టేబుల్ స్పూన్ల నువ్వులనూనెవాడే విధానం: చిన్న గిన్నె తీసుకుని అందులో అల్లం తరుగు వేయండి. దీనికి నిమ్మరసం, నువ్వులనూనె చేర్చి బాగా కలపండి. ఒక ఐదునిమిషాలు ఆగి, జుట్టును పాయలుగా విడదీస్తూ, మొత్తం అంతటికీ శుభ్రంగా పట్టేలా ఈ మిశ్రమాన్ని రాసుకుని, అయిదు నిమిషాలు పాటు మర్దన చేసుకోండి.ఈ మిశ్రమాన్ని మాడుకు కూడా బాగా పట్టించి మర్దన చేసుకోండి. అరగంట తరువాత జుట్టును చల్లని నీటితో షాంపూను ఉపయోగించి శుభ్రం చేసుకోండి. ఇలా వారానికి రెండుసార్లు చేస్తే ఆశించిన ఫలితాన్ని అందుకోవచ్చు.3. అల్లం, దోసకాయ మరియు నిమ్మరసం:దోసకాయలో విటమిన్ ఎ, సిలికా మరియు సల్ఫర్ జుట్టు ఎదుగుదలను ప్రోత్సహించి, రాలడాన్ని అరికడుతుంది.కావలసిన పదార్థాలు:2 టేబుల్ స్పూన్ల తురిమిన అల్లం౧ టేబుల్ స్పూన్ తురిమిన దోసకాయ1 టేబుల్ స్పూన్ కొబ్బరినూనె1 టేబుల్ స్పూన్ తులసి నూనెవాడే విధానం: చిన్న గిన్నె తీసుకుని అందులో పైన చెప్పిన పదార్థాలను అన్నిటిని ఒకదాని తరువాత ఒకటి వేసి స్థిరమైన మిశ్రమాన్ని తయారు చేయండి. ఒక ఐదునిమిషాలు ఆగి, జుట్టును పాయలుగా విడదీస్తూ, మొత్తం అంతటికీ శుభ్రంగా పట్టేలా ఈ మిశ్రమాన్ని రాసుకుని, అయిదు నిమిషాలు పాటు మర్దన చేసుకోండి.ఈ మిశ్రమాన్ని మాడుకు కూడా బాగా పట్టించి మర్దన చేసుకోండి. అరగంట తరువాత జుట్టును చల్లని నీటితో షాంపూను ఉపయోగించి శుభ్రం చేసుకోండి. ఇలా వారానికి రెండుసార్లు చేస్తే ఆశించిన ఫలితాన్ని అందుకోవచ్చు.

## ఉసిరికాయలను తేనెలో నానబెట్టి తింటే వీర్యం బాగా వృద్ధి చెందుతుంది.. ఇంకా చాలా ప్రయోజనాలు

హైదరాబాద్ ,(ఏ.ఎం.ఎన్): తేనెలో ఉసిరికాయలను నానబెట్టి తినడం వల్ల కూడా చాలా ప్రయోజనాలున్నాయి. ఒక జార్ తీసుకుని అందులో సగం వరకు తేనెతో నింపాలి. దాంట్లో బాగా కడిగి నీడలో ఆరబెట్టిన ఉసిరికాయలను వేయాలి. తేనె ఉసిరి, తేనెలో ఉసిరికాయ.ఉసిరి కాయల్లో, తేనెలో ఎలాంటి పోషకాలు ఉంటాయో అందరికీ తెలిసిందే. యాంటీ బాక్టీరియల్, యాంటీ ఫంగల్ వంటి గుణాలతోపాటు శరీర వ్యాధినిరోధక వ్యవస్థను పటిష్టం చేసే ఎన్నో గుణాలు ఈ రెండింటిలోనూ ఉన్నాయి. అయితే వీటిని కలిపి మిశ్రమంగా తీసుకుంటే మనకు కలిగే పలు అనారోగ్య సమస్యలను సులభంగా దూరం చేసుకోవచ్చు.ఒక టేబుల్ స్పూన్ ఉసిరికాయ జ్యూస్‌లో ఒక టీస్పూన్ తేనెను కలిపి ప్రతి రోజూ ఉదయాన్నే పరగడుపున తీసుకోవాలి. ఉసిరి జ్యూస్, తేనె మిశ్రమం వల్ల ఊపిరితిత్తుల్లో ఉండే బాక్టీరియా పోతుంది. జలుబు, దగ్గు, ఫ్లూ జ్వరం త్వరగా తగ్గుతుంది. వ్యాధి నిరోధక శక్తి బాగా పెరుగుతుంది. జీర్ణ సంబంధ సమస్యలు తొలగిపోతాయి.మలబద్ధకం నుంచి ఉపశమనంఅసిడిటీ, గ్యాస్, అజీర్ణం వంటివి తగ్గిపోతాయి. మలబద్ధకం నుంచి ఉపశమనం లభిస్తుంది. సైనస్, ఆస్తమా వంటి శ్వాసకోశ సమస్యల నుంచి ఉపశమనం కలుగుతుంది. దృష్టి సంబంధ సమస్యలు దూరమవుతాయి. జుట్టుకు మేలు జరుగుతుంది. వెంట్రుకలు దృఢంగా పెరుగుతాయి. చర్మం కాంతివంతంగా మారుతుంది. చర్మానికి మృదుత్వం చేకూరుతుంది.తేనెలో ఉసిరికాయలను నానబెట్టి తింటే..ఇక తేనెలో ఉసిరికాయలను నానబెట్టి తినడం వల్ల కూడా చాలా ప్రయోజనాలున్నాయి. ఒక జార్ తీసుకుని అందులో సగం వరకు తేనెతో నింపాలి. దాంట్లో బాగా కడిగి నీడలో ఆరబెట్టిన ఉసిరికాయలను వేయాలి. అనంతరం మూత బిగించి పక్కకు పెట్టాలి. కొద్ది రోజులకు ఉసిరికాయలు పండ్ల జామ్‌లా మారుతాయి. అనంతరం వాటిని తీసి రోజుకొకటి చొప్పున అదే జార్‌లోని తేనెతో కలిపి ఉదయాన్నే పరగడుపున తీసుకోవాలి. ఇలా చేస్తే అద్భుతమైన ప్రయోజనాలు కలుగుతాయి.

లివర్ సమస్యలకుతేనె, ఉసిరికాయ మిశ్రమాన్ని తయారు చేసి తీసుకోవడం వల్ల లివర్ సమస్యలన్నీ దూరమవుతాయి. లివర్ ఆరోగ్యం మెరుగు పడుతుంది. జాండిస్ వంటి వ్యాధులు ఉంటే అవి త్వరగా నయం అవుతాయి. శరీరంలో ఉన్న వ్యర్థ పదార్థాలను బయటికి పంపడంలో లివర్ మరింత చురుగ్గా పనిచేస్తుంది.చర్మంపై వచ్చే ముడతలకువయస్సు మీద పడడం వల్ల చర్మం ముడతలుగా తయారవుతుంటుంది. అయితే పైన చెప్పిన తేనె, ఉసిరి మిశ్రమాన్ని క్రమం తప్పకుండా తీసుకుంటుంటే దాంతో ఆ ముడతలు తగ్గిపోతాయి. దీని వల్ల చర్మం యవ్వనంగా కనిపిస్తుంది. కాంతివంతంగా కూడా మారుతుంది.ఆస్తమాకుఆస్తమా అనేది చాలా మందిని ఇబ్బందులు పెడుతుంది. సరిగ్గా శ్వాస కూడా తీసుకోలేరు. అయితే తేనె, ఉసిరి మిశ్రమాన్ని తీసుకుంటే దాంతో ఆస్తమా నుంచి ఉపశమనం లభిస్తుంది. ఎందుకంటే తేనె, ఉసిరి మిశ్రమంలో ఉండే సహజ సిద్ధమైన పోషకాలు ఆస్తమాను దూరం చేస్తాయి. శ్వాస కోశ సమస్యలు రాకుండా చూస్తాయి.దగ్గు, జలుబు, గొంతు ఇన్‌ఫెక్షన్లకుతేనెలో సహజ సిద్ధమైన యాంటీ బాక్టీరియల్, యాంటీ ఫంగల్, యాంటీ వైరల్ గుణాలు, ఉసిరిలో యాంటీ బయోటిక్ గుణాలు ఉన్నాయి. దీంతో ఈ మిశ్రమం వైరస్‌లు, బాక్టీరియాలపై సమర్థవంతంగా పోరాటం చేస్తుంది. ఈ క్రమంలో చలికాలంలో మనకు కలిగే దగ్గు, జలుబు, గొంతు ఇన్‌ఫెక్షన్ వంటి వ్యాధులు నయమవుతాయి.జీర్ణాశయ సమస్యలకుచాలామందికి జీర్ణశక్తి చాలా తక్కువగా ఉంటుంది. తిన్నది ఓ పట్టాన జీర్ణం కాదు. అయితే తేనె, ఉసిరి మిశ్రమాన్ని



తీసుకుంటే ఆ సమస్య ఉండదు. ఆహారం సరిగ్గా జీర్ణమవుతుంది. అంతేకాదు గ్యాస్, అసిడిటీ వంటి సమస్యలు దూరమవుతాయి. ఆకలి మందగించిన వారు ఈ మిశ్రమాన్ని తీసుకుంటే చాలా మంచిది. దీంతో ఆకలి పెరుగుతుంది. అంతేకాదు, మలబద్ధకం, పైల్స్ వంటి సమస్యల నుంచి కూడా ఉపశమనం లభిస్తుంది.వ్యర్థ పదార్థాలకుతేనె, ఉసిరి మిశ్రమాన్ని క్రమం తప్పకుండా సేవిస్తుంటే శరీరంలో ఉన్న వ్యర్థ పదార్థాలు బయటికి వెళ్లిపోతాయి. రక్తం శుద్ధి అవుతుంది. దీంతో గుండె జబ్బులు కూడా రాకుండా ఉంటాయి.అధిక బరువుకుతేనె, ఉసిరి మిశ్రమం వల్ల శరీరంలో ఉన్న కొవ్వు అంతా కరిగిపోతుంది. దీని వల్ల అధికంగా ఉన్న బరువు తగ్గుతారు. ఇది స్థూలకాయం ఉన్న వారికి ఎంతగానో మేలు చేస్తుంది.

## కంటి ఆరోగ్యాన్ని మెరుగుపరిచే ఆయుర్వేద చిట్కాలు



హైదరాబాద్ ,(ఏ.ఎం.ఎస్): ఈ అదనంగా ప్రపంచాన్ని చూడడానికి కళ్ళు తోడ్పడుతున్నాయి. వేడికి ఎక్కువగా గురవడం వలన ప్రత్యేకించి మండు వేసవి కాలంలో మనం కళ్ళ ఆరోగ్యం గురించి మరింత శ్రద్ధ కనబరచడం అవసరం. ఈ సమయంలో మన కళ్ళకి అత్యంత శ్రద్ధ అవసరం. ఎందుకంటే, ఇవి తరచూ ఇన్ఫెక్షన్స్ కి అలాగే అలర్జీస్ కి గురయ్యే ప్రమాదం ఉంది.వేసవి కాలంలో ఎండలు మండిపోతున్నాయి. పర్యావరణ కాలుష్యం మన ఆరోగ్యాన్ని దెబ్బతీయడంలో తనదైన పాత్ర పోషిస్తోంది. మన కళ్ళను సురక్షితంగా కాపాడుకునేందుకు మనం మార్గాలను అన్వేషించి తీరాలి. వసంత్ ల్యాడ్ రచించిన "ది కంప్లీట్ బుక్ ఆఫ్ ఆయుర్వేదిక్ హోమ్ రెమెడీస్" అనే బుక్ లో సిటీలలో నివసించే వారి కళ్ళు కాలుష్యం వలన స్ట్రెయిన్ అయి ఇరిటేషన్ కి గురవడం జరుగుతోందని వెల్లడింపబడింది. వీటికి తోడు కంప్యూటర్ ముందు గంటల కొద్దీ కూర్చోవడం, టెలివిజన్ ను ఎక్కువ సేపు చూడడం వంటివి కూడా కంటి ఆరోగ్యాన్ని దెబ్బతీస్తున్నాయని వివరించడం జరిగింది.ఆయుర్వేదం ప్రకారం కంటి ఆరోగ్యంపై శ్రద్ధని ఏ విధంగా కనబరచాలి:ముందుగా కంటి ఇరిటేషన్ కు గల కారణం ఏంటో తెలుసుకోవాలని ఆయుర్వేదం సూచిస్తోంది. కంజక్టివా వలన కళ్ళు డ్రై గా మారిపోతున్నాయేమో తెలుసుకోవాలి. వాత దోషం ఎక్కువగా ఉండటం వలన ఈ సమస్య తలెత్తే ప్రమాదం ఉంది. అలాగే, స్ట్రెయిన్డ్ కళ్ళలో ఇరిటేషన్ అనేది ఉదరంలో పిత్త దోషం లేదా హైపర్ ఎసిడిటీ వలన కూడా తలెత్తే ప్రమాదం ఉంది. లివర్ ఆరోగ్యానికి అలాగే కంటి ఆరోగ్యానికి అవినాభావ సంబంధం ఉంది. అందువలన, లివర్ పనితీరు దెబ్బతింటే ఆ కంటి ఆరోగ్యం కూడా దెబ్బతినే ప్రమాదం ఉంది."ది కంప్లీట్ బుక్ ఆఫ్ ఆయుర్వేదిక్ హోమ్ రెమెడీస్" లో వివరించబడిన ప్రకారం కంటి ఆరోగ్యాన్ని సంరక్షించుకునేందుకు పాటించవలసిన ఆయుర్వేదిక్ హోమ్ రెమెడీస్న్ రోజ్ వాటర్ సొల్యూషన్ కంటి ఆరోగ్యాన్ని సంరక్షించే విషయంలో అద్భుతాలు చేయగలదు. ఇందుకు ఐ కప్ లేదా డ్రాపర్ ని వాడాలి. అయితే, రోజ్ వాటర్ మరీ వేడిగా లేదా మరీ చల్లగా ఉండకూడదు. చిన్నపాటి కంటి ఇరిటేషన్ అనేది కూడా ఒకటి లేదా రెండు చుక్కల రోజ్ వాటర్ డ్రాప్స్ ని వాడటం ద్వారా తగ్గుముఖం పడుతుంది. కళ్ళు ప్రశాంతపడతాయిన్న ఒక డ్రాప్ క్యాస్టర్ ఆయిల్ ను రెండు కళ్ళల్లో నిద్రపోయే ముందు వేసుకుంటే కళ్ళు ప్రశాంతపడతాయి. అయితే, ప్రిజర్వేటివ్స్ లేని క్యాస్టర్ ఆయిల్ నే వాడటం ఉత్తమంన్న ధనియాలు లేదా మెంతి గింజలతో తయారైన ఇన్ఫ్యూషన్ ను కోల్డ్ ఐ వాష్ లా వాడితే కళ్ళు చల్లబడతాయిన్న కళ్ళల్లో మంటలుగా ఉన్నప్పుడు కోల్డ్ కంప్రెషన్స్ అనేవి గొప్పగా ఉపయోగపడతాయి. తాజా పెరుగును లేదా ఆవుపాల మీగడను వాడటం వలన కూడా కళ్ళలో బర్నింగ్ సెన్సేషన్ ను తగ్గించుకోవచ్చున్న మీ కంటిచూపును మెరుగ్గా ఉంచుకునేందుకు నిరోగ్ స్ట్రీట్ కి చెందిన నిపుణుల సూచనల మేరకు ఈ కింది వాటిని తీసుకోవడం ఉపయోగకరంగా ఉంటుంది:మీ కంటిచూపును మెరుగ్గా ఉంచుకునేందుకు నిరోగ్ స్ట్రీట్ కి చెందిన నిపుణుల సూచనల్న త్రిఫలా చూర్ణం:ఇందులో విటమిన్ సి పుష్కలంగా లభిస్తుంది. అందువలన కాటరాక్ట్ వృద్ధి చెందడాన్ని ఇది అరికడుతుంది. మీ కంటిచూపును మెరుగ్గా ఉంచుకునేందుకు నిరోగ్ స్ట్రీట్ కి చెందిన నిపుణుల సూచనల్న ఉసిరి – ఇందులో విటమిన్ సి పుష్కలంగా లభిస్తుంది. ఇది ముఖ్యమైన యాంటీ ఆక్సిడెంట్. ఇది ఇమ్యూనిటీని పెంపొందించి ఐ సైట్ ను మెరుగుపరుస్తుంది్న స్పినాచ్ –ఈ ఆకుపచ్చని ఆకుకూర శరీరంలోని యాంటీఆక్సిడెంట్స్ ను తిరిగి నింపుతుంది. అలాగే విటమిన్ సి మరియు ఏ ను శరీరానికి అందిస్తుంది. ఐరన్ మరియు కేల్షియంను ఈ ఆకుకూర నుంచి గ్రహించవచ్చు. ్న పాలు –పాలలో రైబోఫ్లేవిన్ సమృద్ధిగా లభిస్తుంది. అందువలన క్యాటరాక్ట్ వృద్ధిని అరికట్టే సామర్థ్యం పాలలో కలదు. విటమిన్ ఏ తో ఫోర్టిఫై అయిన మిల్క్ అనేది కంటి ఆరోగ్యాన్ని మెరుగుపరిచేందుకు తోడ్పడే సాధనం.్న కేరట్స్ –విటమిన్ ఏ గా కన్వర్ట్ అయ్యే బీటా కెరోటిన్ లు ఇందులో లభిస్తాయి. అందువలన, వీటిని తీసుకోవడం ద్వారా కంటి ఆరోగ్యాన్ని సంరక్షించుకోవచ్చున్న బాదాం –బాదాంలో విటమిన్ ఈ సమృద్ధిగా లభిస్తుంది. ఇది ఆరోగ్యాన్ని సంరక్షిస్తుంది. హెల్దీ టిష్యూలను టార్గెట్ చేసే అస్థిర అణువుల దాడి నుంచి శరీరాన్ని రక్షిస్తుంది.

## వాము నీళ్లతో 15 రోజుల్లోనే బరువు తగ్గొచ్చు



హైదరాబాద్ ,(ఏ.ఎం.ఎస్): వంటల్లో ఎక్కువగా ఉపయోగించే వాముతో కేవలం 15 రోజుల్లోనే 5 కిలోల వరకు బరువు తగ్గవచ్చు. ఒక టేబుల్ స్పూన్ మోతాదులో వాము గింజలను తీసుకుని రాత్రంతా నీటిలో నానబెట్టాలి. ఉదయాన్నే ఆ నీటితో సహా గింజలను అలాగే ఉంచి మరిగించాలి. అనంతరం గింజలను వడకట్టగా వచ్చే నీటిని తాగాలి. ఈ నీటిని ఉదయాన్నే పరగడుపున తాగాలి. ఆ తరువాత గంట వరకు ఏమీ తినకూడదు. ఇలా రోజూ చేస్తే కచ్చితంగా బరువు తగ్గుతారు. అయితే ఈ నీటిని రోజుకు 3 పూటలా భోజనానికి గంట ముందు తీసుకుంటే దాంతో ఇంకా ఎక్కువ ఫలితం ఉంటుంది.

## రెండు నిమిషాల పరుగుతో ఎముకలు దృఢం



హైదరాబాద్ ,(ఏ.ఎం.ఎస్): వయస్సు మీద పడుతున్నకొద్దీ స్త్రీలలో ఎముకల ఆరోగ్యం దెబ్బతింటుందన్న సంగతి తెలిసిందే! ఎముకలు పూర్వ ఆరోగ్యం సంతరించుకోవడానికి ప్రతి రోజూ రెండు నిమిషాలు పరుగు తీయడం లేదా జిమ్‌లో బరువులెత్తడం చేస్తే మంచి ఫలితం పొందవచ్చంటున్నారు నిపుణులు. సుమారు 2500 మంది స్త్రీల మీద వీరు సుదీర్ఘ అధ్యయనం నిర్వహించారు. వీరిలో కొందరి చేత ప్రతి రోజూ రెండు నిమిషాల పాటు పరుగు, జిమ్‌లో బరువులెత్తించడం చేశారు. మిగతావారిని మామూలుగా నడవమన్నారు. కొన్ని రోజుల తరువాత వీరి ఆరోగ్యాన్ని పరిశీలించగా పరుగుతీసిన స్త్రీలలో ఎముకల ఆరోగ్యం మునుపటికన్నా మెరుగు పడటం గుర్తించారు.

## హైబీపీ రాకుండా ఉండాలంటే ఇవి పాటించండి

హైదరాబాద్ ,(ఏ.ఎం.ఎస్): హైబీపీతో గుండె జబ్బులు వస్తాయి. హార్ట్ ఎటాక్‌లు సంభవిస్తాయి. ఒక్కోసారి ఇవి ప్రాణాల మీదకు తెస్తాయి. కనుక ఎవరైనా హైబీపీ ఉంటే తగు జాగ్రత్తలు తీసుకోవాల్సిందే. ప్యాక్ చేయబడిన చిక్కుళ్లు, టిన్నుల్లో అమ్మే ట్యూనా ఫిష్, నిల్వ ఉండే ఉప్పు తదితర ఆహారాలను తినరాదు. కొవ్వు పదార్థాలను కాకుండా పండ్లు, ఆకుకూరలు, కూరగాయలను తీసుకోవాలి. రోజూ మద్యం సేవించే అలవాటును మానుకుంటే మంచిది. కాఫీని ఎక్కువగా తాగుతున్నట్లయితే వీలైనంత మేర తగ్గించడం మంచిది.

# శ్రమజీవుల కోసం నిరంతరం పోరాడే సిపిఎం అభ్యర్థి జహంగీర్ ను గెలిపించండి

## – సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరి మల్లేశం



యాదాద్రి భువనగిరి / మే 05 వుదయం ప్రతినిధి : మోత్కూర్ మండల కేంద్రంలో సిపిఎం పార్టీ మోత్కూర్, టౌన్, ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కల్లూరి మల్లేశం మాట్లాడుతూ బిజెపి పాలనలో దేశం క్లిష్ట పరిస్థితులలో ఉన్నదని అన్నారు. ప్రజా సమస్యలను విస్మరించిన బిజెపి, కులం పేరుతో, మతం పేరుతో, ప్రజల మధ్య వైశామ్యాలు పెంచి మూడోసారి అధికారంలోకి రావాలని ప్రయత్నిస్తుందని విమర్శించారు దేశంలో నిరుద్యోగం పేదరికం ఆకలి చావులు అన్నదాతల ఆత్మహత్యలు పెరిగిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. బిజెపి ప్రజావ్యతిరేక బూర్జువ భూస్వామ్య పార్టీలను ఓడించి, నిరంతరం ప్రజల కోసం పోరాడే సిపిఎం అభ్యర్థి జహంగీర్ గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బొల్లు యాదగిరి, మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు,రాచకొండ రాములమ్మ,అడ్డగుడూరు మండల కార్యదర్శి బుర్రు అనిల్ కూమార్, మండల కమిటీ సభ్యులు పానుగుల రమేష్, దడిపల్లి ప్రభాకర్,మామిడి కృష్ణ, చింతల కృష్ణారెడ్డి, మాంద్ర చంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదకరంగా మారిన కేబుల్స్ పట్టించుకోని అధికారులు




యాదాద్రి భువనగిరి / మే 5 వుదయం ప్రతినిధి : మోత్కూరు పట్టణంలో రోడ్లపై, ఎక్కడ చూసినా కేబుల్స్, కేబుల్స్. రోడ్లపై కేబుల్స్ తో పాదచారులకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వాహనదారులు తరచూ ప్రమాదాలకు గురవుతున్నారు. కేబుల్ ఆపరేటర్లు గత కొద్ది రోజులుగా ఎలాంటి అనుమతులు తీసుకోకుండా కొత్తగా ఏర్పాటు చేసిన విద్యుత్ స్తంభాలకు కేబుల్స్ అమరుస్తున్నారు. కేబుల్స్ అమరుస్తున్న సమయంలో పాత కేబుల్స్ రోడ్లపై పడేస్తూ, ప్రమాదాలు జరిగేందుకు కారణమవుతున్నారు. విద్యుత్ స్తంభాలపై విద్యుత్ వైర్ కేవలం 4 వరుసలతో మాత్రమే ఉంటే, కేబుల్ వైర్లు పదుల సంఖ్యలోవేలాడుతూ కనిపిస్తున్నాయి. ఆపరేటర్లు వేలాడుతున్న వాటిని, పాత వైర్లను నిర్లక్ష్యంగా వదిలేయడంతో అవి పట్టణంలోనీ ప్రజలకు ప్రమాదకరంగా మారుతున్నాయి. వేలాడుతున్న వైర్లతో పట్టణ ప్రజలు తరచూ తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మోత్కూరు మున్సిపాలిటీ పరిధిలో గత కొద్దిరోజులుగా రహదారి విస్తరణ పనులు కొనసాగుతున్నాయి. అందులో భాగంగా రోడ్డుకు ఇరువైపులా ఉన్న పాత విద్యుత్ స్తంభాలను అధికారులు తొలగించి, కొత్త స్తంభాలను ఏర్పాటు చేశారు. అప్పటికే పాత స్తంభాలపై పదుల సంఖ్యలో వైర్లు ఉండడంతో అధికారులకు ఇబ్బందులు తప్పలేదు. ఎట్టకేలకు ఆపరేటర్లు తమకు సంబంధించిన వైర్లను తొలగిస్తున్నారు. పాత స్తంభాలపై ఉన్న వైర్లను తొలగించి, కొత్తగా ఏర్పాటు చేసిన స్తంభాలపై అమరుస్తున్నారు. ఈ క్రమంలో పాత తీగలను రోడ్లపైనే నిర్లక్ష్యంగా వదిలేశారు. రోడ్ల పైన వదిలేసిన వైర్లు, రోడ్డుపై వెళ్తున్న పాదచారులకు ఇబ్బంది కరంగా మారాయి. వీటితో వాహనదారులు తరచూ ప్రమాద బారిన పడుతున్నారు. అయినా మున్సిపాలిటీ అధికారులు పట్టించుకోకపోవడంలేదు. రోజులు గడుస్తున్న కొద్దీ సమస్య తీవ్రమౌతుంది. కానీ ఆపరేటర్లు, అధికారులు వాటిని తొలగించడం లేదు. స్తంభాలపై నుండి వేలాడుతున్న తీగలతో, గతంలో కూడా ప్రమాదాలు జరిగాయి. లూజు వైర్లతో గాలి దుమారానికి విద్యుత్ తీగలు తగిలినప్పుడు మెరుపులు వచ్చి, అవి కేబుళ్ల మీద పడి మంటలు వచ్చాయి. ఇలాంటి సంఘటనలు తరచూ జరుగుతుండడంతో పట్టణ ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారు. విద్యుత్ స్తంభాలపై కేబుల్స్ ఏర్పాటు విషయంలో మున్సిపల్, విద్యుత్ శాఖ అధికారులు ఎలాంటి అభ్యంతరాలు చెప్పకపోవడంతో ఇష్టారాజ్యంగా విద్యుత్ స్తంభాలపై కేబుళ్లు ఏర్పాటవుతున్నాయి. విద్యుత్ శాఖకు చెందిన స్తంభాలపై కేబుళ్లు ఏర్పాటు చేసేందుకు. ఆపరేటర్లు ఆ శాఖ నుంచి, అనుమతి కూడా తీసుకోవడం లేదు. అదేవిధంగా మున్సిపల్ అధికారులు సైతం ఈ విషయాన్ని పట్టించుకోకపోవడం లేదు. కేబుళ్లు ఏర్పాటు విషయంలో అటు విద్యుత్, మున్సిపల్ అధికారులు దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉంది

# సుందరయ్య కాలనీ కి చెందిన 20 మంది వివిధ పార్టీల నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిక



యాదాద్రి భువనగిరి/ మే 5 వుదయం ప్రతినిధి:-మోత్కూరు మున్సిపాలిటీ లో సుందరయ్య కాలనీ కి చెందిన దాదాపు 20 మంది వివిధ పార్టీల నుండి కాంగ్రెస్ పార్టీ లో చేరడం జరిగింది గుర్రం లక్మినరసింహ రెడ్డి మరియు పట్టణ అధ్యక్షులు గుండగోని రామచంద్రు గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ లో చేరారు ఈ సందర్భంగా లక్ష్మీ నర్సింహారెడ్డి మాట్లాడుతూ. సుందరయ్య కాలనీ అభివృద్ధికి %మీూా% సామెల్ సహకారంతో కృషి చేస్తామని ఎంపీగా చామల కిరణ్ కుమార్ రెడ్డి విజయానికి ప్రతిఒక్కరూ కృషి చేయాలని కోరారు సుందరయ్య కాలనీ కి చెందిన బొమ్మగాని స్వరూప, తీగల సావిత్రి, రేగోటి లక్మి నారాయణ, గుండు లక్మీ,గుడిపూడి కల్యాణి, గుడిపుడి నారాయణమ్మ,బర్మా యాదమ్మ,%ాణ% తాయారమ్మ, సుద్దాల మల్లమ్మ, పెరమాల్ల లింగమ్మ,గొడుగు బాలామని,సుద్దాల నాగయ్య, గూడెపు మహేష్, రేగోటి నాగమణి ఈకార్యక్రమంలో ఆవిషెట్టి అవిలిమళ్ళు,పురుగుల వెంకన్న, పన్నాల శ్రీనివాస్ రెడ్డి, అవిషెట్టి రామచంద్రు,బుర్ర యాదయ్య, ఆవిషెట్టి రాజు, ఉయ్యాల అంజయ్య, కూరెళ్ళ ఉప్పలయ్య, మోత్కూరు సురేష్,నిమ్మల శ్రీను, భీసు రాహుల్,నర్సింహా,నజీర్ తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ లోకి భారీగా చేరికలు

## – సింగరేణి ప్రజాప్రతినిధులు ఉప్పెన లాగా కమలం వైపు పయనం
## –భాజపా విజయం ఖాయం:
## –ఖమ్మం పార్లమెంట్ బిజెపి అభ్యర్థి తాండ్ర వినోద్ రావు



ఖమ్మం మే 05 (వుదయం ప్రతినిధి)::ప్రతిష్ఠాత్మక పార్లమెంటు ఎన్నికలు దగ్గరపడుతున్నకొద్దీ భారతీయ జనతా పార్టీలో చేరికలు రోజురోజుకూ పెరుగుతున్నాయి. ఆదివారం ఒక్కరోజే కారేపల్లి మండలంలోని ఐదు మంది ఎంపీటీసీలు, 20 మంది తాజా మాజీ సర్పంచులు, 50 మంది వార్డ్ మెంబర్స్, రఘునాథపాలెం మండలంలోని పలువురు గిరిజన ప్రజా ప్రతినిధులు వివిధ పార్టీ ల నుంచి బీజేపీ లో చేరారు. ప్రధాన మంత్రి మోడీ చరిష్మా, ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థిగా జయకేతనం ఎగరవేస్తున్న తాండ్ర వినోద్ రావుల విజన్ లకు ఆకర్షితులై వారంతా పార్టీలో చేరారు. ఖమ్మంలో జరగబోతున్న పెను మార్పులో తామంతా భాగస్వాములం కావాలని బీజేపీలో చేరినట్లు వారు చెప్పారు. ఈ సందర్భంగా ఆదివారం ఖమ్మంలో జరిగిన మీడియా సమావేశంలో తాండ్ర వినోద్ రావు మాట్లాడుతూ ఖమ్మం కాంగ్రెస్ నేతల గుండెల్లో గుబులు మొదలయ్యింది, ఎన్నికల ప్రచారంలో నైనా ప్రజలను కలుసుకోకుండా ఏసీ గదుల్లో కూర్చుంటున్న ఆ పార్టీ నేతల నిజ స్వరూపాన్ని ప్రజలు అర్థంచేసుకోవాలని అన్నారు. బంజారా సోదర, సోదరీమణులు పెద్ద సంఖ్యలో బీజేపీ లో చేరడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ వారిని పార్టీలోకి ఆహ్వానించారు. గిరిజన నాయకులు కృష్ణ రాథోడ్, జాటోత్ మోహన్, రవి రాథోడ్ నాయకత్వంలో ఈ చేరికల కార్యక్రమం జరిగింది. మోడీ దేశాన్ని అభివృద్ధి పథంలో పరుగులెత్తిస్తున్న తీరుకు ముగ్ధుడినై సేవారంగం నుంచి ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చానని, ఖమ్మం ఎంపీ గా ఒక్క అవకాశం కల్పిస్తే కేంద్రం నుంచి అన్ని పథకాలు, ఎన్నో నిధులు రప్పించి అభివృద్ధి సాధిస్తానని వినోద్ రావు చెప్పారు. తక్కువ సమయంలోనే ప్రజల నుంచి తనకు లభించిన స్పందన అపూర్వమని, ఇందుకు సహకరించిన మీడియాకు కృతజ్ఞతలు తెలిపారు.మన ఖమ్మం ను ఎలా అభివృద్ధి చేసుకోవాలో బైట నుంచి వచ్చిన వ్యక్తి చెప్పాల్సిన అవసరం లేదని కాంగ్రెస్ అభ్యర్థి రామసహాయం రఘురామి రెడ్డి ని పరోక్షంగా అన్నారు. కాంగ్రెస్ నేతలు గెలిస్తే వారి పర్సనల్ గా డెవలప్ అవుతారని, వారి బిజినెస్ మీద ఫోకస్ చేసి ప్రజలను అశ్రద్ధ చేస్తారని వినోద్ రావు అన్నారు. కాంగ్రెస్ 30, 40 సీట్లు కూడా దాటవని, కేంద్రంలో బిజెపి ప్రభుత్వం 400 సీట్లతో ఏర్పాటు చేస్తుందన్నారు. గ్రామాల, పట్టణ స్వావలంబన కోసం తనకు తెలిసిన ప్రముఖ ఎన్నారై లు, పారిశ్రామిక వేత్తలతో మాట్లాడి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిస్తానన్నారు.మాజీ మంత్రి, పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు విజయ రామారావు మాట్లాడుతూ.. బంజారా సోదరులు పార్టీలోకి రావడం అభినందనీయమన్నారు. అయోధ్య రామ జన్మభూమి లో భవ్యమైన రామ మందిర నిర్మాణంతో 500 ఏళ్ల హిందువుల కల సహకారం చేయడం జరిగిందన్నారు ఈన్నేళ్లు మీరేం చేశారని ఆయన ప్రశ్నించారు. తెలంగాణలో గెలిచే సీట్ల లో ఖమ్మం మొదటి వరసలో ఉంటదన్నారు. కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండపల్లి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ.. జిల్లా బీజేపీ చరిత్రలో ఈరోజు ఒక సువర్ణ అధ్యాయం.. గిరిజన ప్రజా ప్రతినిధులు బీజేపీ లో రావడమన్నారు. అమలు కానీ హామీలతో కాంగ్రెస్ నాయకులు గ్రామాల్లో తిరిగే పరిస్థితి లేదని విమర్శించారు. గ్రామాల్లో ఎక్కడికి వెళ్లినా మోడీ గారి కోసం ఓటు వేస్తామని చెబుతున్నారని తెలిపారు పార్టీ జిల్లా అధ్యక్షుడు గల్లా సత్యనారాయణ మాట్లాడుతూ 100 కు 100 శాతం ఖమ్మం పార్లమెంట్ లో బిజెపి అభ్యర్థి తాండ్ర వినోద్ రావు గెలుస్తారని చెప్పారు. ఆయన ఎన్నికల ప్రచారంలోగ్రామస్తుల ఆదరణ బాగుందన్నారు. బిజెపి మెజార్టీ హిందువుల పక్షమని అదే విధంగా మైనార్టీల పట్ల ప్రేమతో ఉంటామన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓటర్లు బీజేపీ కి వేయాలని కోరారు.రాష్ట్ర గిరిజన మోర్చా కోశాధికారి కృష్ణ రాథోడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ లో గిరిజన సమాజ ఓటు రాజకీయాలకు కాలం చెల్లిందన్నారు. ప్రధాన మంత్రి మోడీ ఇచ్చేది హామీలు కాదనీ, అవి నమ్మదగ్గ గ్యారంటీలన్నారు. దరావత్ సౌద్యానాయక్ (ఎంపీటీసీల సంఘం మండల అధ్యక్షుడు), వరలోత్ సుఖ్యా నాయక్ (అప్పాయి గూడెం మాజీ ఎంపీటీసీ), భూక్యా రంగారావు (సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు), మాలోత్ అంజి (సర్పంచ్, ననునగో తండా), అజ్మీరా అరుణ (అప్పాయిగూడెం సర్పంచ్), వాంకుడోత్ కృష్ణ (వెంకటాయపాలెం తండా), ధరం సోహ మౌనిక, భానోత్ శంకర్ పాటి మీద గుంపు, ధరావత్ రాజు, కెలోత్ భారతి, గూగులోత్ కృష్ణ, తేజావత్ రమేష్ వర్ల మహేశ్వరరావు, దార్లోతి చందర్ ఎంపీటీసీ తిమ్మరావు పేట, ఈసం అరుణ ఎట్టి తులసి, భూక్యా జగ్గయ్య, దారావత్ నక్రం, తేజావాత్ లాల్ సింగ్, గుగులోథ్ శాంతి, భానోత్ సురేష్, అజ్మీరా వీరన్న బీ ఆర్ ఎస్ మాజీ మండల ప్రధాన కార్యదర్శి, బానోత్ వెంకటయ్య నాయక్ బి ఎస్ పి ఎమ్మెల్యేగా పోటీలో ఉన్నటువంటి వైరా, భాణోత్ బాలు నాయక్ జిల్లా వేదిక ఇంచార్జి, చాగంటి కోటేశ్వరరావు మాజీ సొసైటీ వైస్ చైర్మన్, భానోత్ మదన్ బి ఆర్ ఎస్, భానోథ్ భావ్ సింగ్ మాజీ వార్డ్ మెంబర్, వాంకోడోత్ శివ మాజీ విద్యా కమిటీ చైర్మన్, భానొథ్ కృష్ణ మాజీ విద్యా కమిటీ వైస్ చైర్మన్ భానోత రమేష్ మాజీ కో-ఆప్షన్ మెంబర్, మాలోత్ బాలు బి ఆర్ ఎస్ తదితరులు బీజేపీ లో చేరిన వారిలో ఉన్నారు.

# పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ను జాగ్రత్తగా నిర్వహించాలి

## – నారాయణపేట జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష



నారాయణపేట జిల్లా మే05(వుదయం ప్రతినిధి)పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ను జాగ్రత్తగా నిర్వహించాలని నారాయణపేట జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ప్రెసైడింగ్, అసిస్టెంట్ ప్రెసైడింగ్ అధికారులను ఆదేశించారు. ఆదివారం నారాయణపేట జిల్లా కేంద్రంలోని ఎర్రగుట్ట వద్ద గల సాంఘిక సంక్షేమ ప్రభుత్వ గురుకుల పాఠశాలలో ఏర్పాటు చేసిన ఓటర్ ఫెసిలిటేషన్ కేంద్రంలోని పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ రిజిస్ట్రేషన్, ఓటర్స్ రిజిస్ట్రేషన్ రిజిస్టర్లను,ఓటింగ్ సరళిని అదనపు కలెక్టర్ మయాంకుమిత్తల్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పోస్టల్ బ్యాలెట్ వేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 8 వరకు నిర్వహించు పోస్టల్ బ్యాలెట్ ఓటు హక్కును ఉద్యోగులందరూ వినియోగించుకోవాలని సూచించారు. సెంటర్ లోపలికి సెల్ ఫోన్ల ను అనుమతించరాదని అక్కడి అధికారులను

# ఉద్యమకారుడు సుధీర్ కుమార్ ను గెలిపిద్దాం

## –మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు




పెద్దవంగర, మే 5 (వుదయం ప్రతినిధి):కాంగ్రెస్, బీజేపీ మోసాలను ప్రజల్లోకి తీసుకెళ్లి వివరించాలని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. ఆదివారం మండలంలోని పలు గ్రామాల్లో నిర్వహించిన లోక్ సభ ఎన్నికల ప్రచారంలో ఆయన మాజీ స్పీకర్ సిరికొండ మధుసూదనా చారి, వరంగల్, ఖమ్మం, నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి రాకేష్ రెడ్డి తో కలిసి పాల్గొన్నారు. ఇంటింటికి తిరుగుతూ వరంగల్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి, ఉద్యమకారుడు డాక్టర్ సుధీర్ కుమార్ ను గెలిపించాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా దయాకర్ రావు మాట్లాడుతూ.. కాంగ్రెస్ కల్లబొల్లి మాటలు నమ్మి ప్రజలు మోసపోయారన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయడంలో కాంగ్రెస్ పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. హామీలు అమలు కావాలంటే ప్రజలు బీఆర్ఎస్ ను గెలిపించాలన్నారు. ఉద్యమకారుడైన డాక్టర్ సుధీర్ కుమార్ ను భారీ మెజార్టీతో గెలిపిస్తే వరంగల్ పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి చూపిస్తామన్నారు. బీఆర్ఎస్ కు భారీ గెలుపే లక్ష్యంగా పార్టీ శ్రేణులు సమన్వయంతో పని చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య, పాలకుర్తి దేవస్థానం మాజీ చైర్మన్ వెనుకదాసుల రామచంద్రయ్య శర్మ, మండల ప్రధాన కార్యదర్శి శ్రీరామ్ సంజయ్ కుమార్, సీనియర్ నాయకులు శ్రీరామ్ సుధీర్, పాలకుర్తి యాదగిరి రావు, దుంపల సమ్మయ్య, జ్ఞానేశ్వర చారి, వేముల రఘు, వేణుగోపాల్ రావు, ఎండీ షర్ఫుద్దీన్, అనపురం రవి, రెడ్యబోయిన గంగాధర్ యాదవ్, కృష్ణమూర్తి, వెంకట్ రెడ్డి, చిలుక బిక్షపతి, సుంకరి ఏనయ్య తదితరులు పాల్గొన్నారు.

# బలరాం నాయక్ గెలుపు కోసం ఏజెన్సీలో కాంగ్రెస్ పార్టీ విస్తృత ప్రచారం.



బయ్యారం(వుదయం ప్రతినిధి)మే 5.బయ్యారం మండలంలోని ఏజెన్సీ గ్రామాల్లో మహబూబాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పోరిక బలరామ్ నాయక్ గెలుపును కాంక్షిస్తూ బయ్యారం మండలంలోని జగత్రావ్ పేట, బీరోని మడవ, రెడ్యాతండా, అల్లిగూడెం, కోయగూడెం, బోటితండా, పందిపంపుల, గ్రామాల్లో విస్తృత ప్రచారం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో బయ్యారం సొసైటీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు కంబాల ముసలయ్య, జిల్లా కార్యదర్శి వీరారెడ్డి, జెగత్రావ్ పేట మాజీ సర్పంచ్ కారం బాస్కర్,అల్లిగూడెం సర్పంచ్ ప్రసాద్,భూక్యా రవి నాయక్, ప్రభాకర్, గంగావత్ రవి నాయక్, పృథ్వి,తదితరులు పాల్గొన్నారు.

# ఈదురు గాలులతో వర్ష బీభత్సం

## – గుండాలలో రామచంద్ర సముద్రంలోకి కొట్టుకుపోయిన ఆరబోసిన ధాన్యం
## – గుండాలలో విరిగిన విద్యుత్ స్తంభాలు విరిగిన చెట్లు
## – వర్షానికి తడిసిన ధాన్యం



యాదాద్రి భువనగిరి / గుండాల మే 05 వుదయం ప్రతినిధి : గుండాల మండలంలో వివిధ గ్రామాలలో ఆదివారం కురిసిన అకాల వర్షానికి ధాన్యం తడిసి ముద్దాయింది కొనుగోలు కేంద్రాలలో కుప్పలు పోసిన ధాన్యము తడిసిపోగా ఆరబెట్టిన ధాన్యము పూర్తిగా తడిసిపోయింది గుండాలలో బండ మీద పోసిన వరి ధాన్యం భారీ వర్షానికి పక్కనే ఉన్న రామ సముద్రంలోకి కొట్టుకు పోయింది మండలంలోని అన్ని గ్రామాలలో ఉన్న ధాన్యము అధికారుల నిర్లక్ష్యంతో సకాలంలో ఖరీదు చేయకపోవడంతో రైతులు సర్వం నష్టపోయారు ఆదివారం కురిసిన వర్షానికి గాలి దుమారానికి ధాన్యము తడిసి ముద్దై రామసముద్రంలోకి కలిసిపోయింది అక్కడక్కడ పిడుగుపాటుతో గేదలు పశువులు మేకలు మృతి చెందడంతో ఈదురు గాలులతో అక్కడక్కడ చెట్లు విరిగిపోగా విద్యుత్ స్తంభాలు విరిగిపోయి విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగింది సంబంధిత అధికారులు పర్యవేక్షించి మండలంలో అవసరమైన ఏర్పాట్లు చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# బీజేపీ పార్టీ బహిరంగ సభను విజయవంతం చేయాలి.

## –బిజెపి మండల అధ్యక్షుడు రాజు.



ఖానాపురం మే 5 వుదయం ప్రతినిధి.నేడు సోమవారం నర్సంపేట నియోజకవర్గంలో నిర్వహించే భారతీయ జనతా పార్టీ బహిరంగ సభను విజయవంతం చేయాలని భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు ఆబోతు రాజుయాదవ్ మండల ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షుడు మాట్లాడుతూ మహబూబాబాద్ పార్లమెంటు అభ్యర్థి ప్రొఫెసర్ మాజీ ఎంపీ అజ్మీర సీతారాంనాయక్ గెలుపే లక్ష్యంగా నర్సంపేటలో నిర్వహించే భారతీయ జనతా పార్టీ బహిరంగ సభకు మండలంలోని 20 గ్రామ పంచాయతీల పరిధిలోని తండాల్లోని ప్రజలు అత్యధికంగా తరలివచ్చి బహిరంగ సభను విజయవంతం చేయాలని ఆయన కోరారు.

Printed, Published & Owned by **SIRIKONDA MARIA,** Printed at Sai Sree Offset Printers, # 7-17-166, 3rd line, Srinagar, Guntur - 522002 and Published from : H. No. 25-17-343/18, 60 Feet Road, Srinivasa Thota, Guntur - 522004, Andhra Pradesh. Editor : **SIRIKONDA MARIA, RNI No. APTEL/2014/57702.** E-mail : voodayam2007@gmail.com Cell : 9247698676.